Volume-5 Issue-12

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

FREE COPY

www.telugupatrika.net

DECEMBER 2021

అమెరికాలో ప్రచురితమవుతున్న తొలి తెలుగు సంపూర్ణ, సచిత్ర, సంప్రదాయ, సాంస్కృతిక మాసపత్రిక

## దారిచూపే క్రాంతదర్శి

మాసం.. విశేషంలో..

## త్రిమూర్తి స్వరూపం.. శ్రీదత్తావతారం

లోపలి పేజీల్లో..



## చేసేది మనం.. చేయించేది పరమాత్మ

ఆధ్యాత్మిక వికాసంలో...

## ఆత్మహత్య మహా పాపం

ఆధ్యాత్మిక 'కథ'లో

ఇది మన పత్రిక ఆదరించండి! ఆశీర్వదించండి!! అభిప్రాయాలు తెలపండి!!!

SLR MORTGAGE

Real Taste of Homeland

K.B. ZAVEREE
22K GOLD, DIAMOND AND GEMSTONE JEWELRY

Biryani's Place in sandy springs

DESI BROTHERS FARMERS MARKET

International Groceries ▸ Garden Fresh Vegetables ▸ Pooja Samagri Frozen Foods from all Leading brands ▸ Unmatched Selection and Service

Suvidha INTERNATIONAL MARKET
The convenience you can trust!

3495 Peachtree PKWY, Suite 105
Suwanee, GA - 30024, Ph: 770-292-1992

2821 Chastain Meadow PKWY,
Marietta, GA 30066. Ph: 770-419-7112

10008 University City Blvd,
Charlotte, NC 28213, Ph: 704-837-1570

3735 Davis Drive, Ste 101, Morrisville,
NC 27560, Ph: 919-650-1436

670 N Main Street, Suite 113,
Alpharetta, GA 30009, Ph: 770-999-9585

www.telugupatrika.net






www.telugupatrika.net

# తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

www.telugupatrika.net

## Beloved Readers,

We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!

"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.

From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.

Below is the schedule

| Bridge Magazine | Telugu Patrika |
| --- | --- |
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA




www.telugupatrika.net




www.telugupatrika.net

## WE CLOSE ON MOST HOME LOANS IN 30 DAYS OR LESS.

- Get into your dream home faster
- Reduce unnecessary stress and anxiety
- Peace of mind knowing your low rate won't change

**GIVE US A CALL TODAY.**



Gautam Kota
(w) 770-702-0291
(c) 214-725-1619
info@surefundmortgage.com
www.surefundmortgage.com
NMLS: 293014

EQUAL HOUSING LENDER

SURE FUND MORTGAGE INC, 35653, 768442, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 49034, 293014, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033, 768442 , RESIDENTIAL MORTGAGE LOAN COMPANY, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 293014, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033.THE PRINCIPAL, INTEREST AND MI PAYMENT ON A $200,000 30-YEAR FIXED-RATE LOAN AT 2.75% AND 97% LOAN-TO-VALUE (LTV) IS $889.81. THE ANNUAL PERCENTAGE RATE (APR) IS 3.230% WITH ESTIMATED FINANCE CHARGES OF $5,600. . THE PRINCIPAL AND INTEREST PAYMENTS, WHICH WILL CONTINUE FOR 360 MONTHS UNTIL PAID IN FULL, DO NOT INCLUDE TAXES AND HOME INSURANCE PREMIUMS, WHICH WILL RESULT IN A HIGHER ACTUAL MONTHLY PAYMENT. RATES CURRENT AS OF 8/16/2021. SUBJECT TO BORROWER APPROVAL.

# RAMANA
—COACHING CENTER—
YOUR SUCCESS IS OUR PASSION




## PSAT
**7th AND 8th GRADE**

## SAT/ACT PREP
**9th TO 12th GRADE**

## STAY AHEAD & YOUNG WIZARD
**5th TO 12th GRADE**

VIRTUAL CLASSES

QUALITY EDUCATION

GUARANTEED SCORE IMPROVEMENT
CONDITIONS APPLY*

## CLAIM YOUR

- FREE TRIAL CLASS
- FREE INFO. SESSION
- NO REGISTRATION FEES
- QUALIFIED & EXPERIENCED TEACHERS
- $12.50/HR ONLY (*SAT CLASS)
- $100 OFF ON UPFRONT PAYMENT

**DON'T JUST TAKE OUR WORD FOR IT...**

*Our Student*



**Mohsin M.**
Score increased by 540 points

*Our Student*



**Akshata T.**
Scored 1590 on her SATs

*Our Student*



**Veer P.**
Score increased by 500 points

*CEO & PRESIDENT*
**Mr. Ramana Atmakuru**

"We hire **experienced** and **qualified** instructors who adopt a **personalized approach** and lead our students to **success**!"

cumming.ga@ramanacoachingcenter.com (470)560-3336

www.telugupatrika.net

"మార్గదర్శకుడు ఉంటే మన ప్రయాణం సులువవుతుంది. తిన్నగా గమ్యస్థానానికి చేరుస్తాడు. మార్గమధ్యంలోని ఆపదలు, ముప్పు నుంచి తప్పిస్తాడు. మార్గదర్శకుడే లేకుంటే దారి తప్పి పడిపోయే ప్రమాదం ఉంది"

- శ్రీ షిర్డీ సాయిబాబా



## డిసెంబర్ 2021–ముఖ్య తేదీలు

| | |
|---|---|
| డిసెంబర్ 1 | యోగీశ్వర ద్వాదశి<br>గోవత్స ద్వాదశి<br>వరల్డ్ ఎయిడ్స్ డే |
| డిసెంబర్ 2 | గోత్రిరాత్రి వ్రతం<br>ప్రదోష వ్రతం |
| డిసెంబర్ 3 | చిత్రా చతుర్దశి<br>దివ్యాంగుల దినోత్సవం |
| డిసెంబర్ 4 | గీతా జయంతి (?)<br>అమావాస్య<br>భారతీయ నౌకా దినం |
| డిసెంబర్ 5 | భద్రచతుష్టయ వ్రతం |
| డిసెంబర్ 6 | రంభా తృతీయ వ్రతం |
| డిసెంబర్ 7 | నక్త చతుర్థి |
| డిసెంబర్ 8 | శ్రీ పంచమీ వ్రతం<br>నాగ పంచమి |
| డిసెంబర్ 9 | సుబ్రహ్మణ్య షష్ఠి |
| డిసెంబర్ 10 | మిత్ర సప్తమి<br>మానవ హక్కుల దినం |
| డిసెంబర్ 11 | కాలభైరవాష్టమి |
| డిసెంబర్ 12 | త్రివిక్రమ త్రిరాత్ర వ్రతం |
| డిసెంబర్ 13 | ఆరోగ్య వ్రతం |
| డిసెంబర్ 14 | ముక్కోటి /వైకుంఠఏకాదశి<br>గీతా జయంతి (?) |
| డిసెంబర్ 15 | తిరుమల తిరుపతి శ్రీవారి<br>పుష్కరిణి తీర్థ వ్రతం<br>మత్స్య ద్వాదశి |
| డిసెంబర్ 16 | ధనుస్సంక్రమణం<br>విజయ్ దివస్ |
| డిసెంబర్ 17/18 | దత్తాత్రేయ జయంతి<br>మైనారిటీల హక్కుల<br>దినోత్సవం |
| డిసెంబర్ 19 | నరక పూర్ణిమ వ్రతం<br>కోరల పున్నమి |
| డిసెంబర్ 20 | శీలావాప్తి వ్రతం |
| డిసెంబర్ 23 | కిసాన్ (రైతు) దివస్ డిసెంబర్ |
| 25 | క్రిస్మస్ |
| డిసెంబర్ 26 | సప్తమీ వ్రతం<br>బాక్సింగ్ డే |
| డిసెంబర్ 27 | కాలాష్టమి |
| డిసెంబర్ 28 | రూప నవమీ వ్రతం |
| డిసెంబర్ 30 | సఫల ఏకాదశి |
| డిసెంబర్ 31 | చంద్రశేఖరేంద్ర సరస్వతి<br>పుణ్యతిథి |




## ఉత్తరాయణం

### కార్తీకదీపం

తెలుగు పత్రిక నవంబర్ సంచిక కార్తీక దీపాన్ని తలపించింది. ఈ మాసాన్ని కౌముది మాసం అంటారని, నెల పొడవునా దీపారాధాన చేయాలని, శివకేశవులను భేదం లేకుండా పూజించాలని ఎంతో చక్కగా వివరించారు. అలాగే, కార్తీక మాసంలో తీసుకోవాల్సిన ఆహార నియమాలు, తద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చక్కగా తెలియజెప్పారు.

**– జి.నాగభూషణం, రామకోటి, సి.చంద్రశేఖర్, కొల్లేటి కాశీవిశ్వనాథం, నర్సింగరావు మరికొందరు మరికొందరు ఆన్‌లైన్ పాఠకులు**

### దీపోత్సవం

కార్తీక దీపోత్సవం గురించి, కార్తీక వెలుగుల గురించి అందించిన శీర్షికలు బాగున్నాయి.

**– ఆర్.గురురాఘవేంద్ర, రాజీవ్‌చంద్ర –హైదరాబాద్, టీ.రామారావు– గుంటూరు, కె.సదాశివుడు, కార్తికేయ– విజయవాడ**

### ఆయుర్వేదం

తెలుగు పత్రిక నవంబర్ సంచికలో ఆయుర్వేదం గురించి అందించిన వివరాలు చదివాను. ఆహార, విహార నియమాలు, ప్రాచీన ఆయుర్వేదంలోని విశేషాలు, అందులో పేర్కొన్న మంచి జీవన విధానాల గురించి చక్కగా విశ్లేషించారు.

**– సంజీవ్.కె.– అట్లాంటా, పద్మావతి– కాకినాడ**

## ఏ పేజీలో ఏముంది

మాటలోనే స్వర్గం, నరకం 16
తెలివైన ఆవు 18



చేసేది మనం.. చేయించేది పరమాత్మ 22
దారిచూపే క్రాంతదర్శి 24



త్రిమూర్తి స్వరూపం.. శ్రీదత్తావతారం 41
ఆరోగ్యానికి 'మార్గ'ం 51
రుభుడు–నిదాఘుడు 52
స్వర్గాధిపతి ఇంద్రుడు 53
తెగితే లింగడు రాయే! 56
ఆత్మహత్య మహా పాపం 60
పట్టుకోక ఇచ్చినమ్మ పీటకోడు పట్టుకు తిరిగినట్టు 62
శివకేశవుల సమ్మోహన రూపం 63
ఎవరు వృద్ధులు? 64

Disclaimer Notice

Vidya Graphics Inc and / or Telugu Patrika, reserves the right to refuse advertisements for any reason. All prices of Advertisement are subject to change and on availability. The publishers of this magazine assume no responsibility for statements made by their advertisers, nor do they assume responsibility for statements / opinions expressed or implied in the columns / articles of the magazine. No part of this publication may be reproduced or transmitted in any form or by any mans, electronic or mechanical, without the permission from Vidya Graphics Inc or Telugu patrika. Advertising copy, logos, photos, and artwork appearing in the advertisements are the sole responsibility of individual advertisers, not of Vidya Graphics Inc or Telugu Patrika Magazine. All ediotorial photos are licensed under their respective owners.




www.telugupatrika.net

www.telugupatrika.net December 2021 Volume:5 Issue:12

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

మన తెలుగు... మన వెలుగు

ఎడిటర్: డా॥ కుమార్ అన్నవరపు Ph.D. (Journalism)

అసోసియేట్ ఎడిటర్: రాజేశ్వరి అన్నవరపు M.A. (Telugu)

www.telugupatrika.net

## సంపాదకీయం

# దారీతెన్నూ లేని పయనం

**ఎక్కడికి వెళ్తున్నామో తెలియదు..**
**ఎటు వెళ్లాలో తెలియదు..**
**ఎలా వెళ్లాలో తెలియదు..**
**కానీ, అలా వెళ్తూనే ఉన్నాం..**
**గమ్యం లేని దిశగా..**

ఇప్పుడు మనమంతా గందరగళం అంచున ప్రమాదకరపు ప్రయాణం సాగిస్తున్నాం. సంక్షోభాలు, సమస్యలు ఈ ప్రయాణంలో ప్రయాసకు గురిచేస్తున్నాయి.

నిజానికి మన ప్రయాణానికి గమ్యమంటూలేదు. ఫలానా చోటుకు వెళ్లాలనే లక్ష్యం అసలే లేదు. ఏ దారి ఎటు తీసుకువెళ్తుందో తెలియదు. అయినా గుడ్డిగా ప్రయాణం చేసేస్తున్నాం. వల్లమాలిన కోరికలు, పాశాల్లాంటి ఆశలతో వడివడిగా అడుగులు వేసేస్తూనే ఉన్నాం. మనకేం కావాలో మనకు తెలియాలంటే ప్రశాంతచిత్తం అవసరం.

మన మనసును ఏ విషయంపైనైనా ఏకాగ్రత చేయాలంటే ప్రశాంతత పొందాలి. అలజడితో అల్లకల్లోలమైన మనసుతో ఏ



విషయంపైనా దృష్టి నిమగ్నం చేయలేం. చంచలమైన మనసుతో సమస్యకు పరిష్కారం కనుగొనలేం. షిర్డీ సాయిబాబా కూడా అదే చెబుతారు– 'చంచల మనస్కుడికి స్వాస్థత చిక్కదు' అని.

ఇంకా ఆయన– 'ప్రశాంతంగా, నెమ్మదిగా ఉండండి. అప్పుడు మీకు అనుభవమయ్యే అద్భుతాలను ఆస్వాదించండి' అని కూడా చెబుతున్నారు.

జ్ఞాన సముపార్జనకు ఏకాగ్రచిత్తమే ఔషధం. అది ఉంటే ఏదైనా సాధించగలం. ధనార్జనైనా, దైవారాధన అయినా.. మరే పనిచేసినా ఏకాగ్రత ఎంత ఎక్కువగా ఉంటే అంత నైపుణ్యంతో ఆ పని చేయగలం.

మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడే మన శక్తి అంతా కార్యసాధనలో చక్కగా సద్వినియోగం అవుతుంది. ఈ ప్రపంచంలో అద్భుత విజయాలు సాధించిన మహామహులంతా ప్రశాంతచిత్తం గలవారే. వారంతా 'ప్రార్థన' అనే సాధనతో మహత్తర కార్యాలను సాధించారు.

మనసు ఏకాగ్రతను సాధించాలంటే ప్రశాంత చిత్తం అవసరం. మరి ప్రశాంతత పొందాలంటే..? పరిశుద్ధ చిత్తం అవసరం. ఇది పొందాలంటే మనసులో ఎలాంటి భావ వికారాలు కలగకుండా ఉండగలగాలి. అందుకు ఏకాగ్రతతో సాధన చేయాలి. అప్పుడే.. మనం ఎక్కడకు వెళ్తున్నామో, ఎటు వెళ్తున్నామో సరిగ్గా తెలుస్తాయి.

– కుమార్ అన్నవరపు
రాజేశ్వరి అన్నవరపు

email: vidyagraphicsusa@gmail.com, telugupatrikausa@gmail.com
**Telugu patrika** (USPS # pending), December 2021, Volume 5, Issue 12 is published monthly by Telugu Patrika, 2105 Matthews view, Cumming, GA 30041. Application to Mail at Periodicals Prices Pending at Cumming, GA.
POSTMASTER: Send address changes to Telugu Patrika, 2105 Matthews View, Cumming GA 30041.

# MANJI LAW, P.C.

# Immigration Attorneys

315 W. Ponce de Leon Ave.
Suite 400
Decatur, GA 30030

### EMPLOYMENT BASED IMMIGRATION:

- **H-1B**
- **L1**
- **Labor Certification (PERM) Process**
- **I-140 Petition**
- **Adjustment of Status**
- **National Interest Waiver**
- **E-1/E-2 (Treaty Trade/Investor)**
- **EB-5**
- **B-1/B2 (Business/Visitor)**
- **F-1 Status**

### FAMILY BASED IMMIGRATION:

- **Marriage- Based Green Card**
- **Adjustment of Status through Family**
- **Consular Process**
- **Special Categories (VAWA, K or V Visa, or Widow(er) of USC)**

### NATURALIZATION - BECOME A NATURALIZED U.S. CITIZEN:

- **If you Have Been a Lawful Permanent Resident ("LPR") for Five Years**
- **Are a LPR Married to a U.S. Citizen ("USC") for 3 Years**
- **U.S. Military Members are often Eligible for Expedited Naturalization**
- **Through your parents**

### REMOVAL DEFENSE - YOU MAY BE ELIGIBLE FOR:

- **Relief from Removal**
- **Bond or Parole**
- **Cancellation Under the Violence Against Women Act ("VAWA")**
- **Protection Under the Convention Against Torture ("CAT")**
- **or Other Defenses**

**Email attorney Navneet Sharma at navneet@manjilaw.com or call (470) 231-2669 to book a consultation.**




www.telugupatrika.net

అమెరికా తెలుగు పత్రిక
తెలుగువారి మానస పుత్రిక
38 YEARS
www.telugupatrika.net

2021 2021

# డిసెంబరు - 2021

## పండగలు

2.ప్రదోష వ్రతం, మాస శివరాత్రి, 4.అమావాస్య, 5.చంద్ర దర్శనం, 7.చతుర్థి వ్రతం, 8.నాగ పంచమి, 9.సుబ్రహ్మణ్య షష్ఠి, స్కంద షష్ఠి, 11.దుర్గాష్టమి వ్రతం, 14.మొక్షద ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి, గీతా జయంతి, 15.మత్స్య ద్వాదశి, 16.ప్రదోష వ్రతం, ధను సంక్రమణం, ధనుర్మాస పూజ, 18.పౌర్ణమి వ్రతం, దత్తాత్రేయ జయంతి, 19.పౌర్ణమి, 22.సంకటహర చతుర్థి, 24.క్రిష్టమస్ ఈవ్, 25.క్రిష్టమస్, 26.కాలాష్టమి, బాక్సింగ్ డే, 30.సఫల ఏకాదశి, 31.ప్రదోష వ్రతం

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| | | | **1**<br>కార్తీకము<br>బ.ద్వాదశి.23:35<br>చిత్తా.18:47<br>దు.11:34-12:18<br>వ.23:50-1:17+ | **2**<br>కార్తీకము<br>బ.త్రయోదశి.20:26<br>స్వాతి.16:27<br>దు.10:06-10:50,<br>14:32-15:16<br>వ.21:25-22:50 | **3**<br>కార్తీకము<br>బ.చతుర్దశి.16:55<br>విశాఖ.13:44<br>దు.8:37-9:22,<br>12:19-13:03<br>వ.17:15-18:39 | **4** ●<br>కార్తీకము<br>బ.అమావాస్య.13:12<br>అనురాధ.10:47<br>దు.6:25-7:09,<br>7:09-7:54<br>వ.15:41-17:05 |
| **5**<br>మార్గశిరము<br>శు.పాడ్యమి.9:27.<br>విదియ.5:50+<br>జ్యేష్ఠ.7:47.<br>మూల.4:54+<br>దు.16:01-16:45<br>వ.14:49-16:14,<br>3:30(+)-4:54+ | **6**<br>మార్గశిరము<br>శు.తదియ.2:31+<br>పూర్వాషాడ.2:19+<br>దు.12:20-13:05,<br>14:33-15:17<br>వ.13:28-14:53 | **7**<br>మార్గశిరము<br>శు.చతుర్థి.23:40<br>ఉత్తరాషాడ.00:11+<br>దు.8:40-9:24,<br>22:41-23:33<br>వ.9:36-11:04,<br>3:56(+)-5:26+ | **8**<br>మార్గశిరము<br>శు.పంచమి.21:25<br>శ్రవణ.22:39<br>దు.11:37-12:21<br>వ.2:31(+)-4:04+ | **9**<br>మార్గశిరము<br>శు.షష్ఠి.19:53<br>ధనిష్ఠ.21:50<br>దు.10:09-10:53,<br>14:34-15:18<br>వ.5:01(+)-6:37+ | **10**<br>మార్గశిరము<br>శు.సప్తమి.19:08<br>శతభిష.21:48<br>దు.8:41-9:25,<br>12:22-13:06<br>వ.4:23(+)-6:02+ | **11**<br>మార్గశిరము<br>శు.అష్టమి.19:12<br>పూర్వాభాద్ర.22:32<br>దు.6:29-7:13,<br>7:13-7:58<br>వర్జ్యం.లేదు |
| **12**<br>మార్గశిరము<br>శు.నవమి.20:01<br>ఉత్తరాభాద్ర.23:59<br>దు.16:04-16:48<br>వ.8:43-10:25 | **13**<br>మార్గశిరము<br>శు.దశమి.21:32<br>రేవతి.2:05+<br>దు.12:23-13:07,<br>14:36-15:20<br>వ.13:02-14:47 | **14**<br>మార్గశిరము<br>శు.ఏకాదశి.23:35<br>అశ్విని.4:40+<br>దు.8:43-9:27,<br>22:44-23:36<br>వ.00:14(+)-2:00+ | **15**<br>మార్గశిరము<br>శు.ద్వాదశి.2:00+<br>భరణి.పూర్తి<br>దు.11:40-12:24<br>వ.15:26-17:13 | **16**<br>మార్గశిరము<br>శు.త్రయోదశి.4:40+<br>భరణి.7:35<br>దు.10:13-10:57,<br>14:37-15:21<br>వ.21:07-22:56 | **17**<br>మార్గశిరము<br>శు.చతుర్దశి.పూర్తి<br>కృత్తిక.10:40<br>దు.8:45-9:29,<br>12:25-13:09<br>వ.4:46(+)-6:34+ | **18**<br>మార్గశిరము<br>శు.చతుర్దశి.7:23<br>రోహిణి.13:48<br>దు.6:33-7:17,<br>7:17-8:01<br>వ.20:07-21:55 |
| **19** ○<br>మార్గశిరము<br>శు.పౌర్ణమి.10:04<br>మృగశిర.16:52<br>దు.16:07-16:51<br>వ.2:17(+)-4:04+ | **20**<br>మార్గశిరము<br>బ.పాడ్యమి.12:36<br>ఆరుద్ర.19:46<br>దు.12:27-13:11,<br>14:39-15:23<br>వర్జ్యం.లేదు | **21**<br>మార్గశిరము<br>బ.విదియ.14:53<br>పునర్వసు.22:25<br>దు.8:47-9:31,<br>22:48-23:39<br>వ.9:05-10:52 | **22**<br>మార్గశిరము<br>బ.తదియ.16:51<br>పుష్యమి.00:45+<br>దు.11:44-12:28<br>వ.7:11-8:57 | **23**<br>మార్గశిరము<br>బ.చతుర్థి.18:26<br>ఆశ్లేష.2:41+<br>దు.10:16-11:00,<br>14:40-15:25<br>వ.14:35-16:18 | **24**<br>మార్గశిరము<br>బ.పంచమి.19:34<br>మఖ.4:09+<br>దు.8:48-9:32,<br>12:29-13:13<br>వ.15:25-17:07 | **25**<br>మార్గశిరము<br>బ.షష్ఠి.20:08<br>పూ.ఫల్గుని.5:05+<br>దు.6:37-7:21,<br>7:21-8:05<br>వ.12:28-14:08 |
| **26**<br>మార్గశిరము<br>బ.సప్తమి.20:07<br>ఉత్తర.ఫల్గుని.5:25+<br>దు.16:10-16:54<br>వ.12:23-14:01 | **27**<br>మార్గశిరము<br>బ.అష్టమి.19:28<br>హస్త.5:07+<br>దు.12:30-13:14,<br>14:43-15:27<br>వ.13:43-15:18 | **28**<br>మార్గశిరము<br>బ.నవమి.18:09<br>చిత్తా.4:11+<br>దు.8:50-9:34,<br>22:51-23:43<br>వ.12:48-14:21 | **29**<br>మార్గశిరము<br>బ.దశమి.16:11<br>స్వాతి.2:38+<br>దు.11:47-12:31<br>వ.9:25-10:55 | **30**<br>మార్గశిరము<br>బ.ఏకాదశి.13:40<br>విశాఖ.00:34+<br>దు.10:19-11:03,<br>14:44-15:28<br>వ.7:45-9:13,<br>4:09(+)-5:35+ | **31**<br>మార్గశిరము<br>బ.ద్వాదశి.10:39<br>అనురాధ.22:04<br>దు.8:52-9:36,<br>12:32-13:16<br>వ.3:01(+)-4:26+ |  |

www.telugupatrika.net



నువ్వు మనస్ఫూర్తిగా నవ్వాలంటే, ముందు నీ బాధతో నువ్వు ఆడుకోవాలి.

# REFINANCE AT A LOWER RATE



## Mortgage Interest Rates Drop to Historic Lows!

Act quickly -before rates go back up.
**CALL TODAY!**

**Ramesh Bodhireddy**
Mortgage Loan Originator, NMLS: 1837505
SLR Mortgage, Inc.
Tel: **678-982-5858**
Ramesh@SLRMortgage.com
4080 McGinnis Ferry Rd, Suite 1308,
Alpharetta GA 30005
www.SLRMortgage.com

SLR MORTGAGE

Now is the perfect time to refinance into a low 30-year fixed rate mortgage. If you have an ARM, a higher fixed-rate mortgage, or a first and second mortgage that you'd like to consolidate into one loan, then you should call immediately!

### Call Today for Pre-Approval or for free rate quotes on your

- Purchases
- Refinances
- New Construction Loans
- Zero Closing cost Loans
- Commercial Loans

**www.SLRMortgage.com**
is your online resource for personalized mortgage solutions, fast customized quotes, great rates, & service with integrity. We will help you navigate the Mortgage maze,make sure all the legalities are competently handled so that the closing goes smoothly and you can take possession of your new castle!


www.telugupatrika.net

ముద్దులొలికే పిల్లలకు ముద్దు ముద్దు అయిన పేర్లు పెడితే.. ఆ పేర్లతో పిలిస్తే లభించే మురిపమే వేరు. అందుకే మీ కోసం దేవతా స్తోత్రాలు, శ్లోకాలు అన్వేషించి, దైవ సంబంధమైన పేర్లను అందిస్తున్నాం. ఇవి మీ పిల్లల అందాన్ని మరింత ఇనుమడింప చేయడమే కాదు.. మీ పిల్లలకు, మీకు కూడా మరింత 'పేరు' తెస్తాయి. ప్రయత్నించి చూడండి..

# పేరులో 'వాత్సల్య'ం పలకాలి!



సహస్ర
దేవ
శ్రీ
వైష్ణవ్
అనుశాసన్
అన్షు
యుధిష్టర్
ఫల
స్తోత్ర
ధర్మ
మోక్ష
ప్రసిద్ధ
శ్లోక
అన్యోన్య
బృహతి
భాష్య

సంకల్ప
స్తువంత
అర్చ
భవతి
విశ్వ
భవ్య
భావ
భావన
భవ
ముక్తా
అవ్యయ
సాక్షి
క్షేత్ర
అక్షర
యోగి
శ్రీమాన్

సర్వ
శర్వ
ప్రభవ
ధాత
త్వష్టా
స్థవిర
ధ్రువ
అగ్రాహ్య
ప్రభూత
ప్రాణద
శ్రేష్ఠ
హిరణ్య
భూమి
ధన్వి
కృతజ్ఞ
కృతి
అజ
సిద్ధ
భాషిణి
రుషి
వేద
ఉత్తమ
ఉత్తమ్
ధ్యాన
ధాన్య
ధ్యేయ
మానస
అనుష్టుప్
అస్య
నామ

అంశు
ఉద్భవ
ఉద్భవ్
మంత్ర
నేత్ర
త్రిసామ
సామ
సోమ
కవచ
పాద
విశ్వ
సదృశ
శుభ
శ్యామ
కౌశేయ
వత్స/వాత్సల్య
సమస్త
ధ్రుతి
నమ
కౌస్తుభ్
కౌస్తుభ
శ్రియ
ఆసీన
అక్ష
సహిత
అగ్రాహ్య
ధన్వి
అనుత్తమ
అమోఘ



www.telugupatrika.net



ఒక్క నిమిషం నిర్లక్ష్యం చేయడం వలన కోల్పోయిన అవకాశం ఒక దశాబ్దకాలం వేచివున్నా దక్కకపోవచ్చు.





- ✔ Purchases
- ✔ Refinances
- ✔ Commercial Loans

Shiva Vure
MLO, NMLS#1876791-GA#68098
Cell: 424.225.1656
www.sslendinginc.com
sslendinginc@gmail.com

SS Lending Inc
Connecting the Dots..

1770 Dahlia Dr, Cumming, GA -30040 NMLS#1885335-GA#68077 Ph:678.956.5969

www.telugupatrika.net

# మాటలోనే స్వర్గం, నరకం

**నిజంగా స్వర్గం, నరకం ఉన్నాయా? ఎలా ఉంటాయి? ఎక్కడ ఉన్నాయి? తెలుసుకోవాలనుకుంటున్నాం.. వివరంగా చెబుతారా?**

స్వర్గం, నరకం గురించి సంప్రదాయబద్ధంగా చెబితే సరిగా అర్థం కాకపోవచ్చు. లేదా ఎక్కువ మంది తలకెక్కక పోవచ్చు. కాబట్టి వీటి గురించి ఒక చిన్న కథ రూపంలో చెప్పుకుందాం.

ఒకసారి ప్రసిద్ధ జెన్ గురువు హకుయిన్ వద్దకు ఓ పోరాటయోధుడు వచ్చాడు.



'స్వర్గ, నరకాలంటే ఏమిటి? అవి నిజంగా ఉన్నాయా? చెప్పండి?' అని జెన్ గురువును అడిగాడు యోధుడు. హుకుయిన్ అతడిని పరికించి చూసి, 'ఎవరు నువ్వు?' అని ప్రశ్నించాడు. 'నేనొక యోధుడిని' అని గర్వంగా చెప్పాడు యోధుడు.

'అలాగా! అయినా, అలాంటి లోతైన విషయాలను అర్థం చేసుకోగలనని నువ్వు అనుకుంటున్నావా?. నువ్వో క్రూరమైన, పాషాణ హృదయం ఉన్న సైనికుడివి. నీకు నేను స్వర్గం, నరకం గురించి చెప్పినా నీ బుర్రకెక్కదు. పిచ్చి ప్రశ్నలతో నా సమయం వృధా చేయకుండా వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపో' అని కటువుగా పలికాడు జెన్ గురువు హుకుయిన్.

అంతే, ఆ యోధుడిలో కోపం కట్టలు తెంచుకుంది. హుకుయిన్ తనను అన్న మాటల్ని జీర్ణించుకోలేకపోయాడు. ఆయనను అంతం చేసేందుకు ఒరలోంచి కత్తి దూశాడు.

'నాయనా! ఇప్పుడు నువ్వు ఏ పని చేయడానికి సిద్ధమయ్యావో అదే నరకం' అన్నాడు జెన్ గురువు.

యోధుడు ఒక్క క్షణం ఆలోచనలో పడ్డాడు. ఆవేశంలో తాను ఎంతటి దారుణానికి ఒడిగట్టబోయాడో అర్థమైంది. అతడి మనసంతా అపరాధ భావంతో నిండిపోయింది. పశ్చాత్తాపంతో జెన్ గురువు పాదాలపై పడ్డాడు.

అతడిని చేతులతో లేపుతూ, 'ఇదే స్వర్గం' అన్నాడు జెన్ గురువు.

స్వర్గ, నరకాలు మరెక్కడో లేవు. వాటిని సృష్టించేది మన మాటలే. మన వాక్కు, నడక, నడత మంచిగుంటే భువిపైనే స్వర్గం. అవే పెడదారి పడితే నరకం.

**నమస్కారం మన భారతీయ సంస్కారం కదా! ఇందులో ఆధ్యాత్మిక అంతరార్థం ఉందా?**

ఉంది. నమః అనే సంస్కృత ధాతువు నుంచి నమస్కారం అనే పదం పుట్టింది. సాత్త్విక గుణానికి నమస్కారం అనేది ఓ చిహ్నం. గౌరవసూచకంగా మనం పెట్టే ఈ నమస్కారంలో గొప్ప ఆధ్యాత్మిక అంతరార్థం కూడా ఉంది.

చేతులు జోడించడం అనేది యథాలాప ప్రక్రియ కాదు. అది మనలోని అహంకారాన్ని నిర్మూలించి, అణకువను పెంచే ఓ విశిష్ట ముద్ర. నీలో, నాలో ఉన్న ఆత్మ ఒక్కటే అనే సత్యానికి నమస్కారం అనేది ప్రతీకాత్మక చిహ్నం. మనలో ద్వైదీ భావనలను తొలగించుకుంటూ మనసును సమస్థితిలో ఉంచుకోవాలన్న అద్వైత బోధన నమస్కారం సూచిస్తుంది. భౌతికమైన స్పర్శ లేకుండా జరిగే ఈ ప్రధాన చర్య వల్ల ఒకరిలోని సానుకూల శక్తి మరొకరిలోకి ప్రసారం అవుతుందని పెద్దలు చెబుతారు.

పంచభూతాత్మకమైన శరీరంలోని ఆకాశ, పృథ్వీతత్వాలను ఏకం చేస్తున్నట్టు సూచించే ముద్ర- నమస్కారం. ఈ ముద్ర మనిషిలోని సానుకూల దృక్పథాన్ని జాగృతం చేస్తుంది. విద్యుదయస్కాంత ఘటాన్ని పోలిన మన శరీరంలో ధన, రుణ ధృవాలు కలవడంలాంటిది నమస్కారం. చూపుడు వేలు జీవాత్మ, బొటనవేలు పరమాత్మ, చిటికెన వేలు తమస్సుకు, ఉంగరపు వేలు రజస్సుకు, మధ్యవేలు సత్వగుణానికి ప్రతీకలు. వీటన్నిటినీ ఏకం చేసే ప్రక్రియే నమస్కారం.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు



# నిన్ను నీవెరిగి తరించు మనసా!

భగవద్గీతా కించిదధీతా
గంగా జలలవ కణికా పీతా।
సకృదపి యేన మురారీ సమర్చా
క్రియతే తస్య యమేన న చర్చా॥

॥భజ గోవిందం॥

ఎవరైతే సకలోపనిషత్ సారమైన భగవద్గీతలోని జీవన సారాన్ని ఒకింతయైనా ఆస్వాదించి, తన మోహాన్ని పోగొట్టుకుని సుమతియై మనుగడ సాగిస్తాడో, ఎవరైతే జ్ఞాన ప్రతీకయైన గంగాజలాన్ని ఒక్క బొట్టయాని గ్రోలి భగీరథ మనోరథ దృఢతను సంతరించుకుని తన జీవనరథాన్ని మలుపు తిప్పుకుంటాడో, ఎవరైతే అజ్ఞాన ప్రతినిధియైన మురాసురుడనే



రాక్షసుడిని సంహరించిన వాసుదేవుడిని 'హరి.. హరి' అని అర్చించి పాపహరణం గావించుకుని పవిత్రమైన మార్గాన పయనిస్తాడో వాడికి మరణమంటే భయం ఉండదు. పితరుల దొర (యముడు)తో పిడివాదం ఉండదు. ఓ జీవుడా! ఈ వివరం ఎరిగి తెలివిగా సంచరించు. నిన్ను నీవెరిగి తరించు.

**(ఆదిశంకరుల 'భజగోవిందం'లో గీత విశిష్టతను తెలిపే శ్లోకమిది)**

www.telugupatrika.net



"నీ ఆస్తిని, నీ జీవితాన్ని నిలబెట్టుకోవడం కంటే నీ నిజాయితీని నిలబెట్టుకోవడం అవసరం.

ITA
IncorpTaxAct
Fast | Accurate | Professional

The Legal process of creating a company can be lengthy and complicated. We will handle the many forms and requirements of legal documents allowing you to focus on the other aspects of your new business.

Want to open a INC., LLC., or Non-profit? Let us handle the legal process!

Create your new company for only $150!



Umang Thakkar

**Call 770-682-3119 to schedule a FREE CONSULTATION and FREE TAX PLANNING Session today**



- Individual Taxes
- Corporate Taxes
- Tax Planning
- Representation
- Audit Support
- Foreign Assets & Income Reporting
- Accounting services
- Payroll Services
- Sales Tax Returns
- Incorporation
- Corporate Compliance
- Registered Agent

www.incorptaxact.com
umang@incorptaxact.com

4080 McGinnis Ferry Road, Ste 204, Alpharetta, Georgia 30005



payroll360

***Payroll & HR Services Simplified***

Accurate | Affordoble | Timely

- Comprehensive Payroll Processing & HR support
- Quarterly & End of year Payroll Tax Returns End of year W-2s and 1099s
- Direct Deposit, Individual Employee login & Master Employer Access
- Filling Workers Compensation Audit
- Support with DOL & Payroll Returns Audit
- New Employer Withholding & DOL Registrations
- Multi-state Payroll and Tax Return Fillings
- HR Support with Employee On-boarding,E-Signing of I-9 and W4
- Online Offer Letters, Online Timeclock and Online Time-off Request Overtime calculations
- Online Employee Files



payal@payroll360.pro

***Contact us today!***

4080 Mcginnis Ferry Rd,
Bldg 200 , Ste 204
Alpharetta , GA 30005
(678) 894-9230
payroll@payroll360.pro


www.telugupatrika.net



# తెలివైన ఆవు



అనగనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక ఆవు. అది చాలా ముదుసలిది అయిపోయింది. దానిని పోషించడం భారంగా భావించాడు దాని యజమాని. దానిని ఎలా వదిలించుకోవాలా? అని ఆలోచిస్తుండే వాడు.

ఒకరోజు ఆ ఆవు ప్రమాదవశాత్తూ బావిలో పడిపోయింది. అది చాలా లోతైన బావి. దాని నుంచి బయటపడేందుకు ఆవు చాలా ప్రయత్నాలు చేసి విఫలమైంది.

సహాయం కోసం 'అంబా..' అంటూ అరిచింది. చాలాసేపటి తరువాత కాని యజమాని ఆవు బావిలో పడిపోయిన విషయం గుర్తించలేదు. అది ఇన్నాళ్లూ తన జీవనోపాధికి ఎలా తోడ్పడిందో, తనతో ఎలా సహవాసం చేసిందో అంతా మరిచిపోయిన ఆ యజమాని, దానిని వదిలించుకోవడానికి మంచి అవకాశం లభించిందని మనసులోనే లోలోన సంతోషించాడు. ఎలాగూ ఆవు ముసలిది అయిపోయింది. దానిని పైకి లాగి ఉపయోగం లేదు. ఖర్చు దండగ. పైగా సదరు బావిని ఎప్పటి నుంచో మూసివేయాలని అనుకుంటున్నాడు. ఇప్పుడు ఆవు రూపేణా అవకాశం వచ్చింది. అందుకే ఆ బావిని ఆవుతో సహా మూసివేయాలని అనుకున్నాడు.

ఇందుకోసం తన ఇరుగుపొరుగును పిలుచుకుని వచ్చాడు. అతను చెప్పింది వారంతా విని, కనీస మానవత్వం లేకుండా అతను చేయదల్చుకున్న పనికి సాయం చేయడానికి ముందుకు వచ్చారు.

తలా ఇంత మట్టిపోసి ఆ బావిని పూడ్చివేయసాగారు.

మొదట బావిలో ఉన్న ఆవుకు ఏం జరుగుతోందో అర్థం కాలేదు. తరువాత 'అంబా..' అంటూ మరింత గట్టిగా అరవసాగింది. ఆ తరువాత కిమ్మనకుండా ఉండిపోయింది. తన పని అనుకున్నట్టే సాగుతున్నందుకు యజమాని సంతోషించాడు.

యజమాని, ఊరి వాళ్లంతా అలా మట్టిపోస్తూనే ఉన్నారు. కొంతసేపటి తరువాత చూస్తే.. మట్టి పడుతున్న ప్రతిసారీ ఆ ఆవు మట్టిని విదుల్చుకుంటూ, ఆ మట్టిపైనే నిలిచి అంతకంతకూ పైకి రాగాసాగింది.

చివరకు అలా బావిని పూర్తిగా మట్టితో నింపేయగా, ఆ మట్టి మీదుగానే ఆవు పైకి వచ్చేసింది. వచ్చీ రాగానే ఆప్యాయంగా యజమాని చెంత చేరింది. యజమాని తన ఆలోచనకు సిగ్గుపడ్డాడు. దాని తెలివిని మెచ్చుకుని, తన తప్పును తెలుసుకుని అప్పటి నుంచి దానిని ప్రేమగా చూడసాగాడు.

**నీతి: ఆవులాగే మన మీద కూడా ఎంతోమంది దుమ్ము, మట్టి వేస్తుంటారు. కానీ ఆ మట్టిని, దుమ్మును దులుపుకుని జీవితంలో పైకి వచ్చే వారే తెలివైన వారు.**

www.telugupatrika.net

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021

భగవద్గీత పుట్టిన రోజు



## కర్మయోగం

'కర్మ చేయడానికి మాత్రమే నీకు అధికారం ఉంది. కర్మఫలానికి కాదు. ఆపేక్షతో కర్మ చెయ్యకు. నిష్కర్మపై కూడా మనసు పడకు' అని చక్కగా నాలుగు ముక్కల్లో కర్మమార్గాన్ని బోధించాడు శ్రీకృష్ణుడు. ఇంకా ఏమంటున్నాడంటే..

– కర్మకు తానే కర్తను అనుకునే వాడికి సరైన దృష్టి లేదని అర్థం.

– కోర్కెల వల్ల ఫలాన్ని ఆశించి కర్మచేస్తే, అది మానవుడిని బంధిస్తుంది. ఆ కర్మ ఫలితాన్ని అనుభవించక తప్పదు. కనుక ముక్తిని కోరేవాడు ఫలాభిలాష లేకుండా కర్మ చెయ్యాలి.

– పరమేశ్వర ప్రీత్యర్థం కర్మ చెయ్యాలి. పోనీ అసక్తుడివై కర్మ చేయి. సర్వకర్మల్నీ నాకు అర్పించి, ఆశామోహ వర్జితుడవై కర్మ చెయ్యి.

– యోగం వల్ల కర్మల్ని త్యజించిన వాడినీ, జ్ఞానం వల్ల సంశయాలు నశించిన వాడినీ, ఆత్మవంతుడైన వాడినీ కర్మలు బంధించలేవు.

– కర్మ చేయడం మానకూడదు. దాని వల్ల ఏ ప్రయోజనమూ లేదు. విద్యుక్త కర్మను చేసితీరాలి. ముల్లోకాల్లో తాను చేయాల్సింది ఏమీ లేకున్నా ఈశ్వరుడు నిరంతరం పనిచేస్తూనే ఉన్నాడు కదా!.



సిరి సంపదలు మంచితనాన్ని తీసుకురావు. మంచితనం మాత్రం అభిమానాన్ని, దీవెనలను తీసుకువస్తుంది.

NOW OPEN

LOWEST PRICES EVERDAY

Huge Selection of
Indo-Pak-Bangla
Groceries

# PATEL BROTHERS

"Celebrating Our Food... Our Culture"



FRESH KITCHEN



FRESH PRODUCE



SPICES

One Stop Shop for Fresh & Finest Products
Fresh Vegetables, Fresh Sweets, Ayurvedic Medicines, Spices, Dairy,
Frozen Products, Ready to Eat items, Cookware, etc

3230 Caliber Street Suwanee, Georgia 30024

Phone: 770-781-6557, Fax: 770-781-6577

email: suwanee@patelbros.com

Winter hours: Sunday to Thursday 10.00 am to 8.00 pm
Friday & Saturday 10.00 am to 8.30 pm


www.telugupatrika.net

# కోరుకోవోయ్ మనిషీ.. కొండవాగు అనురాగాన్ని!

**తేది:** రాహువు కోరల్లో చిక్కిన చంద్రుణ్ణి రక్షించడానికి వెడుతున్న రోజు

**సమయం:** ప్రపంచాన్ని నా పంచేంద్రియాల పరిష్వంగంలో ఒదుగుకుంటున్న వేళ

**స్థలం:** నీ మమతల కాంతులు, దీపావళి మతాబుల్లా, నా మనస్సును ఆక్రమించిన చీకట్లను తరుముతున్న చోట.




మిత్రుడు శివారెడ్డికి..
నా తరుణ స్నేహలతికలవాడు పైకి
ప్రాకలేక దిక్కులు సూడ; నీ కరాలు
సాచి లేత రేకులకు కెంజాయలద్ది
మించు పందిళ్లపైకి ప్రాకించినావు

**–సి.నారాయణరెడ్డి**

ఎలా తెలపను నా కృతజ్ఞతలు?
ప్రస్తుతం నేను ఏం చేస్తున్నాననా? నీ ఆలోచన.
'ప్రస్తుతం' నాకెపుడూ అప్రస్తుతమే.
అయినా నీ కొరకు చెబుతున్నాను.
'I want to skim like a bird on the foam of a stream; I want to float like a laugh from the lips of a dream. I want to count the stars which are like immortal
(ఆకాశం నల్లబల్లపైన భగవంతుని 'అదృశ్యహస్తం రాసిన అమృతాక్షరాల్లా' ఉన్న నక్షత్రాలను లెక్కించటానికి ప్రయత్నిస్తున్నాను).
ఇవీ నేను చేస్తున్న పనులు. ఇవన్నీ సాధ్యమా ? సోమరి అసాధ్యాల వైపు పరుగు పెట్టడం భావ్యమా? అధిక ప్రసంగం? పొగరుకాకపోతేనూ? అయినా ఈ గర్వాంధుడు ఇంకా ఏం చేయాలనుకున్నాడో తెలుసా? ఒక వక్తయై, ఒక మహాప్రవక్తయై చీకటి కుహరాల్లో చిక్కుకున్న మానవతపై ప్రభాత కిరణ వర్షాలను కురిపించి, అభ్యుదయ పథాలపై నడిపిస్తాడట! ఇదీ వీడి వాగుడు! ఇంకా ఏమి పేలుతున్నాడో తెలుసా?!
తన గుండెల్లో భగభగమండే అఖండ ఆధ్యాత్మిక జ్యోతుల వెలుగులతో ప్రపంచాన్ని కమ్ముకున్న అజ్ఞానాంధకార మేఘాలను దిక్కుల కొసల దాకా తరుముతాడట. వీడి మొఖం! ఎలక్ట్రిసిటీ ఫెయిల్ అయితే తన రూంలో కొవ్వొత్తి వెలిగించుకోవటం తనకు చేతకాక, భార్యను కేకవేసే బడుద్దాయి. వీణ్ణి నమ్మకు! నేను అసలు చేస్తున్న పని – నీ పెదవుల లోపల ఒదిగిన నవ్వుల సుధాస్రవంతుల్లో జలకాలాడుతున్నాను. శిశిరం నుంచి వసంతానికి, చీకటి నుంచి ప్రభాతానికి, నిరాశ నుంచి ఆశా శిఖరానికి, అశ్రుజలధి నుంచి ఆనందతీరానికి నడుస్తున్నాను.

www.telugupatrika.net

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు



## గీత చదివితే యముడితో గొడవుండదు

◈ ఎవరైతే భగవద్గీతను కొంచెమైనా అధ్యయనం చేస్తారో, గంగా జలాన్ని కొద్దిగానైనా తాగుతారో, కొంచెమైనా శ్రీకృష్ణుడిని పూజిస్తారో అటువంటి వారికి యమునితో వివాదం ఉండదు.

◈ ఈ ప్రపంచమంతా మాయ, భ్రమతో కూడుకున్నది. ఈ ప్రపంచం సారహీనమైనది. కేవలం కలలో కనిపించే దృశ్యంలాంటిదే ఈ ప్రపంచం అని భావించి దీనిని విడిచిపెట్టు.



◈ మళ్లీ మళ్లీ పుట్టడం, మళ్లీ మళ్లీ చావడం, మళ్లీ మళ్లీ తల్లి గర్భంలో ప్రవేశించి అక్కడ ఉండటం– ఈ అంతులేని సంసార జనన మరణ చక్రబంధం నుంచి తప్పించుకోవడం కష్టమై పని. కేవలం భగవంతుడే మనల్ని సంసార చక్రం నుంచి తప్పిస్తాడు. ఈ ముల్లోకాల్లో చావుపుట్టుకలనే భవసాగరాన్ని దాటడానికి సజ్జన సాంగత్యమే సరైన నౌక.

◈ సత్యాన్ని దర్శించు. ఆశలను, కోరికలను విడిచిపెట్టు. పరమాత్మను గ్రహించి అక్కడకు చేరుకో.

◈ నీ కర్మలను విద్యుక్తంగా నెరవేర్చు.


మీ నమ్మకం మిమ్మల్ని మంచివారిగా చేయలేకపోవచ్చు.. కానీ మీ ప్రవర్తన చేయగలదు..!!

ఇంతకూ నీవెలా ఉన్నావు? నీవెలా ఉన్నావో
నాకు మాత్రం తెలియదు కాని నాకు మాత్రం
నీవు, ఓ కవి అన్నట్లు, ఇట్లా
ఉంటే బాగుంటుంది:
"పాలసంద్రం పొంగి నింగినంటినట్లు
పండు వెన్నెల నింగిని దిగి నేల వాలినట్లు".
అలా ఉండాలి తెలుసా!
నీ జీవితం – గులాబీల స్నిగ్ధత్వంతో,
పారిజాతాల పరిమళాలతో, సన్నజాజుల
సౌరభాలతో – నిండాలి.
రోజుల విరజాజులపై నడుస్తూ, పెదవుల నుండి
ముగ్ధ మనోహర మధుర దరహాస
శరశ్చంద్రికలను వెదజల్లాలి.
లేదా :
"సాగరగర్భంలోని బడబానలం
సాగే కెరటాలకేం తెలుసు?"
అని తిరిగి ప్రశ్నిస్తావా?!
ఏది ఏమైనా ఒక్క విషయం మాత్రం
గుర్తుంచుకో
నిన్ను మింగే తీపి కన్నా
నీవు మింగే చేదు మిన్న

**– సి.నారాయణరెడ్డి**

అంతెందుకు నేనేం చేస్తున్నానో చూడు!
అమావాస్య రాత్రిని
నిందించలేను
దాని గర్భంలో దాగిన
సహస్ర కిరణపిండం కోసం
ప్రతిక్షణం నా ప్రతీక్షణ

**– సి.నారాయణరెడ్డి**

ఈనాడు వినిపిస్తున్న "నిప్పుల ఉప్పెనల గుండెల చప్పుడు" రేపటి కొత్త జగతి'లోని 'కోట్ల గొంతుల వజ్రగీతం' అని గట్టిగా తెలుసుకో! 'విత్తనాన్ని చీల్చిన మొక్కలో', 'విహాయసంలో పొడిచిన చుక్కలో' నేర్చుకుంటే ఎన్ని పాఠాలో!!
వాటి కోసం భగవంతుణ్ణి ప్రార్థించటమో, భగవద్గీతను పఠించటమో చేయకు! ప్రకృతిని పరిశీలించు షేక్స్పియర్ 'లా!
లా (Law) చదవకు జీవన సూత్రాలను అర్థం చేసుకోవటానికి.
కీ (Key) ఇవ్వు మొద్దు బారిన మేధస్సుకు.
కూ (Coo) యంటూ కోయిలల పాటలతో శృతి కలు'పు'.
'పూ – పూ (Pooh-Pooh) అంటూ 'ఛీ' కొట్టకు ప్రకృతి పాఠాల్ని.
పురి విప్పిన మయూరం,
వర్షించే మేఘం వికసించిన వసంతం,
ఘోషించే సముద్రం,
భాసించే సూర్యుడు బింబాలు,
గళమెత్తే కలకంఠం,
గలగల సాగే జలపాతం –
ఇవన్నీ మన గురువులు కావా? ప్రయత్నించు, పరిశ్రమించు – నీ జీవితంలో విజయదశమి వెల్లి విరుస్తుంది. మొక్క మహావృక్షం కావటానికి, చుక్క సుధాంశుబింబం కావటానికి, శిల శిల్పం కావటానికి – ఎంతో కృషి, ఎంతో తపన, ఎంతో మథనం అవసరం. ఇప్పటికి పాతిక భాగం ఉత్తరం పూర్తయింది. కాని ఇపుడే అకస్మాత్తుగా అనుకోని పెద్ద పని వచ్చిపడటం వల్ల ఉత్తరాన్ని ముందుకు లాక్కెళ్లలేక పోతున్నాను. అసలు చెప్పవలసిన విశేషాలు చెప్పనే లేదు – abruptగా మధ్యలో ముగిస్తున్నందుకు క్షంతవ్యుణ్ణి. వెంటనే కదలాలి – ఉంటాను
Reply soon.

కోరుకోవోయ్ మనిషీ
కొండ వాగు అనురాగాన్ని
తాను చేరింది ఉప్పునీరైనా
తాదాత్మ్యం పొందాలని

**– సి.నారాయణరెడ్డి**

**మీ**
**శ్రీరామ్**

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
**భగవద్గీత పుట్టిన రోజు**



## గీతాసారం

- క్రమపద్ధతిలో శ్వాసను నియమించడం, విషయాల నుంచి మనసును వెనక్కి మళ్లించడం, నిత్య వస్తువేదో, అనిత్య వస్తువేదో నిరంతరం బుద్ధితో విచారించడం, జపంతో కూడుకున్న ధ్యాననిష్టను సాగించి సర్వ సంకల్పాలను విడిచిపెట్టడం అనే సాధనలను జాగ్రత్తగా అనుష్ఠించాలి.
- భగవద్గీత, విష్ణు సహస్ర నామాలను గానం చేయాలి. ఎల్లప్పుడూ శ్రీమహావిష్ణువు యొక్క రూపాన్ని ధ్యానించాలి. సజ్జన సాంగత్యంలో మనసును నడపాలి. దీనులైన వారికి ధనాన్ని దానం చేయాలి.
- ఆత్మానుభూతిని పొందు. ఎవరైతే తమ మనసును బ్రహతత్త్వమునందే నిలిపి తమను తాము బ్రహ్మగా భావిస్తూ ఉంటారో అటువంటి వారే ఆనందిస్తారు. నీలోనూ, నాలోనూ, ఇతరులలోనూ ఉన్నది ఏకమైన సర్వవ్యాపక చైతన్యమే.
- నీవు బ్రహ్మతత్త్వం (మోక్షం)ను పొందగోరితివా.. అయితే, అంతటా, అన్నివేళలా సమబుద్ధిని కలిగి ఉండు. కోరిక, కోపం, లోభం, భ్రాంతి– వీటిని విడిచిపెట్టిన సాధకుడు 'ఆ పరమాత్మ ను నేనే' అనే సత్యాన్ని దర్శిస్తాడు.



www.telugupatrika.net



www.telugupatrika.net

# చేసేది మనం.. చేయించేది పరమాత్మ

కురుక్షేత్ర యుద్ధం ముగిసింది. దుర్యోధనుడు తొడలు విరిగి.. తన మృత్యువుకై దీనంగా ఎదురుచూస్తున్నాడు. పాండవులు దుర్యోధనుడ్ని ఆ తటాకం వద్దనే వదిలిపెట్టి విజయగర్వంతో తమ రథాలపై తిరుగు ప్రయాణమయ్యారు. బలరాముడు ఒక్కడు మాత్రం దుర్యోధనుడ్ని అధర్మ గధా యుద్ధంతో అంతమొందించారని ఖండిస్తూ మరో దిక్కుకు వెళ్లిపోయాడు.

కురుక్షేత్రం మొత్తం రక్తంతో తడిసి ముద్దయినట్టుగా ఉంది. కనుచూపు మేరలో అన్నీ శవాలే కనిపిస్తున్నాయి. ఎన్నో అక్షౌహిణీల సైన్యం, అశ్వాలు, రథాలు, ఏనుగులు.. అంతా విగతజీవులై పడి ఉన్నాయి. ఆ రోజే మరణించిన శకుని, శల్యాదుల శవాలను తీసుకెళ్లే వారే లేక అనాథల్లా పడి ఉన్నాయి. అవన్నీ చూస్తుంటే అర్జునుడి మనసు విజయోత్సాహంతో ఉప్పొంగిపోతోంది. అప్రయత్నంగా తన మీసాలపై చెయ్యి వేసి దువ్వుకున్నాడు. ఆ తరువాత జరిగింది ఇదీ..

'బావా చూశావా! కౌరవులు ఎలా నశించారో?" అన్నాడు అర్జునుడు ఒకింత గర్వంగా. కృష్ణుడు చిన్నగా నవ్వి ఊరుకున్నాడు. అర్జునుడు తన గాండీవాన్ని ఒకసారి తడుముకున్నాడు. ఒక్కసారి భీష్మ, ద్రోణ, కర్ణాది శత్రువులంతా ఎలా తన అస్త్రాలకు బలైందీ కళ్ల ముందు ఊహించుకున్నాడు. తను జయించాడు. కర్ణుడి వధ అనంతరం ఇక తనను ఎదిరించగల విలుకాడు ఈ భూమ్మీద లేదని అనుకున్నాడు. అన్ని రథాలు రణరంగం మధ్యలో అంపశయ్యపై ఉన్న భీష్ముడి వద్దకు చేరాయి. ధర్మరాజు ఒక్క ఉదుటున రథం కిందకు దూకి భీష్ముడితో ఇలా అన్నాడు–

"పితామహా.. పితామహా.. మేం జయించాం. కౌరవులంతా విగతజీవులయ్యారు".

భీష్ముడు దు:ఖం పొంగుతుండగా కళ్లు మూసుకున్నాడు.

"అలాగా నాయనా! అయితే నూరుగురు కౌరవ సోదరులను చంపేసినట్టేనా?" అన్నాడు బాధగా.

"అవును పితామహా! సుయోధనుడి ఊరువుల (తొడల)ను ఇప్పుడే బద్దలు కొట్టాను. గదా యుద్ధంలో తనకు ఎదురే లేదనుకున్న సుయోధనుడు నా చేతిలో హతుడయ్యాడు. నా ప్రతిజ్ఞలు నెరవేర్చుకున్నాను. ఇక రాజ్యలక్ష్మి మా వశమైంది" అన్నాడు అక్కడే ఉన్న భీముడు.



"కురురాజ్యం ఇప్పుడు పాండవ రాజ్యం అయిందన్నమాట" అన్నాడు భీష్ముడు.

"అవును పితామహా! ఇప్పుడు పాండవుల పరాక్రమాలు ప్రపంచానికి విదితమయ్యాయి" అని బదులిచ్చాడు నకులుడు.

"నాడు కురు రాజ్యసభలో చేసిన ప్రతిజ్ఞలన్నిటినీ అన్నలు నెరవేర్చారు పితామహా!" అన్నాడు సహదేవుడు.



స్వర్గం అంటే మరేంటో కాదు.... ఎప్పుడూ సంతోషంగా ఉండేవారి మనస్సే...



భీష్ముడు నలుదిక్కులా కలియజూశాడు.
"అర్జునా!" అని నెమ్మదిగా పిలిచాడాయన.
"చెప్పండి పితామహా!".
"నీవేమీ చెప్పవేం?" అడిగాడు భీష్ముడు.
"చెప్పేదేముంది పితామహా! నేను గెలిచాను. మిమ్మల్ని పడగొట్టాను. కర్ణుడిని వధించాను. ద్రోణుడిని కూలగొట్టాను. ఇక రాజులమై కురు సామ్రాజ్యాన్ని పరిపాలిస్తాం" అన్నాడు అర్జునుడు.
"మంచిది నాయనా! అవును.. వాసుదేవుడేడీ?" అని భీష్ముడు అనడంతోనే శ్రీకృష్ణుడు ముందుకు వచ్చి భీష్ముడికి నమస్కరించాడు.
"పరంధామా! నాకెందుకయ్యా నమస్కరిస్తావు? ధర్మం పక్షాన నిలిచావు. ఆయుధం పట్టకుండా యుద్ధాన్ని నడిపావు. ఈ గెలుపంతా నీదే ముకుందా! నీకే మేమంతా నమస్కరించాలి" అన్నాడు వినయంగా భీష్ముడు.
ఆ మాటలు వింటూనే అర్జునుడికి కోపం వచ్చింది. ఇదేమిటి గెలుపంతా కృష్ణుడిదేనని అంటున్నాడని అసూయపడ్డాడు.
"యుద్ధం చేసింది నేను. నా ధనుర్విద్యతో ఎంతోమంది సైనికులను మట్టికరిపించాను. ఎంతటి మహావీరులో నేలకొరిగారు. శ్రీకృష్ణుడిని పొగిడితే పొగిడాడు. నా గురించి ఒక్క మాటైనా అన్నాడా తాత" అనుకున్నాడు అర్జునుడు.
అక్కడున్న అందరూ భీష్ముడికి నమస్కరించి తమ గుడారాల వద్దకు చేరారు. అందరూ తమ తమ రథాలు దిగారు. శ్రీకృష్ణుడు మాత్రం తన పార్థసారథి స్థానం నుంచి దిగకుండా అర్జునుడిని కిందకు దిగాలని సైగ చేశాడు. అర్జునుడు కిందకు దిగగానే కృష్ణుడు ఒకసారి రథంపై ఉన్న ధ్వజం వైపు చూశాడు. జెండాపై ఉన్న కపిరాజు హనుమంతుడు ఒక్కసారిగా రథం ముందు నమస్కరిస్తూ నిలుచున్నాడు. కృష్ణుడు చిరునవ్వులు చిందిస్తూ రథం దిగాడు. నెమ్మదిగా ముందుకు వచ్చి రథం వైపు చూసి, తన పిల్లనగ్రోవిని ఎత్తి సైగ చేశాడు.
అంతే.. ఫెళ ఫెళమంటూ రథం కుప్పకూలిపోయింది. రథ చక్రాలు తునాతునకలైపోయాయి. రథాశ్వాలు భీకరంగా అరుస్తూ నేలకొరిగాయి. అందరూ భయకంపితులై చూస్తుండగానే రథం అశ్వాలతో సహా భస్మమైపోయింది.
ఆ భయానకమైన చప్పుడు విని ధర్మరాజు "అర్జునా! అర్జునా!" అంటూ పరుగున వచ్చాడు.
అర్జునుడు తన కళ్లెదుట జరిగింది చూసి భయకంపితుడైపోయాడు. "బావా.. వాసుదేవా!" అంటూ కృష్ణుడి వద్దకు చేరాడు.
"నీకేమీ కాలేదు కదా బావా! ఏమిటిలా జరిగింది?" అంటూ ఆందోళనగా కృష్ణుడిని పరామర్శించాడు.
ఆ మాటలు విన్న కృష్ణుడు చిరునవ్వు నవ్వాడు. పక్కనే ఉన్న హనుమంతుడు గట్టిగా నవ్వాడు.
"ఆంజనేయా! నా కంగారు, ఆందోళన నీకు పరిహాసంగా తోస్తున్నదా?" అన్నాడు అర్జునుడు.
హనుమంతుడు మరింత గట్టిగా నవ్వి అన్నాడు-
"పార్థా! నవ్వక ఏం చేయమంటావు? నిన్ను కాపాడిన పరమాత్ముడిని నువ్వు పరామర్శిస్తుంటే నాకు నవ్వొచ్చింది".
"నన్ను కాపాడాడా?" అన్నాడు అర్జునుడు ఆశ్చర్యంగా.
"అవును అర్జునా! ఈ రథం ఇప్పుడు కూలిపోలేదు. భీష్ముడి బాణాల ధాటికి అప్పుడే నీ రథ చక్రాలు కూలాయి. కర్ణుడి అస్త్రాల బారినపడి నీ అశ్వాలు ఎప్పుడో మరణించాయి. నీ గురువు ద్రోణుడి ఆగ్రహజ్వాలల్లో పడి నీ రథం ఎప్పుడో భస్మమైపోయింది. బ్రహ్మాస్త్ర ధాటికి నీ రథం యావత్తూ అప్పుడే బూడిదైంది" అన్నాడు హనుమంతుడు.
"ఎలా?" అన్నాడు అర్జునుడు అమాయకంగా.
"నీ రథంపై సాక్షాత్తూ ఆదివిష్ణువు ఉన్నాడు. ఆ పరమాత్ముడి ఆజ్ఞ లేక అవన్నీ యుద్ధం ముగిసే వరకు అలాగే ఆగి ఉన్నాయి.
ఇప్పుడు వాసుదేవుడు (కృష్ణుడు) రథం దిగడంతోనే అవన్నీ తమ పని తాము చేశాయి. నీ రథం ముక్కలైంది. నువ్వు గెలిచాను.. గెలిచాను.. అనుకుంటున్న మహావీరుల అస్త్రాలు నీపైన పని చేయలేదంటే కారణం తెలుసా? అవి నిన్ను చేరాలంటే నీ కన్నా ముందు సారథి అయిన ఆ పరంధాముడిని దాటి రావాలి కాబట్టి.. ఆయన అడ్డుకోవడం వల్లే, వాటిని నిలిపి ఉంచడం వల్లే అవేవీ నీ దరికి చేరలేదు".
హనుమంతుడు ఈ మాటలు చెప్పడంతోనే పాండవులకు తమ అజ్ఞానం బోధపడింది. పితామహుడు భీష్ముడు విజయాన్ని శ్రీకృష్ణుడికి ఎందుకు ఆపాదించాడో అర్థమైంది. ఐదుగురూ ఒక్కసారిగా కృష్ణుడి పాదాలపై పడ్డారు.
"పరమాత్మా! మా అజ్ఞానాన్ని మన్నించు తండ్రీ" అన్నాడు అర్జునుడు మనస్ఫూర్తిగా.
శ్రీకృష్ణుడు మళ్లీ మనోహరంగా చిరునవ్వు నవ్వాడు.
పాండవులే కాదు.. మనమూ అంతే!
అంతా మనమే చేశాం.. అంతా మన చేతుల్లోనే ఉందనుకుంటాం. అసలు రహస్యం వేరే ఉంది. చేయించేది, చేసేది అంతా పరమాత్ముడు. మనం కేవలం ఆయన చేతుల్లోని పనిముట్లము మాత్రమే. ఎవరి చేత, ఎప్పుడు ఏం చేయించాలో ఆయనే చేయిస్తాడు. మనం నిమిత్తమాత్రులంగా ఉంటూ ఆయా పనులు చేయడమే అసలు కర్తవ్యం. అలాకాక, గర్వం తలకెత్తితే పాండవుల మాదిరిగానే భంగ పడాల్సి ఉంటుంది.
**మనం చేసే పనికి ఆ పరమాత్ముడి సంకల్పం, సహాయం అవసరం. వాటి సాయంతోనే ఆయా పనుల్లో విజయం సాధించగలం. అంతటి వరకే మన పాత్ర. అదంతా మన వల్లే అనుకుంటే అది మన అజ్ఞానం. ఈ కథ చాటేది అదే.**

www.telugupatrika.net

# దారిచూపే క్రాంతదర్శి

ఆంగ్లమాన క్యాలెండర్ ప్రకారం ఏడాదిలో చివరి నెల, పదకొండవది- డిసెంబర్. ఇది మనకు, తెలుగు పంచాంగం ప్రకారం మార్గశిర మాసం. చైత్రాది మాస పరిగణనలో ఇది తొమ్మిదివ మాసం. డిసెంబర్ నెల కార్తీక - మార్గశిర మాసాల కలయిక. డిసెంబర్ 4వ తేదీ వరకు కార్తీక మాస తిథులు.. ఆపై డిసెంబర్ 5వ తేదీ నుంచి మార్గశిర మాస తిథులు కొనసాగుతాయి. కుమారస్వామి, శ్రీమహావిష్ణువుల పూజలకు ఈ మాసంల ఆటపట్టు. అలాగే ఏకాదశి తిథుల్లోనే పవిత్రమైనదైన ముక్కోటి ఏకాదశి పర్వం కూడా ఈ మాసంలోనే..

www.telugupatrika.net



**2021- డిసెంబర్ 1, బుధవారం, కార్తీక బహుళ ద్వాదశి నుంచి**
**2021- డిసెంబర్ 31, శుక్రవారం, మార్గశిర బహుళ ద్వాదశి వరకు..**

శ్రీప్లవ నామ సంవత్సరం - కార్తీకం - మార్గశిరం - హేమంతరుతువు- దక్షిణాయనం

వెనకటికి ఒకాయన 'మార్గశిరం' అంటే, 'దారి తల' మాసం అని అర్థం చెప్పారట. తెలుగులో కోణంగి అనువాద విధానం అని ఒకటుంది. అందులో ఇలాంటి చమత్కారాలే ఉంటాయి. ఈ విషయాన్ని పక్కనపెడితే, మృగశిర నక్షత్రంతో కూడిన పౌర్ణమి కావడం వల్ల ఈ మాసానికి 'మార్గశిర' మాసం అని పేరు. ఇక, 'అమరం' అనే గ్రంథంలో పేర్కొన్న ప్రకారం.. మృగశిర అనే పేరుకు 'అగ్రహాయణిక' అనే పర్యాయనామం ఉన్నట్లు తెలుస్తోంది. అంటే మనకు గల పన్నెండు మాసాల్లో అతి విశిష్టమైనది, అగ్రగణ్యమైనదని అర్థం. అలాగే, ఒకప్పుడు మనకు సంవత్సరారంభం మార్గశిర మాసంతోనే అయ్యేదట. అందుకే కాబోలు శ్రీకృష్ణుడు గీతాబోధనలో తాను 'మాసానాం మార్గశీర్షోహః' అన్నాడు. అంటే మాసాలలో తాను మార్గశిరాన్ని అని భావం. కాబట్టి ఏ విధంగా చూసినా మార్గశిర మాసం ఉత్కృష్టమైనదనే అర్థమవుతోంది. మార్గశిరంతోనే హేమంత రుతువు ప్రారంభమవుతుంది. దీని మరుసటి మాసం పుష్యమితో కలిపి ఈ రుతువు కొనసాగుతుంది. హేమంత రుతువును భాగవంత దశమ స్కంధంలో వర్ణిస్తూ పోతన గారు- 'గోపమారికలు రేపకడ లేచి, చని, కాళిందీ జలంబులం దోగిజలతీరంబున నిసుమునం గాత్యాయనీ రూపంబు చేసి.. మాస వ్రతంబు సలిపిరి' అని వర్ణించారు. కార్తీక మాసంలో పుట్టిన చలి.. మార్గశిరం నాటికి బాగా పెరుగుతుంది. 'మార్గశిర మాసంలో పుట్టే చలి.. మంటలో పడినా పోద'ని సామెత. గజగజ వణికించే ఈ శీతాకాలపు మాసంలో మన పెద్దలు అందుకు తగిన ఆహార నియమాలను విధించారు. అందుకనుగుణంగా తగిన వ్రతాచరణను నిర్దేశించారు. ఇక, శ్రీమహా విష్ణువుకు ఈ నెలలో విశేష పూజలు నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి వైష్ణవులకు అత్యంత పవిత్రమైనది. కుమారస్వామికి మార్గశిర శుద్ధ షష్ఠి నాడు పూజలందుకుంటాడు. ఈనాటి పూజల పర్వాన్నే ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల్లో సుబ్రహ్మణషష్టిగా వ్యవహరిస్తారు. త్రిమూర్తుల అంశతో జన్మించిన విశ్వగురువు దత్తాత్రేయుని జయంతి తిథి కూడా ఈ మాసంలోనిదే. ఇక, ధనుర్మాసం ప్రారంభమయ్యేది కూడా మార్గశిర మాసంలోనే. ఇంకా మరెన్నో పండుగలకు, పర్వాలకు ప్రసిద్ధమైనది మార్గశిర మాసం. వాటి విశేషాలు తెలుసుకుందాం.





ఎదుటివారి తప్పులను ఎత్తి చూపడం కాదు. నీ తప్పులు నువ్వు తెలుసుకున్నప్పుడు ఎదుగుతావు.






# CUMMING DENTAL SMILES

## CALL TODAY: 770-205-0466

EXCELLENT CUSTOMER SERVICE
AFFORDABLE DENTISTRY
FLEXIBLE PAYMENT PLANS
0% INTEREST FINANCING
EMERGENCIES WELCOME
ACCEPT MOST INSURANCES

REAL SAVINGS, REAL DISCOUNTS
SAVE MONEY ON EVERY PROCEDURE
NO EXCEPTIONS
NO LIMITATIONS
NO WAITING PERIODS
NO CLAIMS TO SUBMIT
NO MAXIMUMS

## WHY US

Gentle, Anxiety Free Care
0% Interest - Free Financing
Payment Plans Offered
Digital X-Rays, Insurance Friendly
Family & Total Dental Care
Emergencies Welcome, Comfortable Visits

## MEMBERSHIP PLAN

## $9/ MONTH

LIMITED TIME OFFER
CANCEL ANYTIME
ASK US HOW MUCH YOU CAN SAVE



Dr. Praveen Gudipati
DMD; MPH; FAGD

**5570 Bethelview road, #700**
**Cumming, GA 30040**
**www.cumming dental smiles.com**

www.telugupatrika.net

## కార్తీక బహుళ ద్వాదశి/మాస శివరాత్రి
### డిసెంబర్ 1, బుధవారం

ఇది డిసెంబర్ నెల ప్రారంభ దినం. ఇది కార్తీక బహుళ ద్వాదశి తిథి. ఈనాడు ప్రదోష వ్రతం ఆచరిస్తారు. అలాగే, ఈనాడు. మాస శివరాత్రి. కార్తీక బహుళ ద్వాదశి యోగీశ్వర ద్వాదశి పర్వదినమని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో రాసిన దాని ప్రకారం తెలుస్తోంది. ఈనాడు గోపూజ చేయాలని అంటారు. అలాగే గోవత్స ద్వాదశి అని కూడా అంటారు. ఈనాడు దూడతో కూడిన ఆవును పూజిస్తే పుణ్యం కలుగుతుందని అంటారు.

## కార్తీక బహుళ త్రయోదశి/ యమదీప దానం
### డిసెంబర్ 2, గురువారం

కార్తిక బహుళ త్రయోదశి నాడు యమదీప దానం చేయాలని, గోత్రిరాత్రి వ్రతం చేయాలని స్మృతి కౌస్తుభం అనే వ్రత గ్రంథంలో ఉంది.

## కార్తీక బహుళ చతుర్దశి/ పుణ్యస్నాన ఫలం
### డిసెంబర్ 3, శుక్రవారం



కార్తిక బహుళ చతుర్దశి నాడు ఏ నదిలో స్నానం చేసినా ఈనాటి స్నానం ఫలప్రదమైనది. యమునా నదిలో స్నానం చేసి యమునికి తర్పణం విడిస్తే మహా పుణ్యం కలుగుతుంది. ఈనాడు చతుర్దశశాక భక్షణ, బ్రహ్మకూర్చ, యమ, జలకృచ్ఛ, కృచ్ఛ మున్నగు వ్రతాలు చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో ఉంది. భౌమవారంతో కూడిన ఈ చతుర్దశిని చిత్రా చతుర్దశి అని కూడా అంటారు. అట్టి చిత్రా చతుర్దశి నాడు శివపూజ చేయాలని తిథి తత్వం అనే గ్రంథంలో ఉంది. విధూదయమప్పుడు తిల తైలంతో స్నానం చేయాలి. అంటే చంద్రోదయ సమయంలో అని అర్థం. చంద్రుడు అస్తమించే సమయంలో ఉల్కాదానం చేయాలి. దినోదయ వేళ స్నానం చేస్తూ అపా మార్గం (ఉత్తరేణి) తల చుట్టూ తిప్పుకోవాలి. స్నానం చేసి యమతర్పణం విడవాలి. ఈనాడు సాయంత్రం కాలం దీపదానం చేయాలి.

## కార్తీక బహుళ అమావాస్య/ గీతా జయంతి (?)
### డిసెంబర్ 4, శనివారం



కార్తిక బహుళ అమావాస్య.. భగవద్గీత పుట్టిన దినమని కొందరు అంటారు. అంటే ఈరోజు గీతా జయంతి. ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు గీతాజయంతి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మార్గశిర శుద్ధ త్రయోదశి నుంచి పుష్య శుద్ధ పాడ్యమి వరకు గల పద్దెనిమిది రోజులు భారత యుద్ధం జరిగిందని, ఆ యుద్ధ ప్రారంభ దినమైన మార్గశిర శుద్ధ త్రయోదశికి రెండు రోజుల ముందుగా మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు భగవద్గీతను శ్రీకృష్ణుడు బోధించాడని అందుచేత ఈనాడు గీతా జయంతి నిర్వహించడం సముచితమని అంటారు. కానీ, మార్గశిర శుద్ధ ఏకాదశి గీతా జనన దినంగా నిర్ధారించి చెప్పడానికి లేదని ఇంకొందరు పండితులు వాదిస్తారు. మహా భారత కాలమానం ప్రకారం.. మాఘ శుద్ధ అష్టమి భీష్మ నిర్యాణ దినం. భీష్ముడు అంపశయ్య మీద యాభై ఎనిమిది (58) రోజులు ఉన్నట్లు భారతంలో స్పష్టంగా ఉంది. భీష్ముడు యుద్ధం చేసింది పది రోజులు. భీష్ముడు మరణించిన మాఘ శుద్ధ అష్టమి నుంచి మొత్తం అరవై ఎనిమిది దినాలు రెండు మాసాల ఎనిమిది రోజులు. దీన్ని వెనక్కి లెక్కిస్తే.. భారత యుద్ధ దినం తెలుతుంది. ఈ గణన ప్రకారం భారత యుద్ధ ప్రారంభ దినం కార్తిక బహుళ అమావాస్య అవుతుంది.

కార్తిక మాసంలో రేవతి నక్షత్రం నాడు శ్రీకృష్ణుడు కౌరవుల వద్దకు రాయబారానికి పయనమై వెళ్లినట్లు భారతంలో ఉంది. కార్తిక పూర్ణిమ నాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడో పూర్వపు నక్షత్రం రేవతి. రేవతి నక్షత్రం నాడు, అనగా శుద్ధ త్రయోదశి అవుతుంది. రాయబారిగా వెళ్లిన శ్రీకృష్ణుడు హస్తినాపురంలో కొద్ది రోజులు ఉన్నాడు. వస్తూ కర్ణుడితో మాట్లాడాడు. ఆ సంభాషణలో శ్రీకృష్ణుడు కర్ణుడితో జ్యేష్ఠా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ఆరంభమవుతుందని తెలిపాడు. దీనిని బట్టి కార్తిక బహుళ అమావాస్యే భారత యుద్ధ ప్రారంభ దినమని నిర్ధారించి చెప్పవచ్చు. భారత యుద్ధ ప్రారంభ సమయంలో అర్జునుడు దు:ఖ పీడితుడు అయ్యాడు. యుద్ధంలో తన బంధువులను వధించడం తన వల్ల కాదని శోకించాడు. ఆ సందర్భంలో కృష్ణుడు అతనికి తత్త్వోపదేశం చేశాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. ఈ ఉపదేశం, యుద్ధ ప్రారంభ దినం కార్తిక బహుళ అమావాస్య నాటి ఉదయమేనని అంటారు.

ఇక, మన తెలుగు పంచాంగాలలో మాత్రం మార్గశిర శుద్ధ ఏకాదశి (డిసెంబర్ 14, 2021) తిథి నాడే గీతా జయంతిగా పేర్కొన్నారు. కాబట్టి గీతా జయంతి ఎప్పుడనే విషయమై ఎక్కడా స్పష్టత లేదు. ఎవరి వాదనలు వారికున్నాయి. కాబట్టి,

www.telugupatrika.net



సహనం కోల్పోయిన వ్యక్తికి సమాజంలో గౌరవం దక్కదు.

పవిత్రమైన గీతా పఠనాన్ని, గీతా జయంతిని ఈ రెండు దినాల్లోనూ, అంటే.. ఇటు కార్తీక బహుళ అమావాస్య (డిసెంబర్ 4, 2021, శనివారం) నాడు, అటు మార్గశిర శుద్ధ ఏకాదశి (డిసెంబర్ 14, 2021, మంగళవారం) నాడు సాగించడం మధ్యేమార్గమని భావించవచ్చు.

### మార్గశిర శుద్ధ పాడ్యమి / చంద్ర దర్శనం
**డిసెంబర్ 5, ఆదివారం**

మార్గశిర శుద్ధ పాడ్యమి తిథి.. మార్గశిర మాస ఆరంభ దినం. అమావాస్యకు ఇది మర్నాడు. చంద్ర దర్శనం ప్రారంభం. ఈనాడు గంగా స్నానం చేస్తే కోటి సూర్య గ్రహణ స్నాన తుల్య ఫలం కలుగుతుందని తిథి తత్వం అనే వ్రత గ్రంథంలో ఉంది. ఈనాడు ధన్య, భద్ర చతుష్టయ వ్రతాలు చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది.

### మార్గశిర శుద్ధ తదియ / చంద్ర దర్శనం
**డిసెంబర్ 6, సోమవారం**

మార్గశిర శుద్ధ తదియ నాడు రంభా తృతీయ వ్రతం చేస్తారని పురుషార్థ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. ఇంకా ఈనాడు ఉమా మహేశ్వర, అనంత తృతీయ, అవియోగ తృతీయ, నామ తృతీయ, ఫలత్యాగ మున్నగు వ్రతాలను ఈనాడు ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో పేర్కొన్నారు.

### మార్గశిర శుద్ధ చతుర్థి /నక్త చతుర్థి
**డిసెంబర్ 7, మంగళవారం**



## ధనుర్మాసం ఆరంభం.. సంక్రాంతికి శ్రీకారం

ధనుర్మాసం ప్రారంభమయ్యేది మార్గశిర మాసంలోనే. దీనినే ధనుస్సంక్రమణం అని అంటారు. ధనుస్సంక్రమణం అంటే ధనుస్సు పట్టడం. అంటే, ఆరంభం. కాబట్టే ధనుర్మాసం అన్నారు. ఇది డిసెంబర్ 16,



2021 నుంచి ప్రారంభమవుతుంది. ధనుర్మాసం సంక్రాంతికి ఆరంభ సూచిక. ధనుర్మాసంలో తెలుగు నాట మహిళలు ఉదయాన్నే లేస్తారు. ముంగిళ్లు తుడిచి కళ్లాపి చల్లి, ముగ్గులు పెట్టి ఆ ముగ్గుల మీద గోమయంతో ముద్దలు చేసి ఉంచుతారు. వాటికి వరిపిండితో, కుంకుమతో బొట్లు పెట్టి పైన పువ్వులు గుచ్చుతారు. వాటిని పూజిస్తారు. ధనుస్సంక్రమణం నాటి నుంచి సంక్రాంతి వరకు నెల రోజుల పాటు ఇళ్ల ముందు ముగ్గులు పెట్టి పెద్ద పండుగ నాడు రథం ముగ్గుతో సాగనంపుతారు. ధనుస్సంక్రమణం నాటి నుంచే హరిదాసులు తెల్లవారుజామునే ఇంటింటికీ హరికీర్తనలు ఆలపిస్తూ తిరుగుతారు. శ్రీ భాగవతంలో ధనుర్మాస వ్రత ప్రస్తావన ఉంది.

మార్గశిర శుద్ధ చతుర్థి నాడు పాపదాన కృచ్ఛ చతుర్థి, వరద చతుర్థి, నక్త చతుర్థి నామాంతరం గల వినాయక చతుర్థి వ్రతాలు చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. పురుషార్థ చింతామణి అనే గ్రంథంలో ఈనాడు ఢుంఢి రాజ పూజ చేయాలనీ, ఆ పూజా కార్యంలో శుక్ల తిలలు ఉపయోగించాలని ఉంది. ఢుంఢి రాజ పూజ అంటే వినాయక పూజే. సాధారణంగా చతుర్థి తిథి గణపతి పూజకు ఉద్దిష్టమైనది.

### మార్గశిర శుద్ధ పంచమి
**డిసెంబర్ 8, బుధవారం**



మార్గశిర శుద్ధ పంచమి తిథి గోదావరి తీర ప్రాంత జిల్లాల్లో నాగపంచమిగా ప్రసిద్ధి. ఈనాడు నాగపూజ చేయాలని స్మృతి కౌస్తుభం అనే వ్రత గ్రంథంలో ఉంది. అలాగే, ఈనాడు శ్రీ పంచమీ వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో ఉంది.

### మార్గశిర శుద్ధ షష్ఠి/సుబ్రహ్మణ్య షష్ఠి
**డిసెంబర్ 9, గురువారం**

మార్గశిర శుద్ధ షష్ఠి సుబ్రహ్మణ్య షష్ఠి తిథి. తెలుగు వారు సుబ్రహ్మణ్య లేదా సుబ్బారాయుడి షష్ఠికి ఉదయాన్నే స్నానం చేసి పరగడుపునే పట్టుబట్టలతో కానీ, తడిబట్టలతో కానీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి వెళ్లి పువ్వులు, పండ్లు, పుట్టలు, పడగలు అర్పించడం ఆచారం. పుట్టలు, పడగలు అర్పించడం నాగపూజా చిహ్నం. గోదావరి ప్రాంత రైతులకు సుబ్బారాయుడి షష్ఠి పెద్ద పండుగ. షష్ఠి వెళ్తే వానలు వెనకపడతాయని నమ్మిక. ఈ రోజుల్లో మబ్బులు దట్టంగా అలముకుంటాయి. కానీ వర్షాలు పడవు. కాబట్టే వానలు కురవని మబ్బులను షష్ఠి మబ్బులని అంటారు. ఇక, తమిళు లు మార్గశిర శుద్ధ షష్ఠిని

www.telugupatrika.net

స్కంద షష్ఠి అంటారు. శివుని రెండో కుమారుడైన సుబ్రహ్మణ్య స్వామిని కొలవడానికి ఉద్దిష్టమైనదీ పండుగ. సుబ్రహ్మణ్య స్వామికే కుమారస్వామి, కార్తికేయుడు, స్కందుడు, షణ్ముఖుడు, షణ్ముఖుడు, గుహుడు తదితర పర్యాయ నామాలు ఉన్నాయి. వీటిని బట్టి ఈ పర్వానికి కుమారషష్ఠి, కార్తికేయ షష్ఠి, గుహ ప్రియావ్రతం అనే పేర్లు ఏర్పడ్డాయి.



తారకుడు అనే రాక్షసుడు ప్రబలుడై దేవతలను పీడిస్తుండే వాడు. అతనితో యుద్ధం చేసి దేవతలు ఓడిపోయారు. దేవతల రాజైన ఇంద్రుడు అప్పుడు బ్రహ్మ సలహా కోరాడు. యోగనిష్ఠలో ఉన్న శివునికి పార్వతితో పెళ్లి చేస్తే వారికి పుట్టే బిడ్డ దేవసేనాని అయి తారకాసురుడిని సంహరిస్తాడని బ్రహ్మ సలహానిచ్చాడు.

అప్పుడు దేవతలు మన్మథుని సహాయంతో శివపార్వతులకు సంధానం చేస్తారు. దీంతో కుమారస్వామి పుడతాడు. ఇది మార్గశిర శుద్ధ షష్ఠి నాడు జరిగింది. పురాణగాథ ఇలా ఉన్నా.. ఇది ప్రధానంగా నాగులకు సంబంధించిన పర్వం. ఈనాడు నాగులను పూజిస్తారు. సంతాన భాగ్యం కోరుకునే వారు సర్పపూజ రూపేణా కుమారస్వామినే ఆరాధిస్తారు. పాములు వ్యవసాయదారులకు వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటాయి. ఎలుకలను తినడం ద్వారా ఇవి పంటలను కాపాడతాయి. అలాగే, చలి ముసురుకునే ఈ కాలంలో పాములు పొలాల్లోని బొరియలు, భూమి అడుగు భాగంలో దాక్కుని ఉంటాయి. వ్యవసాయ సంబంధ పనులు చేసేటపుడు తమకు హాని కలగకూడదనే ఉద్దేశంతో కూడా సుబ్రహ్మణ్య షష్ఠి నాడు రైతులు ఎక్కువగా పువ్వులు, పడగలు సమర్పించి నాగపూజలు చేస్తుంటారు.

మార్గశిర శుద్ధ షష్ఠి తిథి ఇంకా చంపాషష్ఠి, ఫలషష్ఠి, ప్రావారణ షష్ఠి వ్రతాలకు కూడా ప్రతీతమై ఉందని వివిధ వ్రత గ్రంథాలను బట్టి తెలుస్తోంది.

## మార్గశిర శుద్ధ సప్తమి/సూర్యారాధన

### డిసెంబర్ 10, శుక్రవారం



మార్గశిర శుద్ధ సప్తమి నాడు.. నీలమత పురాణంలో పేర్కొన్న ప్రకారం సూర్య పూజ చేయాలి. స్మృతి కౌస్తుభం అనే గ్రంథంలో ఈ తిథిని మిత్ర సప్తమిగా పేర్కొన్నారు. నయనప్రద సప్తమి, శిత సప్తమి, ఉభయ సప్తమి, పుత్రీయ సప్తమి, ద్వాదశ సప్తమి తదితర వ్రతాలు ఈనాడు ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే మరో గ్రంథంలో ఉంది. హేమాద్రి వ్రత ఖండంలో ఈనాడు నందా సప్తమి వ్రతం చేస్తారని ఉంది. ఈ వ్రతానికి నందా జయంతి అనే నామాంతరం ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తానికి సప్తమి తిథి సూర్యారాధనకు సంబంధించినది. ఇవన్నీ సూర్యారాధన వ్రతాలే కావచ్చును.

# లక్ష్మీవారం నోములు



- గురువారాన్ని ఆంధ్ర ప్రాంతంలో కొన్నిచోట్ల లక్ష్మీవారమని వ్యవహరిస్తారు. ఈ కారణంగానే మార్గశిర మాసంలో వచ్చే గురువారాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
- సాధారణంగా లక్ష్మీపూజలు, లక్ష్మీ ఆరాధన శుక్రవారం జరుగుతుంటాయి కదా!. కానీ, మార్గశిరంలోని గురువారాల్లో లక్ష్మీదేవిని ఆరాధించడం కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది.
- కొత్తగా వివాహమైన అమ్మాయిలు ఏ కారణం చేతనైనా శ్రావణ శుక్రవారం నోములు చేయలేకపోతే మార్గశిర మాసంలోని లక్ష్మీవారాలు నోచడం ఆనవాయితీగా ఉంది. ఈ కారణంగానే కోస్తా ప్రాంతంలో గురువారాన్ని లక్ష్మీవారంగానూ వ్యవహరిస్తారు.
- మామూలు లక్ష్మీవారాల్లో కంటే మార్గశిర లక్ష్మి(గురు)వారాల్లో లక్ష్మీవ్రతం చేయడం మరింత పుణ్యప్రదమని మరికొందరి విశ్వాసం.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో గల కనక మహాలక్ష్మి ఆలయంలో మార్గశిర మాసంలో వచ్చే గురువారాల్లో విశేష పూజాదికాలు జరుగుతాయి.
- మార్గశిర మాసపు గురువారం రోజుల్లో స్త్రీలు ప్రత్యేక నోములు నోస్తారు. వ్రతాలు చేపడతారు.

www.telugupatrika.net



కాలం కంటే విలువైనది ఏదీలేదు. దాన్ని దుర్వినియోగం చెయ్యకూడదు.

BIRYANI'S PLACE
INDIAN GRILL AND BAR

# BIRYANI
*in Sandy Springs*



DINE • TAKE OUT • ORDER ONLINE • CATERING

**Visit Now: www.biryanisplace.com**

Reach Us: 6115, Peachtree Dunwoody Rd, Sandy Spring
GA USA - 30328, Call Us: +1 470-275-3779

www.telugupatrika.net

# మార్గశిరం.. అన్నీ విశేషాలే!

◈ మార్గశిర మాసంలో మొదటి తిథి- మార్గశిర శుద్ధ పాడ్యమి. ఈ తిథి మొదలు



మాసం చివరి తిథి అయిన మార్గశిర బహుళ అమావాస్య వరకు వచ్చే దాదాపు అన్ని తిథులు ఎన్నో వ్రతాలకు, ఆధ్యాత్మిక సాధనలకు అనుగుణమైనవని, అనువైనవని ప్రతీతి పొందాయి.

◈ భగవద్గీత పుట్టిన మాసం మార్గశిరంలోనేనని ప్రతీతి. మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు గీతా జయంతిని నిర్వహిస్తారు.

◈ దత్తాత్రేయుని జననం మార్గశిర శుద్ధ పౌర్ణమి తిథి నాడే.

◈ మార్గశిర శుద్ధ షష్ఠి నాడు సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు నిర్వహిస్తారు. కుమారస్వామి ఈనాడు విశేష పూజలు అందుకుంటాడు.

◈ మార్గశిర శుద్ధ ఏకాదశి.. మొత్తం ఏకాదశి తిథుల్లోనే విశేషమైనది. ఈనాడు చిన్నాపెద్దా అన్ని ఆలయాల్లోనూ విష్ణువును ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటారు.

## మార్గశిర శుద్ధ అష్టమి/కాలభైరవాష్టమి

**డిసెంబర్ 11, శనివారం**

అష్టమి తిథి అటు దుర్గాపూజుకు, ఇటు కాలభైరవుని పూజకు ప్రతీతి. మార్గశిర శుద్ధ అష్టమి కాలభైరవాష్టమిగానే ఆచరణలో ఉంది. దీనినే కాలాష్టమి అని కూడా అంటారు. ఇంకా మహేశ్వరాష్టమి, సౌమ్యాష్టమి, ప్రథమాష్టమి, భద్రాష్టమి, భీష్మాష్టమి, దుర్గాష్టమి, అన్నపూర్ణాష్టమి తదితర పేర్లు కాలాష్టమికి ఉన్నాయి.

ఒకసారి బ్రహ్మకు, ఈశ్వరుడికి తమ మహిమ విషయంలో తగవు వచ్చింది. ఆ



సందర్భంలో బ్రహ్మదేవుని మధ్యమ ముఖం శివుడిని తూలనాడింది. శివుడికి పట్టరాని కోపం వచ్చింది. అప్పుడాయన కాలభైరవుడిని పుట్టించాడు. ఆనాడు మార్గశిర శుద్ధ అష్టమి. అలా పుట్టిన కాలభైరవుడు తాను చేయాల్సిన పని ఏమిటని శివుడిని అడిగాడు. బ్రహ్మ తల నరికివేయాలని శివుడు ఆజ్ఞాపించాడు. కాలభైరవుడు అలాగే చేశాడు. దీంతో కాలభైరవునికి బ్రహ్మహత్య పాతకం పట్టుకుంది. ఈ పాపం పోవడానికి తాను నరికిన బ్రహ్మ తల కపాలం పట్టుకుని తీర్థయాత్రలు చేయాలని శివుడు సూచించాడు. కాలభైరవుడు ఆ విధంగా చేశాడు. చివరకు కాశికాపురిలో కాలభైరవునికి బ్రహ్మహత్యా పాతకం పోయింది. అందుచేత కాలభైరవుడు కాశీ నగరంలో స్థిరపడిపోయాడు. అప్పుడు శివుడు అతనితో ఇలా అన్నాడు- 'నా కోసం నువ్వు చాలా కష్టపడ్డావు. ఇక నీవు ఇక్కడే ఉండిపో. కాశీకి వచ్చిన ప్రతి వారు ముందు నిన్ను సేవించిన తరువాతే నన్ను అర్చించాలి'. ఇప్పటికీ ఆ సంప్రదాయం నిలిచి ఉంది. కాశీలో ముందుగా కాలభైరవ పూజ చేయడమే కాకుండా ఇంటికి వచ్చాక కాశీ సంతర్పణకు ముందుగా కాలభైరవ సంతర్పణ కూడా చేస్తారు. నీలకంఠ యాప్సితార్థదాయకుడైన ఈ కాలభైరవుడిని 'కాశికా పురాధినాథ కాలభైరవం భజే' అనే మకుటంతో ఎనిమిది శ్లోకాలతో శ్రీ మచ్ఛంకర భగవత్పాదాచార్యులు (ఆది శంకరాచార్యులు) స్తుతించిన స్తోత్రం మన భారతీయ ఆధ్యాత్మిక సాహిత్యంలో తిరుగులేనిది.

## మార్గశిర శుద్ధ నవమి/త్రివిక్రమ త్రిరాత్ర వ్రతం

**డిసెంబర్ 12, ఆదివారం**

మార్గశిర శుద్ధ అష్టమి నాడు త్రివిక్రమ త్రిరాత్ర వ్రతం ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో ఉంది. ఈనాడు దేవీపూజ చేయాలని పురుషార్థ చింతామణిలో ఉంది.

## మార్గశిర శుద్ధ దశమి/ధర్మ వ్రతం

**డిసెంబర్ 13, సోమవారం**

మార్గశిర శుద్ధ దశమి నాడు పదార్థ వ్రతం, ధర్మ వ్రతం వంటివి ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. ఆరోగ్య వ్రతం ఆచరించాలని మరికొన్ని వ్రత గ్రంథాలలో ఉంది. ఆరోగ్య వ్రతం ఆచరించే వారు ఒంటిపూట భోజనం చేయాలి. ఈ వ్రతం చేసిన వారు ఈ లోకంలోనే ఆరోగ్యం పొందుతారని ప్రతీతి.

## మార్గశిర శుద్ధ ఏకాదశి/ ముక్కోటి ఏకాదశి

**డిసెంబర్ 14, మంగళవారం**

మార్గశిర మాసంలో వచ్చే విశిష్ట రోజుల్లో ఇదే పరమ విశిష్టమైనది. ఈనాడు ముక్కోటి ఏకాదశి పర్వం. దీనినే మోక్షదైకాదశి, వైకుంఠ

www.telugupatrika.net



ధర్మానికి, దేశానికి ఉపయోగపడని శరీరము, ధనము ఎంత పెరిగినా వృథా !

# SDK INSURANCE

**AN ALL ENCOMPASSING SOLUTION TO YOUR EVERY INSURANCE NEED.**



Insurance Companies We are Affiliated with + More

HUMANA, MassMutual, Transamerica, Protective, Anthem, Banner Life, UnitedHealthcare, Lincoln Financial Group, aetna, Kaiser Permanente, Athene, SBLI, AIG, ambetter, Prudential, PennMutual, Nationwide, Guardian, American National, New York Life

**Health | Life | Disability | Medicare | Vision | Long Term Care | Dental**

Serving Families, Small Business, and Professionals for their Insurance Needs since 1986.

## Call Sunil Sachdeva at 678-521-8484

www.sdkinsurance.com | sunil@sdkinsurance.com | renu@sdkinsurance.com

# LET US HELP PROTECT YOUR DREAMS.



**Kaushalkumar Thakkar, Agent**
5400 Lawrenceville Hwy, Suite A
Lilburn, GA 30047
Bus: (770) 280-4340
Mobile: 404.933.7262
Fax: 855.823.8170
kthakkar@amfam.com

**Mittal Thakkar, Agency**
Branch Manager
for Kaushal Thakkar, Agent
875 Oak Rd Ste 105
Lawrenceville, GA 30044
Bus: (770) 280-4340

AMERICAN FAMILY INSURANCE

24-HOUR CLAIMS REPORTING & CUSTOMER SERVICE 1-800-MYAMFAM (692-6326)

HOME | AUTO | LIFE | BUSINESS | FARM & RANCH AMFAM.COM

American Family Mutual Insurance Company, S.I. and Its Operating Companies, American Family Insurance Company, American Family Life Insurance Company, 6000 American Parkway, Madison, WI 53783 010996 – Rev. 7/17 ©2015 – 6978353

Om Sri Maha Ganapathaye Namaha



# Hindu Priest

## Phanikumar K. Pidaparthi

Working as Freelance Priest
Available for all Poojas

**Cell: 404-944-6366**
**Ph:770-994-1754**
E-mail: phanik71@gmail.com

Well Experienced, Knowledgeable about Hindu Traditional Values and can explain about Poojas. Serving in & out of Georgia, and living in Cumming-GA. Fluent in English, Telugu and Tamil

**Ganapathy Homam, Navagraha Homam, Ayushya Homam, Sudarshana Homam Gruhapravesham (New House Pooja),**

All Functions can be performed professionally up to your Satisfaction. God bless all.
May everyone be with, full of Courage, Compassion, Grace, Love, Mercy and Forgiveness.

*May the blessings of the Lord be always with you and your family. Thank you all*


www.telugupatrika.net

ఏకాదశి, పుత్రదైకాదశి, సౌఖ్యదైకాదశి అనే పేర్లతోనూ వ్యవహరిస్తారు. ఇక గీతా జయంతి కూడా ఈనాడేనని అంటారు. ఆధ్యాత్మికత, శాస్త్రీయతల కలయికకు ప్రతీకగా నిలిచే పర్వదినమిది. దక్షిణాయన పుణ్యకాలం పూర్తవుతూ, ఉత్తరాయణం సమీపించే సంధికాలంలో వచ్చే ఏకాదశి ఇది. మనకు గల ఇరవై నాలుగు ఏకాదశు ల్లో ఇది అత్యంత పవిత్రమైనది. శ్రీ మహా విష్ణువు యోగనిద్ర నుంచి మేల్కొని భక్తులకు దర్శనమిచ్చే అపూర్వ సందర్భం ఈ ఏకాదశి పర్వం.

## తండ్రికి నరకబాధ తప్పించిన రాజు

వైఖానసుడు అని ఒకరాజు. ఆయనకు ఒకనాడు తన తండ్రి నరకంలోనే ఉండిపోయి యమ యాతనలు పడుతున్నట్టు కల వచ్చింది. దీంతో ఆయన మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు ఉపవాసాది నియమాలతో వ్రతం చేశాడు. ఈ వ్రత ఫలితంగా అతని తండ్రి నరక లోకం నుంచి స్వర్గలోకానికి వెళ్లాడు. ఇట్లు తండ్రికి మోక్షం ఇప్పించిన ఏకాదశి కావడం చేత దీనిని మోక్షదైకాదశి అనే పేరు కూడా ఉంది. ఈనాడు ఏకాదశి వ్రతాన్ని ఆచరించే వారికి జనన మరణ రహితమైన మోక్షప్రాప్తి కలుగుతుందని చెబుతారు.

## ప్రతి నెలా రెండు ఏకాదశులు

మన పూర్వీకులు ఏడాదిని రెండు ఆయనాలుగా, పన్నెండు మాసాలుగా విభజించారు. ప్రతి మాసంలో రెండు పక్షాలు వస్తాయి. అంటే ప్రతి నెల రెండుసార్లు ఏకాదశి తిథి వస్తుంది. ఇలా ఏడాదికి ఇరవై నాలుగు ఏకాదశులు.. ఒక్కో దానికి ఒక్కో విశిష్టత. కానీ, వీటన్నిటిలో అత్యంత పవిత్రంగా భావించేది వైకుంఠ ఏకాదశి. ధనుర్మాసంలోని శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారు. తెలుగు వారు అన్ని

## వ్యవహారాలకు గురువారం మంచిది కాదా?

లోక వ్యవహారాలకు గురువారం అంత మంచిది కాదనే పోకడ ఉంది. ఈనాడు తెలుగు రాష్ట్రాలలో భూ సంబంధ కార్యకలాపాలు, ఇతర కార్యక్రమాల ప్రారంభించరు. అయితే మార్గశిర మాసంలోని గురువారాలు ఇందుకు అతీతం. మార్గశిరంలో వచ్చే గురు(లక్ష్మీ)వారాలు మరీ విశేషమైనవని అంటారు. మామూలు లక్ష్మివారాల్లో కంటే మార్గశిర లక్ష్మివారాల్లో లక్ష్మీవ్రతం చేయడం మరింత పుణ్యప్రదమని ఒడిస్సా వాసుల విశ్వాసం.

- కార్తిక మాసంలో సోమవారాలు, మాఘ మాసంలో ఆదివారాలు, శ్రావణ మాసంలో మంగళ, శుక్ర, శనివారాలు శు భమైనవని ప్రతీతి.
- వారంలోని ఏడు రోజుల్లో ఐదు రోజులు ఇలా మహిమాన్వితమైనవిగా గుర్తింపు పొందితే, బుధ, గురువారాలు మాత్రం ఏ మాసంతో సంబంధం లేకుండా ఉన్నాయి.
- **మార్గశిరంలోని గురువారం లక్ష్మీవారమని ప్రసిద్ధి. అలాగే, ఏడాది పొడవునా తిరుపతిలో శ్రీనివాసుడికి ప్రతి గురువారం నాడే పూలంగి సేవ జరుగుతుంది. ఆనాడు స్వామి వారి అలంకరణగా ఉన్న ఆభరణాలన్నిటినీ తీసివేసి, పుష్పాలతోనే శ్రీవారిని అలంకరిస్తారు. ఆ రాత్రి స్వామి ఎడమ చేతిలో సూర్య కటారిని ఉంచుతారు. శు క్రవారం ఉదయాన్నే కటారిని, ఆ పూలంగిని తీసివేస్తారు. తిరుపతిలో ఇంతటి మహిమాన్వితమైన గురువారం లోకం పోకడలో మాత్రం 'వ్యవహారాలకు మంచిది కాద'నే ఆచారం ఉంది.**
- ప్రతి గురువారం షిర్డీ సాయినాథుని మందిరాలు హారతి ప్రార్థనలతో ఆధ్యాత్మికతను సంతరించుకుంటాయి.
- బుధవారం నాడు పుట్టాడని చెప్పే దత్తాత్రేయునికి గురువారం ప్రీతికరమైనదనే సంప్రదాయం కూడా ఆచారంలో ఉంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలోని లక్ష్మీనర్సింహ స్వామి వారి విగ్రహాన్ని గురువారం నాడే ప్రతిష్ఠించారని అంటారు.

పండుగలను చాంద్రమానంలో ఆచరించినప్పటికీ ఈ ఏకాదశిని మాత్రం సౌరమానం ప్రకారం జరుపుకుంటారు.



## తొలి ఏకాదశి నాడు నిద్రించి.. ఈ ఏకాదశికి మేల్కొని..

ఆషాఢ శుద్ధ ఏకాదశి మనకు తొలి ఏకాదశి. ఈనాడు మహా విష్ణువు యోగనిద్రలోకి వెళ్తాడు. ఈ ఏకాదశి నాడు పీఠాధిపతులు, సన్యాసాశ్రమంలో ఉన్న వారు చాతుర్మాస్య వ్రతదీక్ష చేపడతారు. తొలి ఏకాదశినే శయన ఏకాదశి అని కూడా అంటారు. విష్ణువు ఈ నాటి నుంచి యోగనిద్రలోకి వెళ్తాడు కాబట్టే దీనికి శయన ఏకాదశి అనే పేరు వచ్చింది. దీనికి నాలుగు నెలల తరువాత విష్ణువు యోగనిద్ర నుంచి మేల్కొంటాడు. అలా మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు నిద్ర మేల్కొన్న విష్ణువును ఉత్తర ద్వారం నుంచి ముక్కోటి దేవతలు

www.telugupatrika.net



అవివేకం మనల్ని మందలిస్తుంది. జ్ఞానం మనల్ని అందులోంచి విడిపిస్తుంది.






# LOOKING FOR YOUR DREAM HOME?

## Please call me to understand my best value offerings to buy or sell your home.

## About me

- Getting the best deal out of a real estate transaction, be it identifying a dream home or managing a hard-earned investment, is my passion.
- I have been successfully investing in residential & commercial properties for several years. My success in real estate investments has urged me to become a real estate agent with the only objective to benefit my clients from my experience of getting a best deal.
- I have been in the corporate services industry serving both internal and external customers for more than 25 years. I have always strived for 100% customer satisfaction by putting them in front of everything else.
- I strive to bring the same values to my real estate business. I personally guarantee that your valued trust in me will only grow stronger on closing a deal and you would have earned a lifetime friend in the real estate business.

## My Services

- ✔ Identify your dream home
- ✔ Selling your home for the best value
- ✔ Strategies to invest in income producing properties in line with your long-term goals & risk potential
- ✔ Residential leasing

AllTrust Realty

2475 Northwinds Pkwy #200, Alpharetta, GA 30009

**Email :sreddy@homesbysr.com**

**O: 678 671-6616 Cell : 770 299-9287**



www.telugupatrika.net

దర్శించుకుని తరిస్తారు. అదే వైకుంఠ లేదా ముక్కోటి లేదా మోక్షద ఏకాదశి. ఇది ధనుర్మాసంలో వస్తుంది. సూర్యుడు వృశ్చిక రాశి నుంచి ధనూ రాశిలోకి ప్రవేశించే సమయం వరకూ ధనుర్మాసంగా పరిగణిస్తారు. ధనుర్మాసం 30 రోజులు. ఇది మార్గశిర, పుష్య మాసాల్లో విస్తరించి ఉంటుంది. ధనుర్మాస కాలం ఎంతో పుణ్యప్రదమైనదనీ, విష్ణువును ఈ మాసంలో ప్రత్యేకించి వైకుంఠ ఏకాదశి నాడు పూజించడం విశేషమైందని అంటారు. శ్రీ మహా విష్ణువుకు సూర్యచంద్రులు దక్షిణ, వామ నేత్రాలు. ఒకటి తేజస్సు, మరొకటి ఆహ్లాదం అందిస్తాయి. నేత్రాలు వేరైనా స్వామి కాంతితత్త్వం ఒక్కటేనన్న మహా తత్త్వాన్ని ఈ పర్వం విశదపరుస్తుంది.

## వైకుంఠ ఏకాదశి అని ఎందుకు పేరు?

'కుంఠ' అంటే కొరత కలది అని అర్థం. వైకుంఠ అంటే ఏ కొరతా లేనిదని భావం. అటువంటి వైకుంఠం శ్రీ మహా విష్ణువు లక్ష్మీదేవితో కూడి ఉండే నివాసం. విష్ణువు ఆ నివాసంలో లక్ష్మీదేవితో శేషశయ్యపై నివసిస్తాడు. త్రేతాయుగంలో రావణుని బాధలకు తాళలేక దేవతలు బ్రహ్మతో సహా వైకుంఠానికి వచ్చిన హరి దర్శనం చేసుకున్నారు. వారికి ఏకాదశియే ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశం కల్పించి మార్గదర్శి కావడం చేత వైకుంఠ ఏకాదశి అనే పేరు వచ్చిందని అంటారు.

## ఏకాదశి దేవి తిథి ఆవిర్భావం

ఏకాదశి దేవి కార్తిక బహుళ ఏకాదశి తిథి నాడే ఆవిర్భవించిందని ప్రతీతి. కాబట్టే కార్తీక బహుళ ఏకాదశి తిథిని ఉత్పత్త్యైకాదశి అనీ అంటారు. కృతయుగంలో తాళజంఘుడనే రాక్షసుడు ఉండేవాడు. అతను బ్రహ్మ సముద్భవుడు. అతని కొడుకు మురాసురుడు. మురాసురుడు పోటుకు మగడై ఇంద్రాది దేవతలను, శివుడిని, బ్రహ్మను ఓడించాడు. వారంతా పరుగెత్తుకుపోయి విష్ణువు శరణజొచ్చారు. అప్పుడు విష్ణువు వెయ్యి సంవత్సరాల పాటు మురాసురునితో ద్వంద్వ యుద్ధం చేశాడు. ఇక మీదట అతనితో పోరాడలేక అలసిపోయిన విష్ణువు.. సింహవతి అనే పేరు గల గుహలో దాక్కున్నాడు. అలసట తీర్చు,కుని ఈసారి మురాసురుడిని చంపడానికి గట్టిగా సంకల్పించుకున్నాడు. ఆ సంకల్ప బలం చేత విష్ణువు శరీరం నుంచి ఒక కన్యక పుట్టింది. అంతలో అక్కడికి మురాసురుడు



వచ్చాడు. వాడితో ఆ కన్య యుద్ధం చేసి వాడిని సంహరించింది. అందుకు ప్రీతుడై విష్ణుడు ఆమె పేరు అడిగి, ఆమెను మూడు వరాలు కోరుకొమ్మన్నాడు. దీంతో ఆ కన్య ఇలా చెప్పింది–

1. నేను ఎల్లప్పుడూ మీకు ప్రియురాలిగా ఉండాలి.

2. అన్ని తిథుల్లోనూ నాకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి.

3. నా తిథి నాడు ఉపవసించి మిమ్మల్ని ఉపాసించే వారికి మోక్షం ప్రసాదించాలి.

ఈ మూడు వరాలను ఆమెకు విష్ణువు ఇచ్చాడు. ఏకాదశి వ్రతానికి ఇదే ఆరంభం.

మరొక కథ ప్రకారం.. మధుకైటభులను మహా విష్ణువు సంహరించగా, వారు దివ్య రూపాలను, దివ్య జ్ఞానాన్ని పొంది వైకుంఠాన్ని నిర్మించి, 'దేవా! ఏకాదశి వ్రతం నాడు ఉపవాసం ఉంది, ఉత్తర మార్గం ద్వారా నిన్ను దర్శించే వారికి మోక్షం ప్రసాదించాలి' అని అర్థిస్తూ, వారిద్దరూ ఆ విధంగా చేశారు. ఆ కారణంగా వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనం చేస్తే మోక్షం లభిస్తుంది. ఆ కారణంగా ఈ ఏకాదశి తిథిని మోక్షద ఏకాదశి అనీ అంటారు.

## ఈ ఏకాదశికి ఉపవాసం ఉంటే చాలు..

ప్రతి నెలా వచ్చే ఏకాదశుల్లో ఉపవాసం చేయలేని వారు కనీసం ఈ వైకుంఠ ఏకాదశి నాడైనా వ్రతం ఆచరించాలి. ఈ రోజున ప్రాతకాలంలోనే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి ఇంట్లోని దేవుని గదిలో దీపారాధన చేసి విష్ణు భగవానుడిని ఆరాధించాలి. అవకాశం ఉంటే తామరవత్తులు, నెయ్యి లేదా కొబ్బరినూనెతో దీపారాధన చేయాలి. తులసి, బిల్వదళం, జాజిపూలు, సంపెంగలతో విష్ణువును ఆరాధించాలి. అనంతరం **'ఓం నమో నారాయణాయ నమః'** లేదా మరేదైనా విష్ణు నామాన్ని జపించాలి. ఈ ఏకాదశి నాడు ఉపవాసం ఉండాలనుకునే వారు తమ తమ శరీర్ధర్మాలను బట్టి ముందు రోజు రాత్రి, అంటే దశమి నాటి రాత్రి కేవలం అల్పాహారం తీసుకోవాలి. ఏకాదశి నాడు పూర్తిగా ఆహారం తీసుకోకుండా ఉండాలి. ద్వాదశి నాడు పారణం చేయాలి. అంటే ఏకాదశి మర్నాడు ఉదయమే నిద్రలేచి పూజాదికాలు పూర్తి చేసుకుని దేవునికి నైవేద్యాన్ని సమర్పించి, వెంటనే భోజనం చేయాలి. అవకాశం ఉంటే ఎవరినైనా భోజనానికి ఆహ్వానించి అర్ఘ్యపాదాలు ఇచ్చి అతిథితో కలిసి భోజనం చేసే విశేషమని అంటారు.

www.telugupatrika.net



"జీవితంలో భయంలేకుండా ఆత్మవిశ్వాసం ఉన్నవారు గొప్ప విజయాలు సాధించగలరు !!"

EXEL
INSURANCE & FINANCIAL SERVICES

Save up to
25%



Auto
Home
Business
Workers' Comp
Life
Financial

If you are thinking about finding an insurance coverage to protect things that are most valuable to you such as: cars, homes, business or even your family, we are here for you.

**We are Independent Agency,** representing many well-known insurance companies. We will help you to search for the best possible rates for your coverages.

Our diligent agents will always give you a **fastest, free and no obligation quote**.

## THAI CHANG AGENCY

**3980 Peachtree Industrial Blvd,**
**Ste 100 & 200,**
**Duluth, GA 30096**
**Office:** *678-205-0333*
**Website:** *www.exelservicesinc.com*

*We serve in:* ***GA, AL, NC, SC, TN, TX.***

TRAVELERS
PROGRESSIVE
Allstate
EMPLOYERS
Safeco Insurance
HERITAGE INSURANCE
Nationwide
THE HARTFORD
THE MAIN STREET AMERICA GROUP
MERCURY INSURANCE
Berkshire Hathaway GUARD Insurance Companies


www.telugupatrika.net

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |













**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA

www.telugupatrika.net

అలాగే, ద్వాదశి రాత్రి కేవలం అల్పాహారం మాత్రమే తీసుకోవాలి. బ్రహ్మ వరంతో మురాసురుడు అనే రాక్షసుడు ఏకాదశి నాడు ఎవరైతే ఆహారం తీసుకుంటారో వారి ఆహారం నుంచి వచ్చిన శక్తిని తనకు ఆహారం (శక్తి)గా పొందేలా వరం పొందాడు. కాబట్టి ఏకాదశి నాడు తీసుకున్న ఆహారం రాక్షసుడికి వెళ్తుంది. కాబట్టి ఈనాడు ఉపవాసం చేయాలని పురాణాల్లో ఉంది.

## ఉపవాసం ఎలా చేయాలి?

ఉపవాసం అంటే భగవంతునికి దగ్గరగా ఉండటం. కేవలం నిరాహారంగా ఉండటం మాత్రమే ఉపవాసం అనిపించుకోదు. విష్ణు నామ పారాయణం, భజనలు, కీర్తనలు.. ఇలా ఏదో విధంగా దేవుడికి దగ్గరగా ఆ రోజంతా గడపాలి. సమీపంలోని విష్ణువాలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకోవాలి. అవకాశం ఉంటే పేదలకు దానధర్మాలు చేయాలి. శరీరం సహకరించని వారు, లౌకిక అవసరాలతో ఉపవాసం చేయలేని వారు కనీసం ఆ



రోజంతా భగవన్నామ స్మరణతో తమ దైనందిన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవచ్చని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ విధంగా చేయడం వల్ల 12 రకాల ప్రయోజనాలు ఉంటాయని అంటారు. ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మనసు.. మొత్తం పదకొండింటిని భగవంతునికి సమర్పించాలి. వీటిని బుద్ధితో ఒకటిగా చేయడమే శుద్ధత్వం. అదే ఏకాదశి వ్రతం. పుత్రద ఏకాదశి అనే పేరొలా వచ్చిందంటే.. వైకుంఠ ఏకాదశినే 'పుత్రద ఏకాదశి' అని కూడా అంటారు. సంతానం లేని వారు ఆనాడు ఉపవాసంతో పాటు విష్ణువును పూజిస్తే సంతానం కలుగుతుందని విశ్వాసం. భద్రావతి రాజ్యాన్ని పరిపాలించిన సుకేత మహారాజు భార్య శైవ్యతో కలిసి విష్ణువును ఏకాదశి నాడు మునులు పూజిస్తున్న విషయాన్ని తెలుసుకుని తానూ ఆచరించి సంతానాన్ని పొందాడు. అలా వైకుంఠ ఏకాదశికి పుత్రద ఏకాదశి అనే పేరు వచ్చింది. ఇక, ముక్కోటి దేవతలు మార్గశిర శుద్ధ ఏకాదశి నాడే విష్ణువును దర్శించుకుంటారు కాబట్టి ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చింది.

## దేవతలకు బ్రాహ్మీ ముహూర్తం.. ధనుర్మాసం

ధనుర్మాసమంతా ముఖ్యం అమ్మాయిలకు ఉత్సాహాన్నిస్తుంది. వేకువనే లేచి, ఇంటి ముందు కళ్లాపి చల్లి, రంగవల్లులపై గొబ్బెమ్మల్ని అలంకరించి గొబ్బి పాటలు పాడతారు. ఇళ్ల ముందు పోటీపడి ముగ్గుల్ని అలంకరిస్తారు. అవెంత అందంగా వచ్చాయో చూసుకుని మురిసిపోతారు. ఇక, ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ ముహూర్తం. ఆ సమయంలో విష్ణుమూర్తిని దర్శిస్తారు. ముక్కోటి దేవతలు ఆయనను ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటారు (డిసెంబర్ 16: ధనుర్మాస పూజ, ధనుస్సంక్రమణం ప్రారంభం).



## మార్గశిర శుద్ధ ద్వాదశి/హనుమద్వ్రతం/శ్రీవారి పుష్కరిణి తీర్థ వ్రతం/మత్స్య ద్వాదశి

**డిసెంబర్ 15, బుధవారం**

మార్గశిర శుద్ధ ద్వాదశి తిథి.. మత్స్య ద్వాదశి, రాజ్య ద్వాదశి, సునామ ద్వాదశి, తారకా ద్వాదశి, అపరా ద్వాదశి, నామ ద్వాదశి, శుభ ద్వాదశి, అఖండ ద్వాదశిగా ప్రసిద్ధమై ఉంది. ఈనాడు దశావతార వ్రతం, సాధ్య వ్రతం, ద్వాదశాదిత్య వ్రతం వంటివి ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. హనుమద్వ్రతం చేస్తారని మరో వ్రత గ్రంథంలో ఉంది. వీటన్నిటిని బట్టి ఇది ఒక గొప్ప పర్వదినంగా భావించాలి. తెలుగు వారి ఇలవేల్పు అయిన తిరుమల తిరుపతి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి వారి పుష్కరిణికి ఈనాడు తీర్థ దినం. భూలోకంలో మూడు కోట్ల తీర్థ రాజాలు ఉన్నాయి. ఆ తీర్థాలన్నీ మార్గశీర్ష శుద్ధ ద్వాదశి నాడు అరుణోదయ కాలాన తిరుపతి కొండ మీద స్వామి పుష్కరిణిలో ప్రవేశిస్తాయని పురాణ వచనం. ఆనాడు అక్కడ స్నానం చేయడం వల్ల గొప్ప ఫలితం ఉంటుంది.

## మార్గశిర శుద్ధ త్రయోదశి

**డిసెంబర్ 16, గురువారం**

మార్గశిర శుద్ధ త్రయోదశి నుంచి ధనుస్సంక్రమణ కాలం. సంక్రాంతికి నెల పట్టడం అనే ప్రక్రియ ఈనాటి నుంచే ఆరంభమవుతుంది. అంటే, ఈ రోజు నుంచి సంక్రాంతి వరకు ఇంటి ముందు ముగ్గులు

www.telugupatrika.net



నిన్ను నీవు జయిస్తే, విశ్వమంతా నీకు స్వాధీనమవుతుంది.

వేస్తారు. ధనుర్మాస పూజలు ప్రారంభమవుతాయి. ఇక తిథులను అనుసరించి, ఈనాడు అనంగ త్రయోదశీ వ్రతం ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో ఉంది. ఈనాడు గోదావరి తీర



ప్రాంతాలలో హనుమజ్జయంతిని నిర్వహించే సంప్రదాయం ఉంది.

## మార్గశిర శుద్ధ చతుర్దశి/ దత్తాత్రేయ జయంతి

**డిసెంబర్ 17/18, శుక్ర/శనివారం**

మార్గశిర శుద్ధ చతుర్దశి ఘడియలు డిసెంబర్ 17, 18 తేదీలలో, శుక్ర, శనివారాలలో కొనసాగుతున్నాయి. ఈనాడు దత్తాత్రేయ జయంతి దినం. అలాగే చాంద్రాయణ వ్రతం చేయాలని కొన్ని వ్రత గ్రంథాలలో ఉంది. ఈనాడు రాత్రి వరకు భోజనం చేయకుండా ఉండి తరువాత గౌరిని ఆరాధించాలి. పాషాణాకార పిష్ట భోజనం. దీనిని పాషాణ చతుర్దశీ వ్రతం అనీ అంటారు. శివ చతుర్దశీ శ్రావణికా మున్నగు వ్రతాలు కూడా ఈనాడు ఆచరిస్తారని ఆ వ్రత గ్రంథంలో ఉంది. ఇంకా ఈనాడు శివ వ్రతం కూడా ఆచరిస్తారు. దీనికి ముందు రోజు రాత్రి భోజనం మాని చతుర్దశి నిరాహారి అయి ఆబోతును పూజించాలి. మర్నాడు కమలములతో ఉమాసహితుడైన శివుడిని పూజించాలి. అలాగే, ఈనాడు రోహిణీ వ్రతాన్ని ఆచరించాలని తెలుగు పంచాంగాలలో ఉంది. రోహిణి చంద్రుని భార్య కాబట్టి.. ఇది కూడా చంద్ర సంబంధ పర్వమనే భావించాలి.

## మార్గశిర శుద్ధ పౌర్ణమి/ కోరల పున్నమి

**డిసెంబర్ 19, ఆదివారం**



మార్గశిర శుద్ధ పౌర్ణమి అనేక విధాలుగా ప్రశస్తమై ఉంది. ఈ పౌర్ణమి విశేషాల్లోకి వెళ్తే..

- వైద్య శాస్త్రంలో కార్తీక పూర్ణిమ మొదలు మార్గశిర పూర్ణిమ వరకు గల 30 దినాలను యమదంష్ట్రలు అంటారు. అంటే ఈ రోజులలో యముడు కోరలు తెరుచుకుని ఉంటాడని భావం. ఈ రోజులు చాలా అనారోగ్యకరాలైనవి. ఈ దినాలలో మరణాలు ఎక్కువగా ఉంటాయని అంటారు. మార్గశిర పూర్ణిమతో ఈ యమదంష్ట్ర దినాలు అంతమవుతాయి.
- మార్గశిర పూర్ణిమ నాడు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలలో అతి ప్రాచీన కాలం నుంచి 'రొట్టెలు కొరికి కుక్కలకు వేయుట' అనే ఆచారం ఒకటి ఉంది. ఇలా రొట్టెలు కొరికి కుక్కలకు వేయడం ద్వారా యముని కోరల్లో ఉండే విషం పోతుందని విశ్వాసం.
- మహా మార్గశీర్ష అనే పేరు గల ఈ పున్నమి నాడు నరక పూర్ణిమ వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి చెబుతోంది. నరక అనే పదం యమ సంబంధమైనది.
- మార్గశిర పూర్ణిమను తెలుగునాట కోరల పూర్ణిమ అంటారు. కోరల పున్నమి అంటే, కోరల అమ్మవారి పున్నమి. ఈ కోరల అమ్మవారు యముని వద్ద ప్రధాన లేఖకుడైన చిత్రగుప్తుని సోదరి. ఆమె కోటి పుర్రెల నోము పడుతుందట. కానీ, ఏటా ఒక పుర్రె లోటు వస్తుందట. అందుచేత మళ్లీ సంవత్సరం మళ్లీ ఆ నోము పడుతుందట. అప్పుడూ ఇలాగే నోము అసంపూర్తిగా ముగుస్తుంది. ఏటేటా ఇదే వరస. ఇది పురాణ కథనం. కానీ, నిష్ఠతో 33 పున్నాల నోము పట్టే వారు కూడా ఈ పున్నమి నాడు ఏమీ చేయరు. అది ఒక కట్టుబాటు. నాడు చంద్రపూజ



www.telugupatrika.net

చేయాలని నీలమత పురాణం, చంద్ర వ్రతం చేయాలని హేమాద్రి పండితుడు చెబుతున్నారు. ఈనాడు ఆగ్నేయ పురాణాన్ని దానం చేస్తే సర్వ క్రతు ఫలం కలుగుతుందని పురాణోక్తి.

- ఇక దత్తాత్రేయుని జయంతి తిథి మార్గశిర శుద్ధ పౌర్ణమి నాడేనని కూడా అంటారు. అయితే మన పంచాంగాలలో మాత్రం
- మార్గశిర శుద్ధ పూర్ణిమ డిసెంబర్ 18 (మార్గశిర శుద్ధ చతుర్ధశి) దత్తాత్రేయ జయంతిగా నిర్దేశించారు. మహారాష్ట్రులు ఈనాడు దత్తాత్రేయ జయంతిని జరుపుకుంటున్నారు.

దత్తాత్రేయుల వారు మార్గశిర శుక్ల (శుద్ధ) చతుర్దశి నాడు అవతరించినా, ఆయన జయంతిని మాత్రం మార్గశిర పూర్ణిమ నాడే జరుపుకోవడం విశేషం.

## మార్గశిర బహుళ పాడ్యమి

**డిసెంబర్ 20, సోమవారం**



మార్గశిర బహుళ పాడ్యమి నాడు నవ సంవత్సరోత్సవ మహోత్సవం నిర్వహించాలని నీలమత పురాణం చెబుతోంది. ఇది కశ్మీర్‌లో కొత్త సంవత్సర మహోత్సవమని తెలుస్తోంది. ఎందుకంటే నీలమత పురాణం కశ్మీర దేశానికి చెందిన విశిష్ట రచన. దీనిని బట్టి కశ్మీర్‌కు ఇది ఉగాది పర్వదినం వంటిది. ఇంకా, ఈనాడు చంద్రార్ఘ్య దానం చేయాలని గదాధర పద్ధతిలో ఉంది. శీలావాప్తి వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణిలో పేర్కొన్నారు.



## మార్గశిర బహుళ సప్తమి/ సప్తమీ వ్రతం

**డిసెంబర్ 26, ఆదివారం**

మార్గశిర బహుళ తిథి నాడు ఫల సప్తమీ వ్రతం, తమశ్చరణ వ్రతం వంటివి ఆచరించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో వ్రత నియమాలతో సహా ఉంది.

## మార్గశిర బహుళ అష్టమి/కాలాష్టమి

**డిసెంబర్ 27, సోమవారం**

మార్గశిర బహుళ అష్టమి నాడు దుర్గాపూజతో పాటు కాలభైరవుడిని పూజిస్తారు. కాబట్టే బహుళ అష్టమి కూడా కాలభైరవాష్టమిగా ప్రతీతి. ఇంకా ఈనాడు భైరవ జయంతీ వ్రతం నిర్వహించాలని స్మృతి కౌస్తుభం చెబుతోంది. చతుర్వర్గ చింతామణిలో ఈనాడు అనఘాష్టమీ వ్రతం అనీ, కృష్ణాష్టమీ వ్రతమని, రుక్మిణ్యష్టమీ అని, కాలాష్టమీ అని పేర్కొన్నారు.



## మార్గశిర బహుళ నవమి/ రూప నవమీ వ్రతం

**డిసెంబర్ 28, మంగళవారం**

మార్గశిర బహుళ నవమి తిథి నాడు రూప నవమీ వ్రతం ఆచరిస్తారు.

## మార్గశిర బహుళ ఏకాదశి/ సఫల ఏకాదశి

**డిసెంబర్ 30, గురువారం**

మార్గశిర బహుళ ఏకాదశి తిథి సఫలైకాదశి పర్వం. లుంపకుడు అనే వాడు మహిష్మంతుని కుమారుడు. అతను దేశం నుంచి బహిష్కరణకు గురయ్యాడు. దేశాలు పట్టి తిరుగుతుండగా, ఒక ఏకాదశి నాడు తినడానికి ఏమీ దొరకలేదు. దీంతో అతను బలవంతాన ఉపవాసం ఉండాల్సి వచ్చింది. అజ్ఞాతంగానే అతను ఏకాదశి నాడు ఉపవాసం ఉన్నాడు. అయినా ఉపవాసం ఉండటం వల్ల ఆ వ్రతం యొక్క ఫలాన్ని అతను పొందాడు. కాబట్టే ఈ ఏకాదశికి సఫలైకాదశి అనే పేరు వచ్చింది. వైతరణి, ధనద సర్వకామ తదితర వ్రతాలు ఈ రోజు ఆచరిస్తారని చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో ఉంది.

www.telugupatrika.net



చేసే పని చిన్నదని సిగ్గుపడకు కోట్లు కూడపెట్టిన ప్రతి ఒక్కరూ మొదట కూటికి లేనివారే అని మరువకు.



www.telugupatrika.net

# త్రిమూర్తి స్వరూపం.. శ్రీదత్తావతారం

'కలౌ శ్రీపాద' అని వేద వచనం.
అంటే- కలియుగంలో శ్రీపాదుడే (దత్తాత్రేయ ప్రభువు) భగవంతుడు. ఆయన ఉపాసనే అధిక ఫలదాయకం. శ్రీదత్త ప్రభువు త్రిగుణ స్వరూపుడు. అనసూయాదేవి పుత్రుడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ప్రతిరూపం. అందుకే దత్తాత్రేయుడిని త్రిమూర్తి స్వరూపంగా ఎంచి కొలుస్తారు. ఆయన సాక్షాత్తూ బ్రహ్మదేవుడికి మానస పుత్రుడు. గురు, రుషి, ముని, సాధుసంత్ వంటి గురువులకే గురువు దత్తాత్రేయుడు. శ్రీపరశురామ్, కర్తవీర్య యదురాజ్, ఆలర్క్‌రాజ్ ప్రహ్లాద్.. వీరంతా దత్త ప్రభువు శిష్యులే. దత్తాత్రేయుడు చాంగో దేవుడికి మహార్‌గడ్‌లో వ్రాఘ్య, మానవ రూపంలో దర్శనమిచ్చి అనుగ్రహించారు. శ్రీదత్త ప్రభువు గురువులకు, దేవతలకు, అలాగే మానవులకు గురువు. ఆయన సాక్షాత్తూ గురుతత్వులు. ఆయన అనుగ్రహాన్ని సంపూర్ణంగా పొందిన మచ్చీంద్ర, గోరక్ష గహినీనాథుడు, తేజస్వీ శిష్య, రఘునాథ్ వంటి వారు దత్తుడి గురుతత్వం గురించి గానం చేశారు. సహస్రార్జునులు, ప్రహ్లాదులు, అలర్క్ మధు ఆయు, సాయందేవ్, చక్రధర్, చాంగోదేవ్ జనార్ధనస్వామి వంటి వారు దత్తభక్తితో అజరామరులయ్యారు.

భగవంతుని అవతారాలలో దత్తాత్రేయ ప్రభువు అవతారం పరిపూర్ణావతారం. ఆయన అవినాశులు. అంటే, అవతార పరిసమాప్తి లేనివారు. అందుకే దత్తావతారానికి సమాప్తి లేదు. భక్త సాధకుల కోరికలు తీర్చడానికి దత్తాత్రేయుడు అఖండ యుక్తంగా, సర్వగామి, సర్వసంచ,,ఆరి అయి ఎల్లవేళలా అవతరిస్తుంటారు.
శ్రీ దత్త ప్రభువు మొదటి అవతారం- మానవావతారం. కలియుగంగా శ్రీపాద వల్లబుడిగా మానవ రూపంలోనే అవతరించారు.
రెండో అవతారం- సన్యాసి వేషధారి అయిన శ్రీనృసింహ సరస్వతి స్వామి.
మూడవది- రాజయోగి శ్రీ మాణిక్‌ప్రభు.
నాలుగో అవతారం- అక్కల్‌లోకటలోని శ్రీస్వామి సమర్ధులది.
తరువాత అవతారం- పరివ్రాజకాచార్యులైన వాసుదేవానంద సరస్వతి స్వామి.
శ్రీదత్తాత్రేయ స్వామి త్రిభువన సంచారి.
భక్తులు 'దత్తా!' అని స్మరించగానే సాక్షాత్కరిస్తారు. దత్తప్రభువు శుభకరుడు. రకరకాల రూపాలలో ఆయన ప్రకటితమవుతుంటారు. రాజయోగి, మంగళ వేషధారి, ఫకీరు స్వరూపాలలో ఆయన ఆయా కాలమాన పరిస్థితులకు తగినట్టుగా ఇప్పటికీ అవతరిస్తూనే ఉన్నారు.



### దత్తాత్రేయుని మహిమాన్విత శ్లోకం..

**అనసూయాత్రి సంభూత దత్తాత్రేయ మహామతే**
**సర్వదేవాది దేవత్వం మమచిత్తం స్థిరీకురు**
**సర్వమంగళ మాంగళ్ల సర్వాధివ్యాధి భేషజ**
**సర్వసంకటహరీత్వం మమచిత్తం స్థిరీకురు**
**సర్వపాపక్షయకర: తాపదైన్య నివారక:**
**యోభీష్టద: ప్రభు: సత్వం మమ చిత్తం స్థిరీకురు**

దత్త భక్తులకు గాణుగాపూర్ యొక్క నిర్గుణ సాధకుల రస చైతన్యం, నృసింహ వాడి యొక్క మనోహర పాదుకల ప్రత్యయకారి పవిత్రత, ఔదుంబర తపోవనంలోని నిశ్శబ్ద శాంతి, మాణిక్‌నగర్‌లోని రాజయోగి రాజసత్తా, అక్కల్‌కోటలోని విలక్షణ అలౌకికత, మాణగావ్‌లోని వాసుదేవానందుని సాత్విక మంత్రముగ్ధత అఖండంగా లభిస్తుంది.

శ్రీ సద్గురు దత్తాత్రేయుల వారు త్రిమూర్తి స్వరూపులు. అందుకే తన అవతారాలలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపాలను ప్రతిఫలిస్తారు. అందుకు ఉదాహరణ.. శ్రీనృసింహ సరస్వతి స్వామి. ఈయన శివ స్వరూపానికి ప్రతీక. అదే సమయంలో స్వామి సమర్థులుగా కూడా ప్రకటితమయ్యారు. శ్రీమాణిక్ ప్రభు ద్వారా రాజయోగి స్వరూపులుగా ప్రకటితమయ్యారు. పరమ పూజ్య శ్రీశ్రీ వాసుదేవానంద స్వామి (టెంబె స్వామి) వారి రూపంలో బ్రహ్మ స్వరూపులుగా అవతరించారు.

శ్రీ దత్తాత్రేయ అవతారాలలో ఎన్నో విశేషాలు ఉన్నాయి. ఒకే సమయంలో రెండు అవతారాలలో ప్రకటితం కావడం ఒక విశేషం. అందుకు ఉదాహరణ.. శ్రీమాణిక్ ప్రభు శ్రీ స్వామి సమర్థులు మరియు మాణ్‌గావ్ శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి.. వీరిద్దరూ దత్తావతారాలే అయినప్పటికీ, ఏకకాలంలో వేర్వేరు ప్రాంతాల్లో ఉద్భవించడం విశేషం. వీరు సమకాలీన పురుషులై త్రిగుణాత్మక త్రిమూర్తులై ఆవిష్కృతులవడం వల్ల వీరిద్దరు అవతరించిన కాలాన్ని ఒక ఐతిహాస మహా యోగమని అనవచ్చు.

మార్గశిర పూర్ణిమను వివిధ వ్రత గ్రంథాలు నరక పూర్ణిమ అనీ, తెలుగు వారు కోరల పున్నమి అనీ వ్యవహరిస్తుంటే, మన పొరుగును ఉన్న మహారాష్ట్రవాసులు ఈ తిథి నాడు దత్తాత్రేయ జయంతిగా భావిస్తారు. దత్తాత్రేయుడు నిజానికి మార్గశిర శుక్ల చతుర్దశి నాడు అవతరించినా, ఆయన జయంతిని మాత్రం మహారాష్ట్రీయులు మార్గశిర పూర్ణిమ నాడే నిర్వహిస్తారు. ఇక, తెలుగు నాట కూడా దత్త భక్తులు, ఆరాధకులు పెద్దసంఖ్యలో ఉన్నారు. ఆయనకు గల అనేకానేక అవతారాలలో షిర్డీ సాయినాథుని అవతారం ఒకటని భావిస్తారు.



దత్తాత్రేయుని జననం, సాక్షాత్తూ త్రిమూర్తులే ఆయన రూపంలో వెలసిన వైనం అత్యంత ఆసక్తికరం. ఆ దేవదేవుని జయంతి వేళ **(శనివారం 18, డిసెంబర్ 2021) నమస్తే భగవాన్ దేవ దత్తాత్రేయ జగత్ప్రభో.. సర్వబాధా ప్రశమనం కురుశాన్తిం ప్రయచ్ఛమే** అని ప్రార్థిస్తూ ఆ అవతార పురుషుని స్తుతిద్దాం. దత్తాత్రేయుని నేపథ్య విశేషాల్లోకి వెళ్తే..

కలహ కారకుడైన నారద ముని ఒకసారి తన భక్తి ప్రపత్తుల చేత విష్ణుమూర్తిని ప్రసన్నుడిని చేసుకున్నాడు.



## శ్రీ దత్త క్షేత్రాలు

### శ్రీపాద వల్లభ క్షేత్రం

ఈ క్షేత్రాన్నే పాదగయ క్షేత్రమని అంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం వేణుగోపాలస్వామి గుడి వీధిలో ఉంది. శ్రీపాద వల్లభులు జన్మించిన చోట దివ్య పాదుకలు ఉన్నాయి. ఆ స్థలం, స్వామి మాతామహుల ఇల్లు కూడా ఇక్కడే చూడవచ్చు. యాత్రికులకు ఉచిత గదులు, భోజన సౌకర్యం ఉంది. ఈ క్షేత్రం దత్తాత్రేయులు మొదట మానవ రూపంలో అవతరించిన శ్రీపాద వల్లభుల జన్మస్థలం. అవస్థంబ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన అప్పల్‌రాజ్, మాతా సుమతి దంపతులకు శ్రీపాద వల్లభులు జన్మించారు. హైదరాబాద్ – విశాఖపట్నం రైల్వే మార్గంలో సామర్లకోట రైల్వేస్టేషన్‌లో దిగి బస్సు లేదా ఆటోల ద్వారా పది కిలోమీటర్ల దూరంలో ఉన్న పిఠాపురం చేరుకోవచ్చు. షిర్డీ – విశాఖపట్నం, షిర్డీ – కాకినాడ, ముంబై – భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, గౌహతి, విశాఖ, జన్మభూమి రైళ్లు సామర్లకోటలో ఆగుతాయి.



### గిరినార్ (జనాగడ్ - గుజరాత్)

గుజరాత్‌లోని జిల్లా కేంద్రమైన జనాగడ్ పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ క్షేత్రంలో శ్రీ సద్గురు దత్తాత్రేయుల వారి పాదుకలు ఉన్నాయి. ఎత్తయిన కొండపై ఉన్న ఈ క్షేత్రాన్ని చేరుకోవడానికి 9999 మెట్లు ఎక్కాలి. ఇక్కడ దత్తాత్రేయులు నిత్యం నివాసం ఉంటారని ప్రతీతి. సూరత్, అహ్మదాబాద్, బరోడా నుంచి ఇక్కడకు బస్సు సౌకర్యం ఉంది. సూరత్, అహ్మదాబాద్, రాజ్‌కోట్, జనాగడ్ రైల్వే మార్గం ద్వారా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.

www.telugupatrika.net



దుష్టులకు దూరంగా ఉండాలి. కాని వారితో విరోధంగా ఉండకూడదు.



విష్ణువు సంతోషించి, ఏదైనా వరం కోరుకొమ్మన్నాడు.
'నీ సత్య రూపం చూడాలని ఉంది' అని నారదుడు కోరాడు.
అందుకు విష్ణువు– 'బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ఒకటిగా చేయగలిగితే నీవు కోరింది చూడగలుగుతావ'ని చెప్పాడు. దీంతో నారదుడు భూలోకానికి వచ్చాడు. ఎలాగైనా త్రిమూర్తులను ఒకటిగా చేయాలని సంకల్పించాడు. ఈ క్రమంలో నారదుడు అత్రి మహర్షి ఆశ్రమానికి చేరుకున్నాడు. ఆ సమయంలో అత్రి మహర్షి ఆశ్రమంలో లేడు. ఆయన భార్య అనసూయ ప్రాతివత్యానికి పేరుమోసిన స్త్రీ రత్నం. నారదుడికి ఆమె ఆతిథ్యం ఇచ్చింది. అంతట నారదుడు వైకుంఠానికి వెళ్లాడు.

ధరించి అత్రి ఆశ్రమానికి వచ్చారు.
'మాకు బాగా ఆకలిగా ఉంది. నువ్వు విగత వస్త్రయై మాకు అన్నం పెట్టాలి' అని ఆ ముగ్గురూ అనసూయను కోరారు.
ఈ వింత కోరికకు అనసూయకు ఆశ్చర్యం వేసింది. తన భర్తతో కలిసి ఆలోచన చేసింది. అత్రి గొప్ప ఆత్మజ్ఞాని. యోగి. ఆయన తన యోగదృష్టితో యోచించగా, అంతా తెలిసిపోయింది. వచ్చిన బ్రాహ్మణ పిల్లలు పరీక్షార్థం వచ్చిన త్రిమూర్తులనే సంగతిని ఆయన గ్రహించాడు.
అప్పుడాయన భార్యకు మంత్రోదకం ఇచ్చాడు.
'ఆ ఉదకాన్ని వచ్చిన వారి మీద చల్లి ఆపై వారికి అన్నం వడ్డించు' అని అత్రి మహర్షి భార్య అనసూయకు చెప్పాడు.
మగని ఆజ్ఞ ప్రకారం అనసూయ వారిపై మంత్రోదకం చల్లింది.
వెంటనే ఆ బ్రాహ్మణులు ముగ్గురూ పసిపిల్లలుగా మారిపోయారు.



అక్కడ అతను లక్ష్మితో 'ముల్లోకాల్లోనూ అనసూయ వంటి పతివ్రత లేదు' అని చెప్పాడు.
'ఇప్పుడే నా భర్తను భూలోకానికి పంపి ఆమె పాతివ్రత్యాన్ని పరీక్షింప చేస్తాను' అని లక్ష్మీదేవి నారదుడితో అంది.
ఆపై నారదుడు కైలాసానికి, సత్యలోకానికి వెళ్లి పార్వతి, సరస్వతిలతో కూడా అనసూయ పాతివ్రత్యం గురించి చెప్పాడు.
వారు కూడా తమ భర్తలను పంపి విషయమేమిటో పరీక్షిస్తామని చెప్పారు.
భార్యల ఆలోచనల ఫలితంగా త్రిమూర్తులు బ్రాహ్మణ వేషాలు

అప్పుడు అనసూయ వారికి తన స్తన్యం ఇచ్చి వారి ఆకలి తీర్చింది.
ఇంతలో హఠాత్తుగా నారదుడు అక్కడికి వచ్చాడు.
త్రిమూర్తులు చిన్నారి శిశువులై అక్కడ ఆడుతూ ఉండగా చూసి ఆనందించాడు. ఆ ఆనందంతో అక్కడి నుంచి వెళ్లి విషయాన్ని త్రిమూర్తుల భార్యలకు చెప్పాడు.
అత్రి ఆశ్రమానికి తమను తీసుకువెళ్లాలని వారు కోరారు.
దీంతో వారిని వెంటబెట్టుకుని వచ్చిన నారదుడు అల్లంత దూరంలో దాగి, అత్రి ఆశ్రమానికి వారికి దారి చూపించాడు.

## శ్రీ దత్త క్షేత్రాలు



### మహూర్ (నాందేడ్– మహారాష్ట్ర)

మహారాష్ట్రలోని ఈ క్షేత్రం శ్రీ సద్గురు దత్తాత్రేయ ప్రభు అవతార స్థానం. మహా సతి అనసూయ పాతివ్రత్యాన్ని పరీక్షించడానికి వచ్చిన త్రిమూర్తులు సంతుష్టులై అనసూయ, అత్రి రుషి కోరికపై వారి పుత్రుని రూపంలో ఇక్కడే దత్తావతారాన్ని ధరించారు. ఈ క్షేత్రం ప్రాచీనమైనది. దీనిని దత్తాత్రేయుల నిద్రాస్థానమని కూడా అంటారు. ఇక్కడే రేణుకా మాత మూలపీఠం కూడా ఉంది. జిల్లా కేంద్రం నాందేడ్ పట్టణానికి 150 కి.మీ దూరంలో మహూర్ ఉంది. పూనా, ముంబై, నాసిక్ పట్టణాల నుంచి వచ్చే దత్తభక్తులకు ఔరంగాబాద్, నాసిక్ పట్టణాల నుంచి వచ్చే దత్త భక్తులకు ఔరంగాబాద్, వాసిమ్, మోహికర్, పూసద్ నుంచి బస్సు సౌకర్యం ఉంది. నాందేడ్ పట్టణం హైదరాబాద్ – మన్మాడ్ రైల్వే మార్గంలో ముఖ్యమైన రైల్వే స్టేషన్.

**కారంజా దత్త (వాసిమ్ - మహారాష్ట్ర)**

ఇది దత్తాత్రేయుడు మానవరూపం దాల్చిన అవతార క్షేత్రం. శ్రీనరసింహ సరస్వతి స్వామి జన్మస్థలం. స్వామీజీ జన్మించిన ఇల్లు ఇప్పటికీ మంచి స్థితిలో ఉంది. ఇక్కడ యోగిరాజ్ వాసుదేవానంద సరస్వతి (టెంబె స్వామి)కి శ్రీ నరసింహ సరస్వతి స్వామీజీ 1906లో దర్శనమిచ్చారు. టెంబే స్వామి ఆజ్ఞతో పరమపూజ్యులు (లీలాదత్తు) శ్రీపతి బ్రహ్మానంద సరస్వతి స్వామి కారంజదత్తులో శ్రీ నరసింహ సరస్వతి మహారాజ్ గారి మందిరాన్ని 1935లో స్థాపించారు.
యవత్మాల్, అకోలా, అమరావతి, వాసిమ్ పట్టణాలకు కారంజదత్తు 60 కి.మీ. దూరంలో ఉంది. బస్సు ద్వారా చేరుకోవచ్చు. రైల్వే మార్గంలో వచ్చే వారు ముంబై-హౌరా రైల్వే మార్గంలో మూర్తిజాపూర్‌లో దిగి ఇక్కడికి 30 కి.మీ. దూరంలోని ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు.

www.telugupatrika.net

అద్భుతాలను సాధించడానికి మూలం దృఢమైన నమ్మకం.

www.telugupatrika.net

అక్కడ తమ భర్తలు బాలురై క్రీడిస్తూ ఉండటం త్రిమూర్తుల భార్యలు చూశారు.

దీంతో అనసూయ ప్రాతివత్యాన్ని పరీక్షించాలనుకున్న వారికి గర్వభంగమైంది. సాక్షాత్తూ త్రిమూర్తులనే బాలురుగా చేసి ఆడిస్తున్న ఆమె సామాన్య స్త్రీ కాదని గ్రహించారు.

దీంతో వారు అనసూయ పాదాల మీద సాష్టాంగపడ్డారు. ఇక్కడ శిశు వులై ఆడుతూ ఉన్న ముగ్గురూ మా భర్తలైన బ్రహ్మవిష్ణుమహేశ్వరులు. దయచేసి మా పతుల్ని మాకు అనుగ్రహించు' అని ముగ్గురమ్మలు అనసూయను కోరారు.

అప్పుడు అనసూయ భర్త ఆజ్ఞ మీదట ఆ శిశువుల మీద తిరిగి మంత్రోదకాన్ని చల్లింది. తిరిగి ఆ శిశువులు విధి, నీలకంఠ, నీలవర్ణ రూపాలు ధరించారు.

నిజరూపధారులైన త్రిమూర్తులు అప్పుడు అనసూయ పాతివ్రత్యానికి మెచ్చి ఏదైనా వరం కోరుకొమ్మన్నారు.

'త్రిమూర్తులు కలిసి మాకు పుత్రుడిగా పుట్టాలి' అని రుషి దంపతులు కోరారు.

వెంటనే త్రిమూర్తుల కళలతో ముని దంపతులకు కుమారుడు పుట్టాడు. ఆయనే దత్తాత్రేయుడు.

అత్రి, అనసూయల పుత్రుడైన దత్తాత్రేయుడికి ఆరు చేతులు, మూడు తలలు.

నడిమి శిరస్సు విష్ణువుది. దానికి కుడిది శివుడిది. దానికి ఎడమది బ్రహ్మ శిరము.

స్థలాంతరంలో దత్తాత్రేయుని ఉత్పత్తి విధానం మరోలా ఉంది.

శిశువులు తిరిగి త్రిమూర్తులుగా మారే తరుణంలో నారదుడు హఠాత్తుగా అక్కడికి వచ్చి, త్రిమూర్తుల్ని దర్శించి ఇలా అంటాడు–

'మీరు ముగ్గురూ ఒక్కచోట ఉన్నారు. కాబట్టి మీ సత్వరూపం నాకు చూపాలి' అని కోరతాడు.

నారదుని కోరికపై త్రిమూర్తులు ముగ్గురూ కలిసి దత్తాత్రేయ రూపాన్ని పొందుతారు.

దత్తాత్రేయుని మరో జననగాథ ఇది.

ఒకప్పుడు అత్రి మహర్షి తీవ్రమైన తపస్సు చేస్తాడు. దీంతో త్రిమూర్తులు ప్రత్యక్షమై వరం కోరుకొమ్మంటారు. 'త్రిమూర్తులే నాకు పుత్రుడిగా జన్మించాలి. సమస్త ప్రజలకు సర్వ దు:ఖాలను పోగొట్టగల మహా యోగాన్ని అనుగ్రహించాలి' అని అత్రి కోరుతాడు.

మరోపక్క అత్రి భార్య అనసూయ.. సుమతి అనే పతివ్రత కారణంగా సూర్యోదయం ఆగిపోగా, ఆమెకు నచ్చచెప్పి, సూర్యోదయాన్ని తిరిగి జరిగేలా చేస్తుంది. ఇందుకు సంతోషించిన త్రిమూర్తులు వరాన్ని ప్రసాదించగా, తన భర్త కోరిన కోరికనే కోరుతుంది.

ఫలితంగా మార్గశిర పౌర్ణమి నాడు సద్యోగర్భంలో అత్రి, అనసూయలకు దత్తాత్రేయుడు త్రిమూర్తుల అంశతో జన్మించాడు.

### దత్తాత్రేయుని అవతారాలు.. భక్తులు, శిష్యులు

దత్తాత్రేయ స్వామికి చాలా రూపాలున్నాయి. ఆయన వివిధ కాలాల్లో వివిధ అవతారాలు దాల్చి భక్తులను అనుగ్రహించారు. ఆయా రూపాలు వేర్వేరు పేర్లతో ప్రసిద్ధి చెందాయి. వాటిలో పదహారు (16) అవతారాలు ప్రసిద్ధమైనవి. వీటినే షోడశ అవతారాలని అంటారు.

అవి–

1. కాలాగ్ని శమనుడు, 2. యోగిరాజ వల్లభుడు, 3. దత్త యోగిరాజు, 4. జ్ఞానసాగరుడు, 5. శ్యామ కమలా లోచనుడు, 6. అత్రి వర్ధనుడు, 7. సంస్కారహీన శివరూపుడు, 8. ఆదిగురువు, 9. దిగంబర దత్తుడు, 10. విశ్వాంబరావధూత, 11. దేవదేవుడు, 12. దత్తావధూత, 13. దిగంబర



## శ్రీ దత్త క్షేత్రాలు

### కురువపురం (రాయచూరు-కర్ణాటక)



కురువపురం కృష్ణానదిలో ఒక ద్వీపం. ఈ క్షేత్రానికి అన్ని వైపులా నీరుంటుంది. ఇక్కడ శ్రీపాదవల్లభులు పదిహేనేళ్లు నివసించారు. బెంబే స్వామికి ఇక్కడే 'దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా' అనే 18 అక్షరాల దివ్య మంత్ర సాక్షాత్కారం జరిగింది. ఇక్కడే ఆయన నివసించిన గుహ ఉంది. రాయచూర్ – హైదరాబాద్ బస్సు మార్గంలో రాయచూర్ నుంచి 40 కి.మీ. దూరంలో మక్తల్ (నారాయణపేట జిల్లా, తెలంగాణ) గ్రామం వస్తుంది. అక్కడి నుంచి బస్సు లేదా ఆటోల్లో 15 కి.మీ. వెళ్తే పంచదేవపహాడ్ వస్తుంది. అక్కడికి ఒక కి..మీ. దూరంలో ఈ క్షేత్రం ఉంటుంది.

### నరసింహవాడి (కొల్హాపూర్)

ఈ క్షేత్రం కృష్ణా, పంచగంగల సంగమ ప్రదేశం. ఈ దత్త క్షేత్రాన్ని దత్తాత్రేయుడు మానవ రూపంలోని రెండో అవతారమైన శ్రీనరసింహ సరస్వతి స్వామి మహారాజు వారి రాజధానిగా గుర్తింపు పొందింది.

### ఔదుంబర్ (సాంగ్లీ - మహారాష్ట్ర)



ఈ క్షేత్రం సాంగ్లీ జిల్లాలో కృష్ణానదీ తీరాన ఉంది. ఇది దేశంలోని అన్ని దత్తక్షేత్రాల్లో ప్రముఖమైనది. నృసింహ సరస్వతి స్వామి ఇక్కడ చతుర్మాసం పాటు ఉన్నారు. ఇక్కడే జనార్దనస్వామి, ఏక్‌నాథ్ మహారాజుకు దత్త దర్శనం కలిగింది.

### గాణగాపూర్ (గుల్బర్గా- కర్ణాటక)

నృసింహ సరస్వతి 23 ఏళ్ల సుదీర్ఘ వాస్తవ్యం కోసం ఈ ప్రదేశాన్ని ఎంచుకున్నారు. భీమా, అమరజా నదుల పవిత్ర సంగమ స్థానమిది. ఇక్కడకు దత్త భగవానుడు ప్రతి మధ్యాహ్నం 12 గంటలకు భిక్షకు వస్తారని విశ్వాసం. నృసింహ సరస్వతి పాదుకలు ఉన్నాయి.



దేశానికి ఉపయోగపడని శరీరం, డబ్బు ఎంత పెరిగినా వృథానే.

# HOTEL MOTEL APPROVED LIGHTS








SONA **LED**
LIGHTING
www.sonaled.com

Sona Led Lighting
Patel Plaza
1685 Church Street,
Suite 210 Decatur,
GA 30033
**404.500.5791**
Jay: 770.546.7860
sonaledlighting@gmail.com

**Solar Panel Led Lights**














Efficent Flood Lights

www.telugupatrika.net



దేవుడు, 14. సిద్ధరాజు, 15. మాయాముక్తావధూత, 16. లీలా విశ్వంభరుడు.

ఇక, దత్త సంప్రదాయం ప్రకారం- ఈయన తొలి అవతారం శ్రీపాద శ్రీవల్లభుడు. రెండో అవతారం- నరసింహ సరస్వతి. అలాగే, అక్కల్‌కోట స్వామి సమర్థ వాసుదేవానంద సరస్వతి (టెంబె స్వామి), మాణిక్ ప్రభు, షిర్డీ సాయిబాబా కూడా దత్తాత్రేయుని అవతారాలేనని భావిస్తారు.

ఇక, దత్తాత్రేయుడితో పాటుగా ఆయనను ఆరాధించడం ద్వారా కూడా కొందరు శిష్యులు, భక్తులు ప్రసిద్ధి పొందారు. వారి వివరాలు- ఇంద్రుడు, విష్ణుదత్తుడు, కార్తవీర్యార్జునుడు, పరశురాముడు, శిరాము, నహుషుడు, అలర్కుడు, యదురాజు, పింగళనాగుడు.

### ఆ పేరెలా వచ్చిందంటే..

దత్తాత్రేయుడు గొప్ప సన్యాసి. ఆయన పుట్టిన వారం బుధవారం. తిథి మార్గశిర శుక్ల చతుర్దశి. నక్షత్రం కృత్తిక. దత్తాత్రేయ దేవాలయాల్లో ఈనాడు కీర్తనలు సాగుతాయి. దత్తాత్రేయుడి పట్ల మహారాష్ట్రులు అతిశయోక్తమైన భక్తి కలిగి ఉంటారు. దత్తాత్రయుడు ఉగ్ర దేవత అని గర్గ సంహిత చెబుతోంది. ఆయన ఉగ్ర దేవత కాబట్టే దేశంలో ఆయన ఆలయాలు తక్కువగా ఉన్నాయని అంటారు. ఈయన పుట్టినది బుధవారమైనా గురువారమే ప్రియమైనదని అంటారు. మార్గశిర పౌర్ణమి నాటికి యమదంష్ట్రలనే కష్టదినాలు తుదముట్టినందుకు సంతోష సూచకంగా ఉగ్రదైవమైన దత్తాత్రేయుడికి ఈనాడు పూజలు ఆచారంలోకి వచ్చి ఉంటాయని అంటారు.

దత్తాత్రేయ లేదా దత్తుడు అనేది సంస్కృత పదం. ఈయనను హిందువులు త్రిమూర్తి స్వరూపంగా ఎంచి కొలుస్తారు.

'దత్తా' అంటే 'సమర్పించిన' అనే అర్థముంది. త్రిమూర్తులు తమను తాము పుత్రుడి రూపంలో అత్రి, అనసూయ దంపతులకు సమర్పించుకున్నారు కాబట్టి ఈయనకు 'దత్తా' అనే పేరొచ్చింది. అత్రి కుమారుడు కాబట్టి 'ఆత్రేయ' అనే పేరూ ఉంది.

### దత్తాత్రేయ తత్వం

ఉత్తరాది సంప్రదాయం ప్రకారం దత్తాత్రేయుడిని శివుడి అవతారంగానూ, నాథ యొక్క ఆదినాథ సంప్రదాయానికి చెందిన ఆది గురువుగానూ భావించి కొలుస్తారు.

దత్తాత్రేయుడు ఆదిలో యోగదేవుడిగా తాంత్రిక లక్షణాలను ప్రదర్శించినా, తరువాత ఆయన భక్తికి సంబంధించిన వైష్ణవ పూజా విధానాలను పుణికి పుచ్చుకుని ఉన్నతునిగా మారాడని అంటారు.

భారతీయ ఆధ్యాత్మిక చింతనలో అత్యున్నత సారాంశమైన గురువు కంటే ఎక్కువగా కృపా స్వభావం కలిగిన దేవుడిగా దత్తాత్రేయుడిని భావిస్తారు.

దత్తాత్రేయుడు త్రిపుర రహస్య గ్రంథకర్తగానూ పేరొందాడు. అద్వైత వేదాంతాన్ని విశదీకరించిన ఈ గ్రంథాన్ని ఆయన పరశురాముడికి అంకితం చేశాడని అంటారు.

మహా భారతంలోనూ దత్తాత్రేయుడి గురించి ప్రస్తావన ఉంది. అయితే, అందులో ఆయన గురించి అత్రి పుత్రుడిగా కాకుండా, అత్రి మహర్షి వంశ వృక్షానికి చెందిన దైవంగా ప్రస్తావించారు. తన తండ్రి అయిన అత్రి మహర్షి ఆదేశానుసారం దత్తాత్రేయుడు గౌతమీ నది (గోదావరి ఉప నది) తీరాన ఆశీనుడై శివుడిని ప్రార్థించాడని, చివరకు శాశ్వతమైన

## శ్రీ దత్త క్షేత్రాలు

### మాణిక్‌నగర్ (బీదర్ - కర్ణాటక)

హైదరాబాద్ - సోలాపూర్ బస్సు మార్గంలో హుమ్నాబాద్ తాలూకాకు కి.మీ. దూరంలో ఈ క్షేత్రం ఉంది. నాలుగో దత్తావతారమైన మాణిక్‌ప్రభు జన్మస్థానమిది. మాణిక్‌ప్రభు షిర్డీ సాయిబాబాకు సమకాలీనులని అంటారు. వీరిద్దరు కలిసిన దాఖలాలూ ఉన్నాయి.

### మాణ్‌గావ్ (మహారాష్ట్ర)

దత్తావతారంలోని యోగిరాజ్ వాసుదేవానంద సరస్వతి (టెంబే స్వామి) జన్మస్థానమిది. దత్తాత్రేయ స్వామి కృపతో ఈయన ఆయుష్షు వికసితమైందని అంటారు. ఈయన పాదయాత్ర చేస్తూ భారతదేశంలో దత్త సంప్రదాయాన్ని వ్యాప్తిలోకి తెచ్చారు. టెంబే స్వామి 1941లో గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలోని గరుడేశ్వర్‌లో మహా సమాధి చెందారు.

### గరుడేశ్వర్ (నర్మద - గుజరాత్)



గుజరాత్‌లోని నర్మద జిల్లాలో అంకలేశ్వర్ గ్రామానికి 68 కి.మీ. దూరంలో ఈ క్షేత్రం ఉంది. ఇక్కడ టెంబే స్వామి సమాధి ఉంది. సూరత్ - అహ్మదాబాద్ బస్సు మార్గంలో సూరత్ నుంచి 45 కి.మీ. తరువాత అంకలేశ్వర్ వస్తుంది. అక్కడి నుంచి ఇంకొక బస్సులో రాజ్‌పిప్లా గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి ఆటో లేదా బస్సులో 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న గరుడేశ్వర్ క్షేత్రానికి చేరుకోవచ్చు. ఈ క్షేత్రం పవిత్ర నర్మదా నదీ తీరాన ఉంది.



### కడగంచి (గుల్బర్గా - కర్ణాటక)

వేదతుల్యమైన క్షేత్రమిది. మహా గ్రంథమైన గురుచరిత్ర లేఖకులు సాయందేవ్ సాఖరే గారి జన్మభూమి. ఇదే స్థానంలో సాయందేవ్ సాఖరే మహారాజ్ యొక్క 5వ పిడి యొక్క వంశరాజులు శ్రీసరస్వతి గంగాధర్‌జీ గురుచరిత్ర పవిత్ర గ్రంథాన్ని లేఖనం చేశారు.

www.telugupatrika.net


జీవితం కరిగిపోయే మంచు, ఉన్నదాంట్లో నలుగురికి పంచు.




www.telugupatrika.net



బ్రహ్మజ్ఞానం పొందాడని బ్రహ్మ పురాణంలో ఉంది. ఈ కారణంగానే ఈయనను నాథ సంప్రదాయంలో ఆది సిద్ధుడని వ్యవహరిస్తారు.
ఉద్ధవగీతలోని భాగవత పురాణంలో ఒక గీతం ఉంది. అందులో దత్తాత్రేయుడి గురించి కృష్ణుడు చేసి గీతాలాపనపై ఓ కథ ప్రచారంలో ఉంది. దీంట్లో కృష్ణుడు దత్తాత్రుయుడి ఇరవై నాలుగు (24) గురువుల జాబితాను పేర్కొన్నాడు. ఆ ఇరవై నాలుగు గురువులు ప్రకృతి శక్తులు. వాటిని గురువులుగా భావించి వాటి నుంచి ప్రతి ఒక్కరు ఎంతో కొంత నేర్చుకోవాలని దత్తాత్రేయుడు బోధించాడు. ఆ 24 గురువులు- భూమి, గాలి, ఆకాశం, నీరు, నిప్పు, సూర్యుడు, చంద్రుడు, నాగుపాము, రామచిలుక, సముద్రం, చిమ్మట, తేనెటీగ, మదపుటేనుగు, ఎలుగుబంటి, జింక, చేప, గ్రద్ద, పసిబాలుడు, కన్య, వేశ్య, లోహపు పనివాడు, సర్పం, సాలీడు, కందిరీగ.
ప్రకృతిలోని ఈ 24 గురువులను నుంచి తాను ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో తెలుసుకున్నానని దత్తాత్రేయుడు లోకానికి చాటారు.

### 24 గురువుల నుంచి ఏం నేర్చుకున్నారంటే..

భూమి నుంచి క్షమ, పరోపకారత్వం, వాయువు నుంచి నిస్సంగత్వం, నిర్లేపత్వం, ఆకాశం నుంచి సర్వవ్యాపకత్వం, జలం నుంచి నిర్మలత్వం, మాధుర్య స్నిగ్ధత్వం, అగ్ని నుంచి తేజస్సు, ఈశ్వరతత్త్వం, సూర్యుడి నుంచి జలగ్రాహి, జలత్యాగి, లోకబాంధవుడు, సర్వలోకాలకు అతనొక్కడే వెలుగని నేర్చుకున్నానని దత్తాత్రేయుడు ప్రకటించారు. ఇంకా చంద్రుడి నుంచి వృద్ధి క్షయాలనేవి దేహానికే కాని ఆత్మకు కాదని, పావురాల జంట నుంచి కామక్రోధాలకు వశమైపోతే ఆత్మానురాగం కోల్పోతారని, దైవికంగా లభించిన దానికి తృప్తి చెంది, లభించని దానికి పాకులాడకూడదని కొండచిలువ నుంచి, తనలో ఉన్న మనోభావాలను బయటపెట్టరాదనే నీతిని సముద్రం నుంచి అభ్యసించానని దత్తాత్రేయుడు చెప్పారు. సుఖమని భ్రమించి, మోహమనే జ్వాలాగ్నికి బలై మృత్యువుకు చేరువవుతుందనే విషయాన్ని మిడత నుంచి, యోగి ఎవరినీ నొప్పించకుండా భిక్ష సంపాదించినట్టు తేనెటీగ కూడా పుష్పాలకు బాధ కలగకుండా తేనెనె సంగ్రహిస్తుంది. ప్రతీ పుష్పాన్ని వదలకుండా తేనెను సేకరించినట్టే ఏ గ్రంథాన్నీ, ఏ ఒక్క విషయాన్నీ వదలకుండా శాస్త్రాధ్యయనం చేయాలనే సత్యాన్ని తేనెటీగ నుంచి, తనకున్న స్త్రీలోలత్వం వల్ల ఎంత బలమైనదైనా ఇతరులకు వశమవుతుందని ఏనుగు నుంచి, ఇతరులు సంపాదించిన వస్తువులను న్యాయాన్యాయాలు ఆలోచించకుండా అపహరించే వాడు నీచుడవుతాడని మధుహారీ ద్వారా, అమాయకత్వంతో వేటగాని వలలో చిక్కకూడదని లేడి నుంచి, జిహ్వ చాపల్యం ఎంత చేటు తెస్తుందో చేప నుంచి, భౌతికవాంఛలు, ధనాశకు లొంగి కాలాన్ని, సాధనాన్ని దుర్వినియోగం చేసుకోకూడదని వేశ్య నుంచి నేర్చుకున్నట్టు దత్త దేవుడు ప్రకటించారు. ఇతరులకు, తనకు మధ్య తేడాలు గ్రహించలేని వారితో పోటీపడటం మంచిది కాదని లకుముని పిట్ట నుంచి, పాపపుణ్యాలు ఎరుగక యోగితో సమానంగా ఉండాలని పసిబాలుడి ద్వారా, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కుటుంబ గౌరవాన్ని కాపాడాలని కన్య ద్వారా, విలుకాడి నుంచి ఏకాగ్రత, తనకంటూ స్థిరనివాసం ఏర్పర్చుకోరాదని పాము ద్వారా, ఎన్నిసార్లు విఫలమైనా మళ్లీ మళ్లీ ప్రయత్నం చేయాలని సాలీడు నుంచి నేర్చుకున్నానని తెలిపారు దత్తాత్రయుడు. ఇంకా భ్రమర కీటక న్యాయంలా మనసంతా భగవంతుడి మీదే లగ్నం

## శ్రీ దత్త క్షేత్రాలు

### శ్రీదత్త భోజన పాత్ర మందిరం (కొల్హాపురం)

శ్రీ దత్త క్షేత్రం నరసింహవాడి దత్త క్షేత్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. శ్రీ నరసింహ సరస్వతి స్వామీజీ ఈ క్షేత్రంలో కొన్ని రోజులు నివాసం ఉన్నారు. భోజనం కోసం స్వామీజీ ఇచ్చిన పాత్రం ఇక్కడ మందిరంలో ఇప్పటికీ చూడవచ్చు. అందుకు కాబట్టే ఈ క్షేత్రాన్ని భోజన పాత్ర మందిరం అంటారు.

### దత్త భిక్షాలింగ మందిరం (కొల్హాపూర్)



కొల్హాపూర్ పట్టణం రవివార్‌పేటలోని ఆజాద్ చౌక్ వద్ద ఈ దత్త భిక్షాలింగ మందిరం ఉంది. శ్రీ దత్త ప్రభువుల వారు మధ్యాహ్న వేళ ఇక్కడే జగదాంబ నుంచి భిక్షా గ్రహణం చేస్తారు. ఈ స్థానం యొక్క విషయ కథ పటసిద్ధ నాగనాథుల కథ నవనాథ కథాసారంలో వివరించబడింది.

### కర్దళీవనం (శ్రీశైలం)

ఇది ఆంధ్రప్రదేశ్‌లో గల రెండో దత్త క్షేత్రం. ఇది జ్యోతిర్లింగ శ్రీశైల క్షేత్రానికి దగ్గరలో ఉంది. శ్రీ నరసింహ సరస్వతి స్వామి తన అవతార పరిసమాప్తి తరువాత ఇదే కర్దళీవనంలో అదృశ్యమయ్యారు. అక్కల్‌కోట స్వామి సమర్థ మహారాజు మూడు వందల సంవత్సరాలు తపశ్చర్య తరువాత ఇక్కడ ప్రకటితమయ్యారని అంటారు. శ్రీశైలంలోని పాతాళగంగ నదిని నావ ద్వారా నాటి నడుస్తూ ఏడు పర్వతాలు దాటితే కర్దళీవనం చేరుకోవచ్చు. ప్రమాణ మార్గం మిక్కిలి క్లిష్టమైనది. అయితే శ్రీశైలం చేరుకోవడానికి మాత్రం రోడ్డు, రైలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి.

www.telugupatrika.net


ధ్యేయంతో కృషి చేస్తే విజయం తప్పక వరిస్తుంది.

# MARUTHI foods

Since 2008

Now we are in

# CUMMING

Fresh
Telugu Curries &
Pickles available

## South Indian Sweets & Snacks



www.telugupatrika.net

Serving Atlanta
Since 2008

Andhra Style
Sweets & Snacks

We cater for all
Occasions!

**Dosa, Idli Batter also available**

1790 Peachtree Parkway, Suite 212, Cumming, GA 30041

www.maruthifoods.com,

To place an order: (404)-578-7500, 770-232-0121

Monday Closed

Tues-Sunday : 10.00am - 3.00pm, 5.00pm - 9.00pm



చేయాలని పురుగు నేర్పుతుందని ఆయన అంటారు.

**దత్తాత్రేయుని రూప సంకేతం**

– ఈయన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల సమాహారంగానూ, గతం, వర్తమానం, భవిష్యత్తు కలిగిన రూపంగా గోచరిస్తాడు.

– సృష్టి, సంరక్షణ, వినాశనాన్ని తెలిపే చైతన్య రూపం

– బాహ్య రూపాలైన నడక, స్వప్నం, స్వప్నరహిత నిద్రలను ప్రతిబింబించేవే మూడు తలలని అంటారు.

– కోరికలు తీర్చే కల్పవృక్షం కింద తన శక్తితో ధ్యానస్థితిలో కూర్చుని ఉంటాడు. కోరికలు తీర్చే కామధేనువు (ఆవు) ఈయనకు సహాయకారి. ఆయన ముందు నిత్యాగ్నిహోత్రం లేదా హోమగుండం ఉంటుంది. దీనిని బట్టి ఈయన యజ్ఞకర్త అని భావించవచ్చు.

– దత్తుని చుట్టూ నాలుగు శునకాలు ఉంటాయి. ఇవి నాలుగు వేదాలకు ప్రతిరూపం.

– భారతీయ ఆధ్యాత్మికతలో దత్తాత్రేయుడు అతి పురాతన దైవం.



ఈయన గురించి ప్రథమ ప్రస్తావన మహాభారతం, రామాయణంలో ఉంది. అధర్వణ వేదంలో దత్తాత్రేయ ఉపనిషత్తు ఒక భాగం.

– భారతదేశంలో వెయ్యి సంవత్సరాల క్రితం ఉనికిలో ఉన్న తాంత్రిక సంప్రదాయాలను గమనిస్తే, దత్తాత్రేయుడు ఒంటి తలతో కనిపిస్తాడు.

మేడిచెట్టు కింద దత్త మంత్రం పఠనీయం

వేద కాలంలో నింద్రాది దేవతల ప్రాముఖ్యం హెచ్చు. పురాణ కాలంలో మూర్తిత్రయం ఏర్పడింది. ఈ ముగ్గురు మూర్తులు భిన్నులు కారని, ఒక్కరేనని, దేవుడొక్కడే అనే వేద ప్రమాణాన్ని సమన్వయం చేయడమే దత్తాత్రేయ ఉద్భవ కథా సందర్భం యొక్క ఉద్దేశమై ఉండొచ్చు. పాతివ్రత్య ప్రభావం వల్ల సాక్షాత్తూ దేవదేవులనైనా తారుమారు చేయవచ్చుననే నీతిని బోధించడం కూడా ఈ కథా ఉద్దేశం అయి ఉండవచ్చు. కథోద్దేశం ఏదైనా.. యమదంష్ట్ర దినాల పోకడను సూచించే పర్వంగా దత్త జయంతిని నిర్ధారించాలి. ఔదుంబరం (అత్తి– మేడి) చెట్టు మొదలు వద్ద ఉండటం అంటే దత్తాత్రేయుడికి ప్రీతి. అందుకే ఈ చెట్టును హిందువులు పూజ్యభావంతో కొలుస్తారు. ఈ చెట్టు కింద కూర్చుని దత్తాత్రేయ మంత్రం జపిస్తే అమోఘ ఫలితాలు ఉంటాయని అంటారు.

దత్తాత్రేయుడికి ప్రియమైనదని చెప్పే మేడిచెట్టులో రెండు రకాలు ఉన్నాయి. ఒకటి– బుడ్డ మేడి. రెండు– పాలమేడి. బుడ్డమేడి సర్వసాధారణమైనది. పాలమేడి అరుదైనది. రెండింటికి కాయలు, కాండం కొమ్మల నుంచి బయల్దేరతాయి. పాలమేడి కాయలు సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో పలకబారుతాయి. పండ్లు మంచి పరిమళాలను వెదజల్లుతాయి. మేడిపండుకు జంతుఫి అనే పేరు కూడా ఉంది. పాలమేడి పండ్లలో మంచి వాటిని ఎంచుకుని పానకం తదితర వంటకాలు తయారు చేసుకుని తినే వారని గ్రంథ నిదర్శనాలున్నాయి.

## శ్రీ దత్త క్షేత్రాలు



### అక్కల్‌కోట (సోలాపూర్-మహారాష్ట్ర)

ఈ క్షేత్రం దత్త అవతార పరంపరలోని శ్రీ స్వామి సమర్థ మహారాజ్ గారి తపోభూమి. పంజాబ్‌లోని పానిపట్ పట్టణానికి దగ్గరలో ఛేలీ అనే గ్రామంలో భూమిని చీల్చుకుని ఎనిమిది సంవత్సరాల వయస్సున్న మూర్తి ప్రకటితమై, శ్రీస్వామి సమర్థ మహారాజుగా మానవ రూపధారణ చేశారు. ఆయన చేసిన గొప్ప తపశ్చర్య వల్ల ఆయన శరీరంలో మట్టి పేరుకుంది. కట్టెలు కొట్టేవాడు చెట్టు కొడుతుండగా గొడ్డలి కొన స్వామీజీ తొడకు తగలడంతో స్వామీజీ తపశ్చర్యకు భంగం కలిగింది. అప్పుడు స్వామీజీ కర్దలీవనం నుంచి బయటకు వచ్చి తిరుగుతూ హిమాలయాలకు చేరుకున్నారు. అక్కడి నుంచి తిరిగి 1838లో మంగళ్‌వేడా వచ్చారు. అక్కడ పన్నెండు సంవత్సరాలు ఉన్నారు. అక్కడి నుంచి 1856లో స్వామీజీ అక్కల్‌కోట వచ్చారు. అక్కడ స్వామీ సమర్థ మహారాజు ఇరవై రెండు సంవత్సరాలు ఉన్నారు. అటు తరువాత 1878లో మహా సమాధి చెందారు. అక్కల్‌కోట సోలాపూర్ నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడికి అన్ని ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం ఉంది.

### మందనగర్ (మహబూబ్‌నగర్)

శ్రీపాద వల్లభుల వారి శిష్యులు శ్రీక్షేత్రమైన కురువపురానికి వెళుతుండగా దొంగలు వారిని దోచుకుని ప్రాణాలు తీశారు. అప్పుడు శ్రీపాదులు అవతార సమాప్తి తరువాత కూడా ప్రకటితులై చోరులను చంపి శిష్యుడిని బతికించారు. ఈ క్షేత్రాన్నే మందనగుడి అని కూడా అంటారు. ఇది తెలంగాణ రాష్ట్రంలోని క్షేత్రం. మక్తల్‌లో దిగి ఈ క్షేత్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఈ క్షేత్రానికి చేరుకోవడానికి హైదరాబాద్ – రాయచూర్ బస్సు మార్గంలో ప్రయాణించి మక్తల్‌లో దిగాలి. అక్కడి నుంచి 6 కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం వస్తుంది.

www.telugupatrika.net



భయపడుతూ బతికేవారికి ఎప్పుడూ ఆపదలు వస్తుంటాయి.



సూపర్ డిష్

# ఆరోగ్యానికి 'మార్గ'ం

**మాసాలలో శ్రేష్ఠమైనది మార్గశిర మాసం. ఈ కాలంలో చలి తీవ్రత ఎక్కువ ఉంటుంది. ఒంటికి వేడి పుట్టించే ఆహార పదార్థాలను తీసుకోవాలి. మార్గశిర మాసంలో పాటించే ఆహార విధుల గురించి తెలుసుకుందాం.**

◈ మార్గశిర మాసంలో పసుపు, ఆవాలు, మెంతులు, మిరియాలు, చింతపండు, పెరుగు మొదలైన క్షార గుణాన్ని హరించి ఆరోగ్యాన్ని కలిగించే పదార్థాలను తీసుకోవాలి. ఇవన్నీ శరీరంలో వేడిని పుట్టించడానికి, తద్వారా ఈ కాలంలో తీవ్రంగా ఉండే చలిని తట్టుకునే శక్తిని పెంపొందించడానికి ఉపకరిస్తాయి.

◈ పై పదార్థాలను ఉపయోగించి తయారు చేసిన పొంగలి, పులిహోర, దద్యోజనం



మొదలైన మధుర పదార్థాలను విష్ణువుకు నివేదించడంతో పాటు వాటినే ప్రసాదంగా స్వీకరించాలి.

◈ ఈ కాలంలో లభించే తేగలు, తాటికాయలు, తాటికాయల గుజ్జు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. శీతాకాలంలో తీసుకున్న ఆహారం అరుగుదల తక్కువగా ఉంటుంది. అటువంటి సమయంలో తేగలు తింటే మంచి జీర్ణశక్తిని పెంపొందిస్తాయి. ఇవి తాటికాయలను భూమిలో పాతిపెట్టడం ద్వారా వాటికి మొలకలు వచ్చి పెరుగుతాయి. ఇది మంచి ప్రకృతిసిద్ధమైన ఆహారం.

◈ నువ్వులతో చేసే చిమ్మిలిని షష్ఠి నాడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రసాదంగా నివేదిస్తారు. నువ్వులకు వేడి కలిగించే శక్తి ఉంది. వరిపిండితో కలిపి తయారు చేసే ఈ ఆహారాన్ని కూడా తగినంతగా తీసుకోవడం మంచిది.

◈ మన పెద్దలు రుతువులను అనుసరించి వచ్చే వివిధ మాసాలు.. ఆ మాసాల్లోని తిథులకు అనుగుణంగా వచ్చే పండుగలు, పర్వాల సందర్భంగా ఆరోగ్య నియమాలకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారో అనేందుకు మార్గశిర శుద్ధ దశమి (డిసెంబర్ 13) ఒక ఉదాహరణ. ఈ రోజు ఏకంగా 'ఆరోగ్య వ్రతం' పేరుతో ఒక వ్రత నియమాన్ని ఏర్పరిచారు. ఈనాడు ఒంటిపూట భోజనం చేయాలి. ఈ వ్రతం చేసిన వారు ఈ లోకంలోనే ఆరోగ్యం పొందుతారని అంటారు. ఇంకా ఈనాడు ఆచరించే వ్రతాన్ని గురించి చతుర్వర్గ చింతామణి అనే గ్రంథంలో 'పదార్థ వ్రతం'గా పేర్కొన్నారు. ఈ పేరును బట్టి ఇది కూడా ఆహార సంబంధమైన వ్రతమనే భావించాలి.

◈ మార్గశిర శుద్ధ చతుర్దశి (డిసెంబర్ 17) నాడు చాంద్రాయణ వ్రతం ఆచరిస్తారు.



ఈనాడు రాత్రి వరకు భోజనం చేయకుండా ఉండి, గౌరీదేవిని పూజించాలి. పాషాణాకార పిష్ట భోజనం చేయాలని ఈనాడు వ్రత నియమం విధించారు. ఈ కారణంగానే ఈనాడు చేసే వ్రతానికి పాషాణ చతుర్దశి వ్రతం అనే పేరు వచ్చింది.

◈ మార్గశిర పూర్ణిమ నాడు కోరల పున్నమి అనే వ్రతం ఆచరిస్తారు. ఈ కాలంలో యముడు విషపు కోరలతో ఉంటాడని అంటారు. కాబట్టి, ఈనాడు రొట్టెలు కొరికి కుక్కలకు వేయాలనే నియమం ఉంది. ఇలా రొట్టెలు కొరకడం ద్వారా యముడి కోరల్లో ఉండే విషం పోతుందని నమ్మిక.

◈ మార్గశిర బహుళ అమావాస్య నాటి పర్వానికి 'బకుల క్షీరేణ పాయసంకృత్యా' అని పేరు. అంటే, పాలతో పాయసం వండి నివేదన చేసే దినమని భావం.

◈ మార్గశిర మాసంలో వచ్చే ఆయా పండుగలను అనుసరించి వరిపిండి, మినుములతో చేసిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని ఆయా వ్రత నియమాలలో ఉంది.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు



### భగవద్గీత- 18 అధ్యాయాల పేర్లు

1. అర్జున విషాదయోగం,
2. సాంఖ్య యోగం,
3. కర్మ యోగం,
4. జ్ఞాన యోగం,
5. కర్మసన్యాస యోగం,
6. ఆత్మసంయమన యోగం,
7. విజ్ఞాన యోగం,
8. అక్షర పరబ్రహ్మ యోగం,
9. రాజ విద్యారాజగుహ్య యోగం,
10. విభూతి యోగం,
11. విశ్వరూప సందర్శన యోగం,
12. భక్తి యోగం,
13. క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగం,
14. గుణత్రయ విభాగ యోగం,
15. పురుషోత్తమ ప్రాప్తి యోగం,
16. దైవాసుర సంపద్విభాగ యోగం,
17. శ్రద్ధాత్రయ విభాగ యోగం,
18. మోక్ష సన్యాస యోగం.

www.telugupatrika.net

# ఋభుడు – నిదాఘుడు

ఋభు మహర్షి బ్రహ్మకు ఇష్టమైన మానస పుత్రులలో ఒకడు. అంటే బ్రహ్మ మానసపుత్రుడన్న మాట. ఈయనకు పూర్వజన్మ జ్ఞానం ఉంది. అసలు ఋభు మహర్షి ముందు జన్మలో వత్సుడు అనే పేరుతో గొప్ప తపస్సు చేసి విష్ణుమూర్తి నుంచి వరం పొందాడు. అదేంటో తెలుసా? వచ్చే జన్మలో నేను ఋభువు అనే పేరుతో పూర్వజన్మ జ్ఞానం, గొప్ప తత్వ జ్ఞానం కలిగి మోక్షం పొందాలని. అన్నట్టే వత్స మహర్షి ఆ జన్మ అయిపోయాక ఋభువు అనే పేరుతో మళ్లీ పుట్టాడు.

భగవంతుడు వరాహావతారం ఎత్తినపుడు ఋభువు ఆయనకు శిష్యుడిగా ఉండేవాడు. చాలా సంవత్సరాలు తపస్సు చేసిన వాడు, మంచి నిష్ఠ కలిగిన వాడు అయిన ఋభు మహర్షి దగ్గరికి పులస్త్య మహర్షికి కొడుకయిన నిదాఘుడు అనే మహర్షి వచ్చి శిష్యుడిగా చేర్చుకొమ్మన్నాడు. గొప్ప తపశ్శక్తితో సంపాదించిన జ్ఞానాన్ని ఉపదేశించడానికి తగిన శిష్యుడు దొరికాడని అనుకుని ఋభువు సరేనన్నాడు.

నిధాఘుడు గురువయిన ఋభువు నుంచి అన్ని శాస్త్రాల జ్ఞానాన్ని నేర్చుకున్నాడు. ఒక్క అద్వైతాన్ని గురించి మాత్రం ఋభువు అతడికి నేర్పలేదు. ఒకనాడు ఋభు మహర్షి శిష్యుడిని పిలిచి నీ చదువు అయిపోయింది వెళ్లి పెళ్లి చేసుకుని హాయిగా ఉండు అన్నాడు.

నిదాఘుడు పెళ్లి చేసుకుని యజ్ఞాలు, యాగాలు, జపాలు, తపస్సు, అతిథులకు సేవ చేస్తూ, గురువును పూజిస్తూ కాలం గడుపుతుండగా వెయ్యి సంవత్సరాలు గడిచిపోయాయి.

ఒకరోజు ఆయన ఇంటికి ఒక మహర్షి వచ్చాడు. నిదాఘుడు ఆయనను దర్శించి మహాత్మా! భోజనం చేయండి అన్నాడు. నాకు అన్నం తినాలని లేదు. ఆరు రుచులు కలిగిన భోజనం పెట్టమన్నాడు. నిదాఘుడు భార్యకు చెప్పి వండించి భోజనం పెట్టాడు. మహర్షి భోజనం పూర్తయ్యాక నిదాఘుడు 'మహాత్మా! ఆకలి తీరిందా? భోజనం బాగుందా?' అని



అడిగాడు.

ఆకలి ఉన్న వాడికి ఆకలి తీరిందా? లేదా? తెలుస్తుంది. నాకు ఆకలి అంటే ఏమిటో తెలియదు. భోజనం రుచిగా ఉందా? లేదా? అనేది దేహానికి సంబంధించినది. మట్టిగోడలు మళ్లీ మట్టి రాస్తే ఎలా గట్టిపడతాయో ఈ శరీరం కూడా పంచభూతాల వల్ల పుట్టింది కాబట్టి ఆ పదార్థాలతోనే పోషింపబడుతుంది. ఏది రుచి? ఏది రుచి కాదు? నువ్వు, నేను.. ఇలాంటివన్నీ విడిచిపెట్టి ముక్తికి మార్గం చూసుకో' అన్నాడు.

నిదాఘుడు 'మహాత్మా! మీ పేరు చెప్పలేదు?' అన్నాడు.

ఆ మహర్షి 'నా పేరు ఋభుడు. నేను నీ గురువును' అనగానే నిదాఘుడు ఆయన కాళ్లపై పడి 'మిమ్మల్ని చూసి వెయ్యి సంవత్సరాలైపోయింది. అందుకే గుర్తించలేకపోయాను. క్షమించండి' అన్నాడు.

ఇంకో వెయ్యి సంవత్సరాలు గడిచిపోయాయి. మళ్లీ ఋభు మహర్షి, శిష్యుడు నిదాఘుడు ఉన్న చోటుకు వచ్చాడు. నిదాఘుడు అడవికి వెళ్లి కట్టెలు, పండ్లు మొదలైనవి పట్టుకొస్తూ దార్లో నడవానికి వీలవక ఒకచోట కూర్చున్నాడు.

ఋభు మహర్షి నిదాఘుడికి చూస్తూ ఒంటరిగా ఇక్కడ కూర్చున్నావేమిటి?' అని అడిగాడు.

నిదాఘుడు మళ్లీ గురువును గుర్తుపట్ట లేదు. తాను నడుస్తుండగా రాజ బలగం అడ్డొచ్చిందని, అందుకే ఆగానని నిదాఘుడు చెప్పాడు.

గురువు మళ్లీ అడిగాడు– 'ఇందులో రాజెవరు? బలం ఎవరు?' అని.

నిదాఘుడు– 'అది కూడా తెలియదా! ఏనుగు మీద ఉన్న వాడు రాజు' అన్నాడు.

'మరి రాజెవరు? ఏనుగెవరు?' అన్నాడు ఋభుడు.

నిదాఘుడు ఓపిగ్గా– 'పైన ఉన్నది రాజు. కింద ఉన్నది ఏనుగు' అన్నాడు.

'పైన అంటే ఏమిటి? కింద అంటే ఏమిటి?'

నిదాఘుడికి కోపం ఆగలేదు. ఒక్క ఉరుకు ఉరికి గురువు గారి మెడ మీద కూర్చుని 'ఇప్పుడు నేను పైన. నువ్వు కింద' అన్నాడు.

'నువ్వంటే ఎవరు? నేనంటే ఎవరు?' అని అడిగాడు ఋభుడు.

నిదాఘుడు కిందకు దిగి, ఆయన పాదాల మీద పడి 'మహాత్మా! వెయి సంవత్సరాలు గడిచిపోయింది కదా! మిమ్మల్ని గుర్తించలేదు. క్షమించండి' అన్నాడు.

ఋభుడు అతడిని లేవదీసి, తాను బ్రహ్మవిద్య బోధించడం కోసం ఇలా రెండుసార్లు మారు వేషాల్లో వచ్చినట్లు చెప్పాడు.

'నువ్వు ఎక్కడి నుంచైతే వచ్చావో అక్కడికి పోవడానికి దారి వెతుక్కో. దానికి మార్గం భగవన్నామం. అందుకు నీ తపస్సు ఉపయోగించుకో' అంటూ ఋభువు నిదాఘుడికి బ్రహ్మ జ్ఞానం నేర్పాడు.

www.telugupatrika.net



మనిషికి విజ్ఞత కన్నా... మంచి మిత్రుడు లేదు.

పురాణ పాత్రలు

# స్వర్గాధిపతి ఇంద్రుడు

ఇంద్రుడు దేవతలకు, స్వర్గానికి అధిపతి. ఈయననే దేవేంద్రుడనీ అంటారు. అష్ట దిక్పాలకులలో తూర్పు దిక్కునకు ఈయనే అధిపతి. ఈయన వాహనం ఐరావతం అనే తెల్లని ఏనుగు. భార్య శచీదేవి. ఇంద్రుడికి ఇద్దరు సంతానం. కుమార్తె పేరు జయంతి, కుమారుడి పేరు జయంతుడు. ఇంద్రసభలో రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ, ఘృతాచి మొదలైన అప్సరసలు నిత్యం నాట్యం చేస్తూ ఇంద్రుడికి, అతడి పరివారానికి వినోదం కలిగిస్తుంటారు.

ఇంద్రుడు అనే పదం స్వర్గాధిపత్యానికి సూచిక. కానీ, సందర్భోచితంగా ఇంద్ర పదవిలో ఉన్న వారందరినీ ఇంద్రుడు అనే సంబోధించడం తరచూ కనిపిస్తుంది. ఇంద్ర పదవి ప్రతి మన్వంతరానికీ మారుతుంది. ఉత్తమ మన్వంతరంలో సుశాంతుడు, రైవత మన్వంతరంలో విభుడు, చాక్షుష మన్వంతరంలో మనోజవుడు, సావర్ణి మన్వంతరంలో బలి చక్రవర్తి ఇంద్ర పదవిని అధిష్టించారు.

ఇంద్రుడు- కశ్యప ప్రజాపతికి, అదితికి పుట్టిన కుమారుడు. ఈయన రాజధానీ నగరం అమరావతి. ఆయుధం- వజ్రాయుధం. సభ పేరు సుధర్మ. గుర్రం పేరు ఉచ్చైశ్రవం. సారథి- మాతలి. ఉద్యానవనం- నందనం.

ఇంద్రుడు స్వర్గానికి, దేవతలకు అధిపతి అయినా, అనేకమార్లు రాక్షసులతో యుద్ధం వచ్చినపుడు చేతులెత్తేసి త్రిమూర్తుల్లో ఎవరో ఒకరి శరణుజొచ్చిన వాడే. వారి బలం, బలగంతోనే తరువాత రాక్షసులను జయించిన వాడుగా పురాణాలలో ఉంది. మరోవైపు దేవేంద్రుడు దుష్టుగిగా, పాపకార్యాలు చేసే వాడుగానూ చిత్రించారు. అందమైన కన్యలను చెరబట్టడం, శాపాలకు గురి కావడం, బ్రహ్మహత్యా పాతకాలు చుట్టుకోవడం అనేవి ఇంద్రుడి నేపథ్యంలో చాలా ఉన్నాయి. ఒక సందర్భంలో కృష్ణుడితో గొప్పకు పోయి కాళ్లపై పడిన ఉదంతమూ ఉంది. గోవర్ధనగిరిని కృష్ణుడు ఎత్తిన కథ ఇంద్రుడి మూలంగానే సృష్టింపబడినది. ఇంద్రుడు ఒకసారి గౌతమ ముని భార్య అహల్యతో జారత్వానికి పాల్పడ్డాడు. దీంతో కోపించిన మహర్షి- ఇంద్రుని దేహంలో సహస్ర యోనులు ఏర్పడుతాయని శపించాడు. వృషహీనుడవవుతావని శాపం పెట్టాడు. అయితే, ఇంద్రుడు వేడుకోగా, చూసే వారికి ఆ యోనులు కన్నులుగా కనిపిస్తాయని శాప విమోచనం చేశాడు గౌతముడు. ఈ కారణంగానే ఇంద్రుడు సహస్రాక్షుడు అయ్యాడు. గౌతముడి శాపంతో వృషణాలు కోల్పోయిన ఇంద్రుడికి దేవతలు మేక వృషణాలను తెచ్చి అతికించారు. ఈ కారణంగానే ఎవరైనా, ఏదైనా తొందరపాటు పని చేసినపుడు, 'ఇదియేమి మేషాండము?' అని అనడం లోకోక్తిగా మారింది.

ఇంకా ఇంద్రుడికి గోత్రభిత్తు, దుశ్చ్యవసుడు అనే విచిత్రమైన పేర్లు కూడా ఉన్నాయి. వాస్తు శాస్త్రానికి ఈయనే అధిదేవత అని కూడా అంటారు.




## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు



### ధర్మ యుద్ధం

'ఓ అర్జునా! భయపడకు. నువ్వు చేయాల్సింది నేనెప్పుడో చేసేశాను. ద్రోణుడు, భీష్ముడు, జయద్రథుడు, కర్ణుడు ఇంతకుముందే నా చేత చంపబడ్డారు. కాకపోతే నీ చేతుల మీదుగా ఆ పని కానివ్వు. పిరికితనం వీడి యుద్ధం చెయ్యి. హృదయ దౌర్బల్యం వదిలిపెట్టు. యుద్ధంలో చస్తే స్వర్గం.. గెలిస్తే రాజ్యసుఖం లభిస్తాయి' అని అర్జునుడికి కృష్ణుడు గీతాబోధ చేశాడు. ఇంతకీ యుద్ధం ఎందుకు చేయాలి? ఎవరిపై చేయాలి? స్థూలంగా చూస్తే మహాభారత యుద్ధం మనుషుల మధ్య కాదు. అది ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగిన పోరాటం. ధర్మాన్ని రక్షించడం కోసమే కృష్ణుడు యుద్ధం చేయాలని అర్జునుడికి నూరిపోశాడు. ఇందుకోసమే స్వజనం, బంధుగణం అనే మీమాంశను వదిలి ధనుర్బాణాలు చేతబట్టమన్నాడు. లక్ష్యాన్ని చూపించి, గురిచూసి కొట్టమన్నాడు.

కురుక్షేత్రంలోనే కాదు.. నిత్య జీవితంలోనూ మనం యుద్ధం చేయాలి. సమస్యలపై గెలిస్తే విజయం.. ఓడితే అనుభవం మిగులుతుంది. భగవద్గీత చాటేది ఈ పరమార్థాన్నే.

www.telugupatrika.net

www.telugupatrika.net

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA












పలుకు'బడి'

# తెగితే లింగడు రాయే!

**మనం నిత్యం వాడే మాటల్లో అనేక జాతీయాలు దొర్లుతుంటాయి. వాటిని చాలా వరకు యథాలాపంగా వాడేస్తుంటాం కానీ, నిజానికి వాటికి నిజమైన అర్థమేమిటో చాలామందికి తెలియదు. కానీ, వాడుకలో మాత్రం చాలా 'పలుకుబడి'లో ఉంటాయి. అంటే, ఎక్కువగా వ్యావహారికంలో ఉంటాయి. వాటి అర్థం తెలియకున్నా.. సరిగ్గా ఆ సందర్భానికి తగినట్టు మాత్రం వీటిని వాడేయడమే ప్రత్యేకత. అలా వాడేస్తుండే కొన్ని పలుకుబడుల గురించి తెలుసుకుందాం.**

## తేనె పోసి పెంచినా వేపకు చేదు పోనట్టు..



ఎంతగా నీతులు బోధించినా మనసు మారని దుర్మార్గులను గురించి తెలియచెప్పే సందర్భాలలో ఈ జాతీయాన్ని వాడుతుంటారు. వేపకు చేదు సహజ లక్షణం. నీళ్లకు బదులు తేనె పోసి ఆ చెట్టును పెంచినా చేదు పోయే అవకాశం లేదు. అలాగే, దుష్ప్రవర్తన అనే సహజ లక్షణం ఉన్న వారిని ఎంతగా మంచిగా పెంచాలని చూసినా మారరని పెద్దలు విసిగిపోయిన మాట్లాడే సందర్భాలలో ఈ జాతీయం వినిపిస్తుంటుంది.

## తల వంచుకుంటే ఏడు గోడల చాటన్నట్టు..

లౌక్యం తెలుసుకుని మసులుకోవాలని చెప్పే సందర్భాలలో ఈ జాతీయం వాడతారు. అనువుగాని చోట అధికులమనరాదు అనే దానికి ఇది సమానార్థకం. ఏదైనా కష్టం వచ్చినపుడు కాస్తంత ఓపిక పట్టినట్టు, అవమానం కలిగినపుడు అవమానపరిచిన వారిని ఎదుర్కొనే శక్తి లేనపుడు కాస్త తగ్గితే ఆ తర్వాత అంతా సవ్యంగా ఉంటుంది. ఏడు గోడల చాటు అని అంటే, రక్షణ భద్రంగా ఉండే చోటని అర్థం. కొద్దిగా తగ్గి ఉంటే ఎదురొచ్చిన కష్టాలు పోవడమే కాక ఆ తర్వాత ఎంతోమంది వల్ల సహాయం కూడా లభించే అవకాశం ఉందని వివరిస్తుంది జాతీయం. 'తలవంచుకుంటే ఏడు గోడల చాటన్నారు. ఈ ఒక్కసారికీ ఓపికపట్టు. ఆ తర్వాతంతా నీదే పైచేయి అవుతుంది' అనే ప్రయోగాలున్నాయి.



## తెగితే లింగడు రాయేనన్నట్టు..



స్థాన బలిమి కానీ, తన బలిమి కాదు అని అన్నాడు వేమన. తమ తమ నెలవులు తప్పిన తమ మిత్రులే శత్రువులవుతారన్నాడు బద్దెన. అట్లాంటిదే ఈ సామెత కూడా. ఎవరికైనా స్థానం తప్పినపుడు, వేరొక కొత్త ప్రదేశానికి వెళ్లినపుడు సర్వ సాధారణ:గా అక్కడి స్థానికులకు ఆ వచ్చిన వారి గొప్ప తెలిసే అవకాశం లేదు. కాబట్టి తక్కువ చూపు చూస్తుంటారు. ఓ వ్యక్తి తన మెడలో నిత్యం ఓ శివలింగాన్ని కట్టుకుని తిరుగుతూ ఉండేవాడట. ఓ రోజున అది తెగి ఎక్కడో కింద పడిపోయింది. ఆ శివలింగం కట్టుకుని వాడి మెడలో ఉన్నంతసేపూ శివుడికి ప్రతీకగా అది గౌరవాన్ని అందుకుంది. అదే కిందపడి పోయినపుడు అక్కడ కిందపడిపోయిన చోట ఉన్న మామూలు రాళ్లలో ఓ మామూలు రాయిగా మిగిలిపోయింది. ఈ భావన ఆధారంగానే స్థానం తప్పి వేరొక చోటుకు వెళ్లి గుర్తింపు లేకుండా ఉన్న వారిని గురించి చెప్పాల్సి వచ్చినపుడు ఈ జాతీయాన్ని వాడుతుంటారు.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు




## జీవన మార్గదర్శి

మానవ జన్మలో అద్భుతంగా దాగి ఉన్న మేధస్సును జీవితానికి ఎలా అన్వయించుకోవాలో తెలుసుకునే అద్వితీయమైన అవకాశాన్ని ఇచ్చిన ఏకైక గ్రంథం భగవద్గీత. మతాలకు అతీతంగా మానవత్వపు నిర్వచనాన్ని మహోత్తరంగా తెలిపే గ్రంథమిది. జీవన దిక్సూచి. అంతేగాక ఇందులో భగవంతుని తత్వం, ఆత్మతత్వం, జీవన గమ్యం, గమ్య సాధనా యోగములు వంటివి భగవానుడు బోధించాడు. మన జీవనంలో కర్తవ్య నిర్వహణకు తోడ్పడే మార్గదర్శి- భగవద్గీత. ప్రతి వ్యక్తి వీలును బట్టి ఈ గీతామృతానన్ని శ్రవణ, కీర్తన, పఠన, పాఠన, మనన, ధారణాదుల ద్వారా సేవించాలి.



www.telugupatrika.net


జీవితం ఒకతరం పాటే ఉంటుంది. మంచి పేరు చిరకాలం ఉంటుంది.



# బాబా నీ రూపం అద్భుతం





అందరి అంతరాల్లో సర్వాంతర్యామిగా కొలువై ఉండే
బాబా లేనిచోట ఈ లోకంలో ఎక్కడుంది?
సరిగ్గా మధ్యాహ్న వేళకు షిర్డీ వీధుల్లో
ఇంటింటికి ఏదో రూపంలో భిక్షకు వెళ్తారు...
ఉదయం, సాయంత్రం వేళల్లో సేవకుడి రూపంలో
లెండీ వనంలోని మొక్కలకు నీళ్లు పోస్తారు.
ఎవరైనా భక్తుడు బాధతో అర్థిస్తే ఆర్తిగా అక్కున చేర్చుకుని స్వాంతన కలిగిస్తారు.
ఎవరైనా సహాయం కోరితే పరుగున వెళ్ళి చేయూతనిస్తారు.
అలసిసొలసిన భక్తులకు ఆపన్నహస్తం అందించి సేద దీరుస్తారు.
ఒకటా, రెండా.. ఒకే సమయంలో వేనవేల రూపాల్లో
భక్తజన బాంధవుడై పిలిస్తే పలుకుతారు.
భక్తులంతా ఆయన బంధుగణమే.. జగమంతా ఆయన స్వస్వర్ష్మలీళ..
పరేశ్వర స్వరూపమై అవతరించి ఈ నేలను పావనమొనర్చిన
బాబా గురించి చెప్పడానికి అక్షరాలేం సరిపోతాయి?
ఆయన అవతార ప్రాశస్త్యాన్ని దర్శించడానికి వేయి కనులైనా చాలవు కదా!
అయినా.. ఒక చిన్న ప్రయత్నం చేసింది 'సాయివిద్య ఫౌండేషన్'.
శ్రీసాయి సచ్చరిత్రలోని అద్భుత ఘట్టాలకు అద్దం పట్టే
బాబా చిత్రాలను ఏర్పికూర్చి అద్భుతమైన ఆల్బమ్‌ను రూపొందించింది.
వీటిని చూడటంతోనే సచ్చరిత్రలోని సన్నివేశాలు కళ్లకు కడతాయి.
బాబా చిన్ముద్ర రూపం చిరకాలం మదిలో పదిలంగా ఉండిపోతుంది.
అంతర్జాతీయ నాణ్యత ముద్ర ప్రమాణాలతో బాబా ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న
ఈ ఆల్బమ్‌ను సొంతం చేసుకోవడం అంటే.. బాబాను మీ వాడిని చేసుకోవడమే



It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

## SHIRDI SAI LIFE SIZED ALBUM




వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి

**TELUGU PATRIKA**
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

**VIDYA GRAPHICS. INC**
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

www.telugupatrika.net



# నమో నారాయణాయః





It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

## BALAJI LIFE SIZED ALBUM

LIMITED EDITION




**TELUGU PATRIKA**
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

**VIDYA GRAPHICS. INC**
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

ఈ కలియుగంలో భక్తులపాలిట కొంగు బంగారమై
వారు కోరిందే తడువుగా వారి కోర్కెలు తీర్చే
కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
'వేం' అనగా సమస్త పాపాలను,
'కట' దహించునది అని అర్థం.
స్వామివారి నామం ఒక్కసారి స్మరిస్తే చాలు చేసిన పాపాలన్నీ
పటాపంచలవుతాయి.
ఆయన్ని కనులారా దర్శించుకున్న చాలు ముక్తి మార్గం లభిస్తుంది.
సాలగ్రామ శిలామూర్తిగా స్వయం వ్యక్తుడై సాక్షాత్కరించి,
దివ్య మంగళ విగ్రహ సౌందర్యంతో భక్తులకు దర్శనమిస్తూ
అఖిలాండకోటి బ్రహ్మండాలను చల్లగా కాపాడే స్వామి
తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన వెంకటేశ్వరుడు.
అంతర్జాతీయ నాణ్యత ముద్రణ ప్రమాణాలతో
వేంకటేశ్వరుని ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న ఈ అల్బమ్‌ను
సొంతం చేసుకోవడం అంటే.. వేంకటేశ్వరుని మీ వాడిని చేసుకోవడమే.

వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి



**మన తెలుగు నాట పిల్లల మనో వికాసానికి చిన్ననాటే బాట వేసేవి.. అందమైన ఆటపాటలే. మన పిల్లల ఆటపాటలన్నీ సరదాకీ, కాలక్షేపానికీ మాత్రమే కాదు.. వారిలో వికాసం కలిగించేందుకే.. అటువంటి తెలుగింటి ఆటపాటల పరిచయమే... ఈ శీర్షిక**

# సీతాకోక చిలుకలు

సీతాకోకచిలుకలు చూడు
ఎన్నో రంగుల రెక్కలు చూడు
సూర్యుని తెల్లని కాంతిని మరిగే
నింగీ లోతు నీలాలద్దీ
ఏడూ రంగుల ఇంద్రధనుస్సులో
పొరలీ కరగీ జలకాలాడీ
ఇన్ని రంగులూ తెచ్చుకున్నవో!

నచ్చని రంగుల గన్నేరులతో
ఎర్రని రంగుల కరవీరంతో
కనక చేలముల కనకాంబరంతో
మెత్తని లాలిమ గులాబిపూలతో
ఎన్నో రంగుల పూల చెలిమితో
పోన్నో రంగుల రెక్కల దాల్చెనో

కన్నులకెంతో విందొనరించే
శోభల కూర్చే సీతాకోకచిలుకలు
వాటికి ఆపేరెటుల వచ్చెనో
ఆ కథ వింటే చిత్తము కదా!

సీతాకాకోచిలుకకు పూర్వం
సాదాగా ఒక రంగే కలదట
ఆ కథ వింటే అబ్బురమే కదా!
అడవి దారిలో రామలక్ష్మణులు
అంగరక్షకుల రీతి నడువగా
సీతమ్మకు ముంజేతిని వాలీ
సాను తాపమును వెలిబుచ్చినదట
అంతట తీయని తల్లి సీత తన
నార చీరతో దానిని కప్పి
రంగుల రెక్కలు దాల్చమన్నదట

అంతే ఆయన చల్లని దీవెన
వెనువెంటనే ఫలియించి మించగా
రెక్కలకెన్నో రంగురంగులై
కోటి కోటి హరివిల్లుల షోకై
సీతాకోకచిలుక పేరున
అందులకే అలనాటి నుంచి మన
నేటికీ సీతాకోకచిలుకగా

ముద్దుముద్దుగా మనము పిలుస్తూ
అడవిలోని సీతమ్మ తలుస్తూ
పూలతేనెతో విందుల నిస్తూ
అపార గౌరవ మందిస్తూంటాం
సీతాకోకచిలుకల రంగులు
మనిషి కుంచెతో వేయజాలనివి
చూచిన కన్నులకెన్నో వెలుగులు



ఆవంతయినా విశ్రమించకే
చంచలమై కదలాడును నింగిని
సీతమ్మనె అవి వెదుకుచుండునో
మనసున బెంగల మరి మరి
కుందునో
నడయాడే హరివిల్లు సొగసులవి
కొండల దుమికే ధారల సొరులు
సీతాకోకచిలుక కుమారులు

సీతాకోకా చిలుకల చూడూ
ఎన్నో రంగుల రెక్కల చూడూ
అంతే- పట్టగా అర్రట్లాడకు
మోటు వేళ్లతో పట్టుకుంటివో
ముక్కముక్కలై రాలును రెక్కలు
రెక్కలెంతగా నాజూకో మరి
ముట్టిన వెంటనే పోవును రంగులు



## నవ జీవన'గీత'ం

**డిసెంబర్ 14, 2021**
**భగవద్గీత పుట్టిన రోజు**



### తత్వం.. త్యాగం

గీకారం త్యాగరూపం స్నాత్
'త'కారమ్ తత్వ బోధకమ్
గీతవాక్యమిధం తత్వమ్
జ్ఞేయం సర్వముముక్షుభి

'గీత' అనే అక్షరం త్యాగాన్ని, 'త' అనే అక్షరం తత్వాన్ని అంటే ఆత్మస్వరూపాన్ని ఉపదేశిస్తుంది. గీత అనే రెండు అక్షరాలకు అర్థమిదేనని ముముక్షువులు చెబుతున్నారు. త్యాగ శబ్దానికి నిష్కామ యోగమైన కర్మఫల త్యాగమనీ లేక సర్వసంగ ఫల త్యాగమని అర్థముంది. అలాగే, తత్వ బోధన ఆత్మ సాక్షాత్కారమని, బంధం నుంచి విముక్తి పొందడం అనే అర్థాలున్నాయి. ఈ పరమ రహస్యాన్నే గీత ఉపదేశిస్తున్నది. అటువంటి పరమ పావనమైన గీత భగవానుడి నోటి నుంచి వెలువడిన పుణ్యదినం- మార్గశిర శుద్ధ ఏకాదశి.

ప్రపంచ సాహిత్యంలో దైవత్వం పొందిన తొలి ధార్మిక గ్రంథం- భగవద్గీత. ఇతిహాసమైన మహాభారతంలో గీత ఒక భాగమైనప్పటికీ.. ఉపనిషత్తు స్థాయిని పొందిన కావ్యఖండమిది. మన జాతి సంస్కృతికి తార్కాణమైన జ్ఞాన ప్రవాహామీ గ్రంథం.

www.telugupatrika.net



జీవితం ఒకతరం పాటే ఉంటుంది. మంచి పేరు చిరకాలం ఉంటుంది.

CPA
America Counts on CPAs




# We will answer all of your Questions.. as they impact your Tax and Financial situations...!

Our primary goal is to assist our clients to realize their business and financial objectives, by providing the highest quality of Accounting, Tax and advisory services.

Reddy CPA the clients are assured that a dedicated experienced professional will manage their account. On behalf of our clients we are aggressive and diligent to find creative solutions to their accounting, tax and financial issues. We are deeply committed to
superior client service, and believe in providing honest and considered advice to those who engage our services.

**Services**

- Tax Preparation and Planning
- Tax Advisory
- Business incorporation
- Payroll Service
- Business Accounting and Financial
- Statements
- Unlimited Consultations
- Books a Mess: No Problem!

Please contact us if you have any questions and we can assist you

reddy CPA

1255 Peachtree Pkwy,
Cumming, GA 30041, USA.

Email: info@reddycpa.com

O:770 599 5111,
F:770999 0695

www.reddycpa.com

www.telugupatrika.net

# ఆత్మహత్య మహా పాపం

రామభట్టు వైదిక కుటుంబానికి చెందిన పండితుడు. ఎంత పాండిత్యం ఉన్నా పూటగడవని పరిస్థితి అతనిది. అసలే పేదవాడు. ఆపై నిదానస్తుడు. దీంతో ఉన్న ఊళ్లో ఉపాధి పుట్టక బతకడం కోసం పట్టణానికి బయల్దేరాడు.

అతడు పట్టణంలో నడుస్తుండగా, ఓ ధనవంతుని రథం అటువైపు పరుగులు తీస్తూ వచ్చింది. ఆ రథం తోలే ధనవంతుడు కన్నూమిన్నూ కానకుండా వేగంగా తోలుతున్నాడు. దీంతో ఆ రథం దూకుడుకి రామభట్టు పట్టుతప్పి కిందపడిపోయాడు.



కాళ్లూ, చేతులూ కొట్టుకుపోయాయి. అయినా రామభట్టును పట్టించుకోకుండా, కనీస కనికరం లేకుండా ధనవంతుడు ముందుకు వెళ్లిపోయాడు. రామభట్టు తన ఒంటికి అంటిన దుమ్మును దులుపుకున్నాడే కానీ, మనసుకు అంటిన వేదన మాత్రం మరిచిపోలేకపోయాడు.

'నా పేదరికమే ఇంతటి అవమానానికి కారణం కదా! ఇలాంటి దుస్థితి నుంచి బయటపడాలంటే ఆత్మహత్యే శరణ్యం' అనుకున్నాడు రామభట్టు. అనుకున్నదే తడవుగా ఓ గుడ్డను తీసుకుని దగ్గరలో ఉన్న చెట్టు వద్దకు వెళ్లాడు. ఆ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవాలనేది అతడి ఆలోచన.

రామభట్టు ఆత్మహత్య ప్రయత్నంలో ఉండగా, అక్కడికి ఒక నక్క వచ్చింది. ఆ పేదవాడు చేస్తున్న పని చూసి దాని మనసు చివుక్కుమంది.

'ఎంతో అదృష్టం ఉంటే కానీ, మనిషిగా పుట్టవు. అందులోనూ నిన్ను చూస్తే మహా పండితుడిలా కనిపిస్తున్నావు. ఆత్మహత్య మహా పాపం అని తెలియదా? భగవంతుడు మనిషికి రెండు చేతులు ఇచ్చాడు. మీ చేతుల్ని చూస్తే మాకు ఎంత ఈర్ష్యగా ఉంటుందో తెలుసా?. ఈగ వాలినా కూడా తోలుకోలేని దుస్థితి మాది. ముల్లు గుచ్చుకున్నా తీసుకోలేని దైన్యం మాది. అలాంటిది మీ రెండు చేతులతో ఎన్ని అద్భుతాలు సృష్టించవచ్చో ఆలోచించావా?. నీ పేదరికం నుంచి తప్పించుకునేందుకు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటున్నావేమో! డబ్బున్నంత మాత్రాన సంతోషం ఉంటుందని అనుకోకు. డబ్బున్న వాడు ఇంకా డబ్బు కావాలనుకుంటాడు. ఆ తర్వాత రాజ్యం కోరుకుంటాడు. ఆఖరికి దేవతలతో సమానం కావాలనుకుంటాడు. దేవతలు కూడా తమకు ఇంద్ర పదవి లభిస్తే ఎంత బాగుండునోనని అనుకుంటారు. ఇలా మనసులో పెరిగే మోహపు దాహం ఎన్నటికీ తీరేది కాదు. దానిలో సంపద అనే ఆజ్యం పోసే కొద్దీ అది మరింతగా రగులుతూనే ఉంటుంది.

మనసులో సంతోషం, బాధ ఉన్నపుడు కేవలం బాధలనే అనుభవించడం వల్ల ఏమిటి ఉపయోగం? అందుకే కొందరు ఎన్ని కష్టాలలో ఉన్నా ఆనందంగా నవ్వుతూ ఉంటారు. మరికొందరేమో గొప్ప జ్ఞానం, మంచి ఆరోగ్యం ఉన్నా కూడా తమ చుట్టూ నిరాశను చిమ్ముతుంటారు. మనసును అదుపు చేయలేకపోవడం వల్లే నిత్యం ఇలా బాధల్లోనే బతకాల్సి వస్తుంది. చూడూ! గత జన్మలో నేనో గొప్ప పండితుడిని. నిరర్థకమైన చర్చలతో, పిడివాదనలతో కాలాన్ని వృథా చేస్తూ గడిపేశాను. ఇతరులను అవహేళన చేయడానికే నా జ్ఞానాన్ని ఉపయోగించాను. ఫలితంగా ఈ నక్క జన్మను పొందాను. నన్ను చూసైనా తెలివి తెచ్చుకో. దేవుడిపై భారం వేసి జీవన పోరాటాన్ని సాగించు" అంటూ నక్క అతడికి హితవు చెప్పింది. దీంతో రామభట్టుకు జ్ఞానోదయమైంది. నిర్లిప్తత, నిరాశను వీడి, ఉత్సాహంగా తన ఊరి వైపుగా అడుగులు వేశాడు.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు


వినోబా భావే

### రాజగుహ్య యోగం

భగవద్గీతలోని తొమ్మిదవ అధ్యాయం 'రాజ విద్యారాజు గుహ్య యోగం'. ఈ అధ్యాయ ఫలితాన్ని, మహత్తును గురించి పద్మ పురాణంలో ఒక కథ ఉంది.

పూర్వం కురుక్షేత్ర నగరంలో చంద్రశ:ర్మ అనే రాజు సూర్యగ్రహణ కాలంలో బ్రాహ్మణుడికి కాల పురుషదానం చేయదలచి, ఒక ఉత్తమ విప్రుని పిలిచి కాల పురుష విగ్రహం దానం చేశాడు.

ఆ కాల పురుష విగ్రహం నుంచి చండాల దంపతులు ఉద్భవించి దానం తీసుకున్న ఆ బ్రాహ్మణుడిని పీడించడం మొదలుపెట్టారు. ఈ బ్రాహ్మణుడు గీతలోని తొమ్మిదవ అధ్యాయాన్ని పారాయణ చేశాడు. ఆ అధ్యాయంలోని ఒక్కో అక్షరం నుంచి ఒక్కో విష్ణు దూత ఆవిర్భవించి ఆ చండాల దంపతులను పారద్రోలారు.

ఇదంతా తెలిసిన రాజు ఆశ్చర్యపడి, ఏ మంత్రాన్ని జపించారని ఆ బ్రాహ్మణుడిని అడిగాడు. భగవద్గీతలోని తొమ్మిదివ అధ్యాయాన్ని పారాయణ చేసినట్లు ఆ బ్రాహ్మణుడు రాజుకు చెప్పాడు.

**భూదానోద్యమ నేత వినోబా భావే ఒక సందర్భంలో ఈ అధ్యాయం అంటే తనకిష్టమని చెప్పారు.**

www.telugupatrika.net



ఉన్నతంగా ఎదగడానికి మీకు ప్రపంచం కావాలి. ఎదిగిన తరువాత ప్రపంచానికి మీరు కావాలి.

# అంతర్జాతీయ విద్యార్థులకు స్వాగతం

# I-20 Issue (F-1 Student)

## International Students Accepted

SEVIS Certified (F-1 Student)
Georgia State Education Commission Approved

**www.atlantauniv.org**
**Phone (678) 731-7141**
**Text (678) 477-5275**

***Degree Program***

***Bachelor of Business Administration***
***Master of Acupuncture and Oriental Medicine***
***Certificate in Massage Therapy***

***Fall 2021 Class Begins on Sep 1, 2021***



**Atlanta University of Health Science**

**302 Satellite Blvd, NE, Suite 109, Suwanee, GA 30024**
**(678) 731-7141, (678) 477-5275 admission@atlantauniv.org**

www.telugupatrika.net

సామెత కథ

**మనం నిత్య సంభాషణల్లో ఎన్నో పద ప్రయోగాలు చేస్తుంటాం. వాటిలో కొన్నిసార్లు 'సామెతల'ను ఉపయోగిస్తుంటాం. కాల ప్రవాహంలో అవి మన వాడుక భాషలో అతికినట్టు స్థిరపడిపోయాయి. తెలుగు నాట ఇటువంటి సామెత ప్రయోగాలు చాలా ఉన్నాయి. ఒక్కో సామెత ఒక్కో 'కథ' చెబుతుంది. అది పరమార్థాన్ని బోధిస్తుంది. వీటిలో కొన్ని హాస్యాస్పోరకంగా అనిపిస్తే, మరికొన్ని వికాస భావాలను కలిగిస్తాయి. అటువంటి కొన్ని "సామెత కథ"ల పరిచయం..**

# పట్టుకోక ఇచ్చినమ్మ పీటకోడు పట్టుకు తిరిగినట్టు



'పట్టుకోక ఇచ్చినమ్మ పీటకోడు పట్టుకుని తిరిగిందట..'

ఇది మన తెలుగునాట గృహిణుల ఆలోచన తీరుకు, వాళ్ల వ్యామోహాల ధోరణికి అచ్చంగా అద్దం పట్టే సామెత. దీని వెనుక మంచి ఆసక్తికరమైన కథనం ఉంది.

ఒకానొకప్పుడు, ఒకావిడ బంధువుల వివాహానికి వెళ్లేందుకు ముస్తాబవుతోంది. అయితే తన వద్ద బీరువా నిండుగా ఉన్న చీరల్లో ఒక్కటీ ఆమెకు నచ్చలేదు. ఎలాగైనా పెళ్లికి వెళ్లాలి. మరి ఎలా? చివరకు పక్కింటి ఆవిడను అడిగి మంచి పట్టుచీర తీసుకుని, దానిని కట్టుకుని బంధువుల వివాహానికి వెళ్లింది.

అలా ఆవిడ వెళ్లిందే కానీ, ఇవతల పట్టుచీర ఇచ్చినమ్మకు ఒకటే బెంగ. దాన్ని ఆవిడ ఎక్కడ మాపేస్తుందో, ఎక్కడ పాడు చేస్తుందోనని! అంతే.. వెంటనే తాను కూడా అదే పెళ్లికి బయల్దేరింది. ఎందుకూ అంటే.. తన చీర కట్టుకున్నావిడ ఆ చీరను జాగ్రత్తగా చూసుకుంటుందో? లేదో? అని చీర ఇచ్చినావిడకు భయం.

చీర కట్టుకెళ్లినావిడక ఒకవేళ మురికిగా ఉన్నచోట కూర్చుందనుకోండి. ఆ చీర పాడైపోదూ.. అందుకే ఆవిడ కూర్చునే చోట పీట వేయడం కోసం చీర ఇచ్చినావిడ పీట పట్టుకుని మరీ వెళ్లిందట.

ఎవరి వస్తువుల మీద వాళ్లకే జాగ్రత్త ఉంటుంది. మరొకరి వస్తువులను జాగ్రత్తగా వాడకుండా నిర్లక్ష్యంగా ఉంటారని చెప్పడానికి ఈ సామెత వాడుకలోకి వచ్చింది.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021

భగవద్గీత పుట్టిన రోజు



### ధీరవచనం

భగవద్గీత మానవ జీవన వికాసానికి ఆయువుపట్టు. గీతావిర్భావం ఈ యుగావసరం.

అడవిలో ముక్కు మూసుకుని కూర్చున్న సర్వసంగ పరిత్యాగి తన శిష్యులకు ఏకాంతంగా నూరిపోసిన ధర్మోపదేశం కాదిది. పద్దెనిమిది అక్షౌహిణుల మహా సైన్యం యుద్ధ రంగంలో మోహరించి, కయ్యానికి కాలు దువ్వుతున్న ఉత్కంఠ స్థితి. అటువంటి పరిస్థితుల్లో తాత్కాలిక నిర్వేదానికి గురై ధర్మసంకటంలో పడిన మహా యోధుడిని కార్యోన్ముఖుడిని చేసేందుకు ప్రవచించిన ఉపదేశం. ఈ లోకానికంతటికీ వర్తించే ధీర వచనం. ఇందులో లేనిది బయట మరెక్కడా లేదు. బయట ఉన్నదంతా ఇందులో ఉంది.

## ఎలుక తోలు ఎంత రుద్దినా నలుపు నలుపే కానీ, తెలుపు కాదు



కొన్ని విషయాలు అంతే! వాటిని మనం మార్చలేం. మార్చాలని ప్రయత్నించినా.. వృథా ప్రయాసే తప్ప ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఎలుక శరీరరీత్యా నల్లగా ఉంటుంది. దానిని తెలుపు చేయాలని అనుకోవడం మూర్ఖత్వం లేదా అమాయకత్వం. చర్మం రంగును ఎవరూ మార్చలేరు. జీవితంలో కూడా కొన్ని విషయాలు అంతే. వాటిని ఎప్పటికీ మనం మార్చలేం. అటువంటి విషయాల ప్రస్తావన వచ్చినపుడు ఈ సామెతను ఉదహరిస్తారు. సదరు ప్రయత్నాన్ని ఆపాలని చెప్పడం కోసం పై సామెతను వాడుతుంటారు.



www.telugupatrika.net



నిజం చెప్పాలంటే నీతి ఉండాలి. మంచి చెయ్యాలంటే మనసు ఉండాలి.

# శివకేశవుల సమ్మోహన రూపం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి సమీపంలో గల ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో జగన్మోహిని కేశవస్వామి వారి గొప్ప పుణ్యక్షేత్రం ఉంది. ఇది తెలుగు రాష్ట్రాల్లోనే విశిష్టమైన క్షేత్రం. ఈ ఆలయాన్ని చోళుల కాలంలో నిర్మించారు. మూల విరాట్టు ముందు భాగం కేశవస్వామి, వెనుక భాగం జగన్మోహిని



రూపం ఉంటుంది. స్వామి పాదాల చెంత నిత్యం నీటి జల ఊరుతూ ఉంటుంది. ఇది ఎంత తీసినా ఇంకా వస్తూనే ఉంటుంది. ఇదే ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి, నారదుడు, తుంబుర, రంభ, ఊర్వశి, కిన్నెర, కింపురుష, గోవర్ధనగిరీశుడైన శ్రీకృష్ణుడు, ఆదిశేషుడు, గరుడు, గంగా విగ్రహాలు అద్భుత శిల్పకళా వైభవానికి ప్రతీకలుగా విరాజిల్లుతుంటాయి.

ఐదు అడుగుల ఎత్తు, మూడు అడుగుల వెడల్పు గల శ్రీజగన్మోహినీ కేశవస్వామి వారి సాలిగ్రామ విగ్రహం శ్రీమహా విష్ణువు యొక్క ప్రత్యక్ష స్వరూపం. ఈ విగ్రహం ఏక సాలిగ్రామ శిలతో తయారైంది. విగ్రహం ముందు వైపు విష్ణువు కేశవ స్వామి, వెనుకవైపు జగన్మోహినీ రూపంలో దర్శనం ఇస్తాడు.

మహాభాగవత ఇతిహాసం ప్రకారం.. క్షీరసాగర మథన సమయంలో అమృతం ఉద్భవించినపుడు దేవదానవులు పోరాడుకుంటుండగా శ్రీమహావిష్ణువు లోక కల్యాణార్థం జగన్మోహిని అవతారాన్ని ఎత్తి దేవతలకు అమృతాన్ని ప్రసాదిస్తాడు.

జగన్మోహిని అవతార సమయంలో మహేశ్వరుడు జగన్మోహినిని చూసి మోహితుడై ఆమె వెంటపడగా, వారి సంభోగ ఫలితంగా అయ్యప్ప స్వామి జన్మిస్తాడు. మోహినీ స్వరూపుడైన శ్రీ మహా విష్ణువు కొప్పు నుంచి ఒక పుష్పం కింద పడుతుంది. ఆ పుష్పం కిందపడిన ప్రదేశమే ఇప్పటి ర్యాలి. ర్యాలి అంటే రాలి పడటం అని అర్థమని అంటారు.

11వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి అప్పటి చోళరాజు విక్రమదేవుడు వేట కోసం వచ్చి అలసి పెద్ద పొన్న చెట్టు కింద సేదదీరి నిద్రపోతాడు. అప్పుడాయన కలలోకి విష్ణువు వచ్చి, రథం యొక్క మేకు కిందపడిన ప్రదేశంలోని భూగర్భంలో తన క్షేత్రం ఉందని పలుకుతాడు. మహారాజు సదరు ప్రదేశాన్ని తవ్వించగా, జగన్మోహిని, కేశవస్వామి విగ్రహం బయటపడింది. దీంతో అక్కడే ఆలయాన్ని నిర్మించాడు. 1936 సంవత్సరంలో ఈ గుడికి ప్రాకారాలు నిర్మించారు.

ర్యాలి గ్రామంలోనే జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి ఎదురుగానే శివాలయం ఉంది. విష్ణువు తూర్పు వైపు ఉండగా, ఆయనకు ఎదురుగా శివుడు పశ్చిమ ముఖమై వెలిశాడు. శివలింగాన్ని బ్రహ్మ కమండలం చేత పావనం చేసినందున ఇక్కడి శివలింగాన్ని ఉమా కమండలేశ్వరుడని పిలుస్తారు.

ఈ క్షేత్రం రాజమండ్రికి 40 కిలోమీటర్ల దూరంలోనూ, కాకినాడకు 74 కిలోమీటర్లు, అమలాపురానికి 34 కిలోమీటర్ల దూరంలోనూ ఉంది.



## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు



### గీతా పలుకులు

– దు:ఖింపతగని వారి గురించి దు:ఖించడం అనుచితం. ఆత్మానాత్మ వివేకులు, అనిత్యములైన శరీరములను గురించి కానీ, నిత్యములు, శాశ్వతములు అయిన ఆత్మలను గురించి కానీ దు:ఖింపరు.

– జీవుడికి బాల్యము, యవ్వనం, వార్ధక్యం ఎలాగో మరో దేహాన్ని పొందుటమూ అలాగే కనుక ఈ విషయమై ధీరులు మోహము చెందరు.

– మనిషి ఎలా చినిగిన వస్త్రాన్ని వదిలి కొత్త వస్త్రాలను ధరించునో అట్లే ఆత్మ జీర్ణమైన శరీరమును వదిలి కొత్త శరీరమును ధరించుచున్నది.

– ఆత్మ నాశనం లేనిది. ఆత్మను శస్త్రములు ఛేదింపలేవు. అగ్ని దహింపజాలదు. నీరు తడపజాలదు. వాయువు ఆర్పివేయలేదు.

– పుట్టిన వాడికి మరణం, మరణించిన వాడికి జన్మము తప్పదు. అనివార్యమైన దీని గురించి శోకింపతగదు.

www.telugupatrika.net

కచ్చితమైన లక్ష్యానికి కఠినమైన శ్రమ తోడైతే ఉన్నత స్థానం సాధ్యమే.

# ఎవరు వృద్ధులు?



**వార్ధక్యం వయసా నాస్తి**
**మనసా నైవ తద్భవేత్**
**సంతతోద్యమ శీలస్య**
**నాస్తి వార్ధక పీడనమ్**

ముసలితనం వయసులో లేదు. మనసులోనూ ఉండకూడదు. ఎప్పుడూ పని చేసుకునే వానికి ముసలితనపు నీడ కూడా ఉండదు. ముసలితనం రెండు రకాలుగా వస్తుంది.

వయోభారంతో వచ్చేది శారీరకం. దు:ఖం వల్ల వచ్చేది భావజం. వయోభారంతో వచ్చే వృద్ధాప్యం కూడా ఆపాదింపబడిన వార్ధక్యమే. ఎందుకంటే కొందరు యాభయ్యవ పడిలోకి రాగానే వృద్ధులయ్యారంటారు. కొందరు అరవై ఏళ్లకు ముసలివారనిపించుకుంటారు. 70 వచ్చినా చురుగ్గా ఉండేవారు ఇంకొందరు. శరీరబలం తగ్గి, అవయవాలు పటుత్వం కోల్పోయి, నరాల కండరాల పట్టు సడలినా, బుద్ధి బలంతో నిత్యం విజయాలను సాధించే వారు ఉన్నారు. మరికొందరికి సోమరితనం వల్ల వృద్ధాప్యం వస్తుంది.

పని చేయడానికి బద్ధకించి పని సామర్థ్యాన్ని కోల్పోతే దాన్ని మించిన వార్ధక్యం మరొకటి లేదు. అటువంటి వారు సమాజ ప్రగతికే కాక సొంత ప్రగతికి కూడా శత్రువులే. అతి పిసినారితనం, స్వార్థం, మద్యపానం, ధూమపానం, మత్తుమందుల వాడకం వంటి దురలవాట్లు శరీరంలోని అనేక సామర్థ్యాలను బలహీనపరుస్తాయి. అకాల వార్ధక్యానికి దారితీస్తాయి. ఆయుర్దాయాన్ని తగ్గిస్తాయి. అటువంటి వృద్ధులు తమ కుటుంబాలకు, సమాజానికి కూడా భారమే. మానసిక ఒత్తిళ్లు, కుంగుబాటు వల్ల వచ్చే ముసలితనం చెద పురుగు వంటిది. మనిషి భవితను ఇది సమూలంగా తినివేస్తుంది. మానసిక వృద్ధాప్యం అంటే, 'నాకు ముసలితనం వచ్చేసింది' అనే భావన. అలాంటి వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వకూడదు. సంతతోద్యమ శీలస్య నాస్తి వార్ధక పీడనం అని లోకోక్తి.

ఎల్లప్పుడూ ఏదో పనిచేస్తుండే వారికి వృద్ధాప్యమన్నదే ఉండదని పై శ్లోకానికి భావం.

భారతీయ సంప్రదాయంలో జ్ఞాన వార్ధక్యాన్ని అంగీకరించారు కానీ వయో వార్ధక్యాన్ని కాదు. నిత్య వ్యాయామం, యోగాభ్యాసం, మంచి పుస్తకాల పఠనం, సతత క్రియాశీలత, మితాహారం, హితాహారం, ఇష్టదేవతా ఉపాసనం.. ఇవి ఉన్న చోట, వీటిని ఆచరించే మనుషులకు ముసలితనం ఉండదు.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021
భగవద్గీత పుట్టిన రోజు

### భగవద్గీత పుట్టుపూర్వోత్తరాలు

భగవద్గీత ఎప్పుడు పుట్టింది? మనమిప్పుడు ఏ సంవత్సరంలో ఉన్నాం?

మహాభారత యుద్ధం భారతదేశ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం. భారత యుద్ధం జరిగిన 36 సంవత్సరాలకు ద్వాపర యుగం అంతమై కలియుగం ప్రారంభమైంది. యుద్ధ సమయంలో కృష్ణుడి వయసు 90 సంవత్సరాలు. కృష్ణుడి అంతర్ధానం జరిగిన నాటి నుంచి కలి ప్రవేశం జరిగింది. అంటే కలియుగం ప్రారంభమైంది. శ్రీకృష్ణభగవానుడి వయసు 126 సంవత్సరాలు. భారత యుద్ధ విజయం తరువాత పాండవులు ద్రౌపదీ సహితంగా మహాప్రస్థానం గావిస్తూ, హిమాలయాలకు వెళ్లారు. అంటే యుధిష్ఠరుడు హస్తినాపుర సింహాసనాన్ని అధిష్ఠించి 36 ఏళ్ల పాటు ఏకఛత్రాధిపత్యంగా ఈ భూమండలాన్ని ఏలాడన్న మాట.

మహాభారత యుద్ధం కురుక్షేత్రంలో 18 రోజులు జరిగింది. కార్తీక అమావాస్య రోజు యుద్ధం ప్రారంభమైంది. భీష్ముడు పదవ రోజున నేలకొరిగాడు.

11వ రోజున అంటే, మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు సంజయుడు కురుసభలో ధృతరాష్ట్రుడికి యుద్ధ విశేషాలు చెబుతూ భగవద్గీతను చెప్పాడు. ఆ విధంగా తొలిసారి హస్తినాపురంలోని సభలో ఉన్న వారంతా ధృతరాష్ట్ర మహారాజుతో పాటు పురజనులు కూడా విన్నారు.

కార్తీక అమావాస్య రోజు సూర్యోదయ వేళ యుద్ధం ప్రారంభానికి ముందు అపారమైన కురు-పాండవ సేనా వాహినుల మధ్య నిరాశ, నిస్పృహతో బాధపడుతున్న అర్జునుడిని నిమిత్తమాత్రుడిగా చేసుకుని శ్రీకృష్ణుడు మనందరికీ భగవద్గీతను బోధించాడు. అయితే గీత లోకానికి అందినది మాత్రం మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు. అందుకే మనం గీతా జయంతిని ఆరోజు జరుపుకుంటున్నాం. జ్ఞాన ప్రదాయిని అయిన ఒక గ్రంథానికి జయంతి జరపడం అనేది అద్భుతమైన విషయం.

లక్ష శ్లోకాల మహాభారత గ్రంథంలో భీష్మ పర్వంలోని 24 నుంచి 41 వరకు గల 18 అధ్యాయాలుగా ఉన్న భాగమే భగవద్గీత.

ఇప్పటికి కలియుగం ప్రారంభమై 5,120 సంవత్సరాలు గడిచాయి. దీనికి 36 సంవత్సరాలు కలిపితే5156 సంవత్సరాలు. ఇప్పుడు మనం 5,157వ గీతా జయంతిని జరుపుకుంటున్నాం.

www.telugupatrika.net



నీలో చెలరేగే ఆగ్రహానికి బలికావద్దు అది నీలోని సర్వాన్నీ పోగొడుతుంది.

# Home Decorators of America

*Decorate Your Home Like a Palace with Furniture You Have Never Seen Before!*





- One of a Kind Designer Furniture
- Custom Indian Furniture
- Chandeliers - Free Installation
- Custom Draperies
- Indian all Wool & Cashmere Silk Rugs

*12 Months Same as Cash!*

- Free Delivery
- Anywhere in the U.S.
- No Installation Fees
- No Designer Fees - Free Quotes
- Room by Room Layouts









**Call Shyam Garg 478-361-5558 or Lynn Gunter 770-584-9094**

(Inside Global Mall) 5675 Jimmy Carter Blvd., Ste 102 & 103, Norcross, GA 30071
Show Room Hours: Open 7 Days - 12:00 pm to 8:00 pm • Tel: 770-209-8999 • Tollfree: 1800-567-5686
e-mail: shyamgarg@sonalimports.com • www.thesonalfurniture.com • www.sonalimports.com

www.telugupatrika.net



✓ గ్లాడియేటర్.. రోమ్ చరిత్రలో భీకరయోధులకు గ్లాడియేటర్ అని పేరు. ఇప్పటికీ గ్లాడియేటర్ పేరుతో సాహస పోటీలు జరుగుతున్నాయి. అయితే, ఇవి గ్లాడియేటర్లకు పుట్టినిల్లు అయిన రోమ్‌లో కాకపోవడమే విశేషం. అలాగని, పొరుగునే ఉన్న ఇటలీలోనూ ఈ పోటీలు జరగడం లేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని న్యూయార్క్ నగరంలో గల సిటీ సెంట్రల్ పార్కు ఈ పోటీలకు వేదికవుతోంది. ఆనాటి రోమన్ యోధుల్లా దుస్తులు ధరించి, కొందరు సరదాగా సాహస విన్యాసాలు, పోరాటాలు చేస్తుంటారు. ఇక్కడ ప్రతి నెలా ఈ గ్లాడియేటర్ మీట్ జరుగుతోంది.

భారత దేశంలో రాబందులకు ఎక్కువగా ఆవాసమైన రాష్ట్రం రాజస్తాన్. ఇక్కడ ఏడు రకాల రాబందులు ఉన్నాయి. 1990వ దశకంలో వీటి సంఖ్య అనూహ్యంగా 97 శాతం పడిపోయింది. అంటే, దాదాపు అంతరించిపోయే ప్రమాదపుటంచున నిలిచాయి. అయితే, బ్రీడింగ్ ప్రోగ్రామ్‌ను చేపట్టడంతో వాటి సంఖ్య క్రమేపీ పెరిగింది. ఇప్పుడు రాజస్తాన్‌లో రాబందులు కనువిందు చేసే స్థాయిలో పెరిగాయి.





కుందేలు, రామచిలుక.. ఇవి తలతిప్పకుండానే వెనక్కి చూడగలవు.

■ అమెరికాలో సంయుక్త రాష్ట్రాల్లోని ఏ రాష్ట్రం పేరు కూడా ఆంగ్ల అక్షరం 'క్యూ'తో ఉండదు.

■ జిమ్మీకార్టర్, బిల్‌క్లింటన్, బరాక్ ఒబామా.. ఈ ముగ్గురు అమెరికా అధ్యక్షులు అనే విషయం తెలిసిందే. అయితే, గ్రామీ అవార్డులను గెలుచుకున్న అధ్యక్షులు వీరు మాత్రమే కావడం విశేషం.

◈ జర్మన్ చాక్లెట్ కేక్ చాలా ఫేమస్. అయితే ఇది జర్మనీకి ఏమాత్రం సంబంధించినది కాదు. దీనిని కనిపెట్టిన వ్యక్తి యొక్క చివరి పేరు జర్మన్. దీంతో ఆ కేక్‌కు జర్మన్ అనే పేరు వచ్చింది.

◈ ప్రపంచంలో గల కొన్ని స్పోర్ట్స్ కార్లు టోర్నడోల కంటే వేగంగా దూసుకెళ్లగల సామర్థ్యం గలవి.

◈ ఒక మనిషి తన జీవిత కాలంలో ప్రపంచాన్ని రెండుసార్లు చుట్టివచ్చినంత దూరం నడుస్తాడట.



◈ వెల్లుల్లిలో విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, జింక్‌తో పాటు 17 రకాల అమినో యాసిడ్లు ఉంటాయి.

◈ మనిషి బతికినంత కాలం పెరుగుతూ ఉండేవి.. చెవులు, ముక్కు.

◈ ఢిల్లీలో టాయిలెట్ మ్యూజియం ఉంది. ఇక్కడ క్రీస్తు పూర్వం 2,500 సంవత్సరం నుంచి వాడిన టాయ్‌లెట్లను ప్రదర్శనకు ఉంచారు.

◈ యూరోపియన్లు అడుగు పెట్టక ముందు కాలిఫోర్నియా ప్రాంత గిరిజనులు దాదాపు 300 రకాల మాండలికాలను మాట్లాడేవారట.

◈ శాన్‌ఫ్రాన్సిస్కో వీధుల్లో పావురాలకు గింజలు చల్లడం నిషేధం. గింజలను తినడానికి వచ్చే పక్షులు వాహనాల కింద పడి చనిపోతున్నాయని ఈ నిషేధం విధించారు.

## నవ జీవన'గీత'ం

డిసెంబర్ 14, 2021

భగవద్గీత పుట్టిన రోజు




## గీత.. గణాంకాలు

◈ భగవద్గీతలో 18 అధ్యాయాలు ఉన్నాయి. ఒక్కో అధ్యాయం ఒక్కో యోగం. వీటిలో 1-6 యోగాలు కర్మషట్కం. 7-12 అధ్యాయాలు భక్తిషట్కం. 13-18 అధ్యాయాలు జ్ఞానషట్కం.

◈ మహాభారత కాలం క్రీస్తు పూర్వం 3137. అంటే దాదాపు 5 వేల ఏళ్ల క్రితం ఇది జరిగిందని అంచనా. పురాణాలను బట్టి క్రీస్తు పూర్వం 2500గానూ పరిగణిస్తారు. పాశ్చాత్యులు మాత్రం భగవద్గీత కాలాన్ని క్రీస్తు పూర్వం 2000 సంవత్సరమని అంటారు.

◈ గీతలోని శ్లోకాల సంఖ్య గురించి చాలా పరిశోధన జరిగింది. భగవద్గీతలో మొత్తం 745 శ్లోకాలు ఉన్నాయి. వీటిలో 620 కృష్ణుడు, 57 అర్జునుడు, 67 సంజయుడు, ఒక శ్లోకం ధృతరాష్ట్రుడు చెప్పారు.

◈ వాడుకలో ఉన్న భగవద్గీత ప్రతిలో 701 శ్లోకాలు ఉన్నాయి.

◈ కనీసం 44 లేదా 45 అమూల్యమైన శ్లోకాలు గ్రంథస్తం కాకుండానే కాలగర్భంలో కలిసిపోయాయని అంటారు.



www.telugupatrika.net



దూరానికి ఆనందంగాను దగ్గరకి విషాదంగాను కనిపించేదే జీవితం.

# The funeral home of choice for Hindu Services



**At Wages & Sons, we understand that the individual soul has no beginning and no end and may pass into another incarnation after death.**

We adhere to the traditional Hindu funeral – a cremation followed by the ashes being returned to a sacred river or another holy place. The cremation process releases the soul from the body, allowing it to move on to another incarnation.

Providing superior care and unparalled attention to detail, Wages & Sons will help you arrange a beautiful, natural and pure service – all while treating your loved one with dignity and honor every step of the way.

## Our Services

Funeral Services
Cremation Services
Keepsake Jewelry
On-Site Cremation Services
Immediate Services





**Wages & Sons**

FUNERAL HOMES & CREMATORIES

**Lawrenceville**
(678) 500-8007

Honoring Life. *No Regrets.*

WagesAndSons.com

**Stone Mountain**
(678) 500-8717

Find us on Facebook   Facebook.com/WagesAndSons

©Wages & Sons

www.telugupatrika.net

CardioVascular Group



## Your Heart is Our Specialty

Cardiovascular Group is dedicated to keeping you healthy and conquering heart disease. Our experienced team of doctors will walk you through every step of learning about heart care and treating heart problems and conditions.

**NINE CONVENIENT LOCATIONS**

Lawrenceville | Snellville | Duluth | Johns Creek | Buford
Suwanee | Gainesville | Dacula | Loganville

**WE WOULD LOVE TO HEAR FROM YOU**

Our business hours are Monday - Friday, 9:00 am - 5:00 pm.

**(770) 962–0399** or visit us online at **www.cvgcares.com**



**Sreeni R. Gangasani, M.D.**

Dr. Gangasani specializes in clinical cardiology, cardiac catheterization, pacemaker implantation, echocardiography and heart failure.

Dr. Gangasani cares for patients at our Suwanee, Lawrenceville, Buford, Duluth and Hamilton Mill offices.



**Salil J. Patel, M.D.**

Dr. Patel specializes in preventive cardiology and management of advanced cardiac disease.

Dr. Patel cares for patients at our Lawrenceville and Johns Creek offices.

www.telugupatrika.net

THE GLOBAL MALL FAMILY PRESENTS OUR

# WINTER CLOTHING & BLANKET DRIVE

Now through December 21

**GIVE THE GIFT OF WARMTH**



Happy Holidays

**Thank you for helping others less fortunate this winter!**

Please donate new or gently used winter items

- Blankets
- Winter Coats / Jackets in all sizes
- Hats / Gloves / Scarf Sets
- Sweaters / Sweatpants
- Winter Boots
- Slippers
- Thick Socks
- Baby & Toddler Clothes (all sizes)
- New Baby Wipes
- New Diapers Size 4T and up

Donations can be dropped off at Global Mall on the Second Floor near Legacy Jewels

amsglobalmall.com

5675 Jimmy Carter Blvd. • Norcross GA 30071 • Phone. 770 416 1111

Global MALL


www.telugupatrika.net

# మంచిరోజులు



తెలుగులో మెహ్రీన్ మొదటి సినిమా 'కృష్ణగాడి వీర ప్రేమగాథ'. అటు తరువాత ఆమె 20 సినిమాల్లో నటించారు. దాదాపు ఎక్కువ శాతం హిట్లే. 'ఎఫ్2' తరువాత కొంత కాలం తెరకు దూరమైన ఆమె.. మళ్లీ 'మంచి రోజులు వచ్చాయి' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమానే కాదు.. తన కెరీర్ పరంగా కూడా తనకు మంచి రోజులొచ్చాయని ఆమె చెబుతోంది. కరోనా కారణంగా షూటింగ్‌లు లేకపోవడంతో ఆ ఖాళీ రోజుల్లో ఎంతో నేర్చుకున్నానని ఆమె అంటోంది. మళ్లీ ఇప్పుడిప్పుడే సినిమాలు ప్రారంభం కావడంతో హైదరాబాద్ వచ్చిన ఆమె చిట్‌చాట్‌గా మాట్లాడింది.. వివరాలు ఆమె మాటల్లోనే..

ఈ సినిమా కథ మన మనసులకు వ్యాక్సినేషన్..

✓ 'మంచి రోజులు వచ్చాయి' సినిమాలో నా పాత్ర పేరు పద్దు అలియాస్ పద్మ. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కనిపిస్తాను. పరిణితితో కూడిన అమ్మాయి పాత్ర ఇది. నేనూ, హీరో (సంతోష్ శోభన్) ఒకే ఆఫీస్‌లో పనిచేస్తుంటాం. నన్నెంతో బాగా, కంటికి రెప్పలా చూసుకునే తండ్రి, ప్రేమించే కుర్రాడు.. వీరిద్దరి మధ్యలో నేను చేసే సందడి చాలా బాగుంటుంది. మన మనసులకు వ్యాక్సినేషన్ వేస్తే ఎలా ఉంటుంది? ఈ సినిమా కథ అలాంటిదే.

అభిమానులు బాగా లేనని అంటున్నారు..

◈ ఫిట్‌గా ఉండటం అంటే నాకు ఇష్టం. ఎప్పటి నుంచో బరువు తగ్గాలని ప్రయత్నాలు చేస్తున్నా. సరిగ్గా లాక్‌డౌన్ సమయంలో నాకు కావాల్సినంత టైమ్ దొరికింది. దీంతో వ్యాయామాలు, ఆహార నియమాలు పాటిస్తూ బరువు తగ్గాను. నాజూగ్గా మారడం అనే ఫీల్ నాకు చాగా బాగుంది. కానీ, అభిమానులు చాలామంది సన్నగా ఉండటం బాగా లేదని అంటున్నారు. 'ఎఫ్2'లో హానీలా బొద్దుగా కనిపించాలని వారు కోరుకుంటున్నారు. కానీ, దాదాపు 20 సినిమాల్లో నన్ను ఒకేలా చూశారు.. ఇకపై ఇలా నాజూగ్గా ఉండటాన్ని చూసి కూడా మెచ్చుకుంటారనే నమ్మకం ఉంది.

లాక్‌డౌన్ చాలా నేర్పింది..

◈ కారు, విమానం.. ఇలా ఎవరి స్థాయికి తగ్గట్టు ఎవరికి ఏం ఉన్నా లాక్‌డౌన్ సమయంలో అందరూ నాలుగు గోడలకే పరిమితం అయ్యాం. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు.. ఇవి రెండే ముఖ్యం తప్ప మరేమీ కాదని కరోనా పరిస్థితులు గట్టిగా చెప్పాయి. నాక్కూడా ఇదే నిజం అనిపించింది. చాలా సాధారణమైన జీవితాన్ని, మనమే చాలా రకాలుగా సంక్లిష్టం చేసుకుంటున్నాం. లాక్‌డౌన్ సమయంలో అదే నాకు అర్థమైంది. కరోనా, లాక్‌డౌన్ రోజులు మనందరి దృక్కోణాన్ని మార్చివేశాయి,

వ్యూహాలు పనిచేయవు..జస్ట్ ప్రయాణించాలంతే!

జీవితంలో వ్యూహాలనేవి అంతగా ఫలితాన్నివ్వవని నేను బలంగా నమ్ముతాను. ఒక ప్రవాహంలా వెళ్లిపోవాలి తప్పితే, మనం ప్రత్యేకంగా ప్రణాళికలు వేసుకున్నామని అన్నీ అలా జరగవు. అందుకే నా మనసుకు నచ్చింది చేస్తూ ప్రయాణం చేయాలనుకుంటున్నా. ఇప్పటి దాకా సాగిన ప్రయాణం నాకు సంతృప్తిగానే ఉంది. ఇకపైనా అదే ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తా.




www.telugupatrika.net



“మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు... హృదయం...!!!”




www.telugupatrika.net

# DESI BROTHERS
FARMERS MARKET

PHONE : (470) 740-2555
FAX : (470) 246-5720
EVERYDAY : 10AM-09PM

Vipul's Kitchen

PHONE : (470) 740-2555
TUE-SUN : 11AM-08PM

2255 PLEASANT HILL RD #450, DULUTH, GA 30096 | 470-740-2555

DESI BROTHERS FARMER MARKET | Memphis - Austin - Sugarland - Duluth | Open Everyday 10-09

Suvidha
INTERNATIONAL MARKET
The convenience you can trust!

SUVIDHA WISHES YOU A

Merry Christmas

May the Love of God fill your heart and home with joy and unending grace as you celebrate His birth. Merry Christmas!

SUWANEE| MARIETTA | ALPHARETTA
MORRISVILLE | CHARLOTTE

www.suvidhaonline.com

www.telugupatrika.net